ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 01.06.2025 | సంపుటి : 11 | సంచిక : 313 | పేజీలు : 12 | వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

# మిస్ వరల్డ్‌గా థాయిలాండ్ సుందరి



## 2025 ప్రపంచ సుందరి పోటీల్లో గెలుపొందిన ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ

- 72వ ప్రపంచ సుందరికి కిరీటాన్ని ధరింపజేసిన గత సంవత్సర విజేత క్రిస్టినా పిజ్కోవా
- 3వ,2వ,1వ రన్నర్ అప్‌లుగా మార్టినిక్, పోలెండ్, ఇథియోపియా భామలు
- టాప్-8 నుంచి నిష్క్రమించిన మిస్ ఇండియా నందిని గుప్తా ఎలిమినేట్
- ఫైనల్ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): ఉత్కంఠగా సాగిన 72వ మిస్ వరల్డ్ పోటీల్లో థాయిలాండ్ సుందరి ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ ప్రపంచ సుందరి కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా 72వ ప్రపంచ సుందరికి కిరీటాన్ని సుచాతా చువాంగ్‌కు ధరించారు. 3వ రన్నర్ అప్ గా మిస్ మార్టినిక్, 2వ రన్నర్ అప్‌గా మిస్ పోలెండ్, 1వ రన్నర్ అప్‌గా ఇథియోపియా నిలిచారు. మిస్ వరల్డ్‌గా ఎంపికైన సుచాతకు.. రూ.8.5 కోట్ల ప్రైజ్ మనీ అందనుంది. సుచాత.. థాయ్‌లాండ్‌లోని పుకెట్‌లో జన్మించారు. మిగతా 2లో..

2025 ప్రపంచ సుందరి పోటీల్లో విజేతను ప్రకటిస్తున్న నిర్వాహకురాలు.. చిత్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి →



# గోశాలను అభివృద్ధి చేస్తాం

- రాష్ట్రంలో వాటి ఏర్పాటుకు కమిటీ
- పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి
- కళాశాలలు, దేవాలయల భూముల్లో పరిశీలించండి 2లో
- తగిన విధంగా బడ్జెట్ రూప కల్పన
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం



# ఫైటర్‌జెట్లను కోల్పోయాం

## ఎన్ని కోల్పోయామన్నది కాదు.. ఎందుకు కోల్పోయామన్నది ముఖ్యం

- పైలెట్లు మాత్రం సురక్షితంగా తిరిగివచ్చారు
- ధృవీకరించిన సీడీఎస్ అనిల్ చౌహాన్
- తప్పులను సరిదిద్దుకున్నాం.. ధీటుగా స్పందించాం
- సవాళ్లు అధిగమించి దాడులు చేశాం
- పోరాటంలో నష్టం జరగడం సాధారణమే
- ఆరు యుద్ధవిమానాలను కూల్చేసినట్లు పాక్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని వెల్లడి



సింగపూర్(జనంసాక్షి):పాకిస్థాన్‌తో ఇటీవల జరిగిన ఘర్షణల్లో భారత వాయుసేనకు కొన్ని సవాళ్లు ఎదురైన మాట వాస్తవమేనని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ అంగీకరించారు. అయినప్పటికీ వెంటనే వాటిని అధిగమించి.. శత్రుమూకలపై తీవ్రంగా విరుచుకుపడ్డామని అన్నారు. ఈ క్రమంలో కొంత నష్టం ఏర్పడిన మాట వాస్తవమేనన్నారు. అయితే, ఆరు జెట్‌లను కూల్చేసినట్లు పాక్ చేస్తున్న వాదన మాత్రం పూర్తిగా తప్పు అని సీడీఎస్ స్పష్టం చేశారు.సింగపూర్‌లో జరుగుతున్న షాంగ్రీ-లా డైలాగ్‌లో సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. "యుద్ధవిమానం కూలిపోవడమనేది ముఖ్య విషయం కాదని అనుకుంటున్నా. అలా ఎందుకు జరిగిందో తెలుసుకోవడమే మిగతా 2లో..

# ప్రజలకు వాస్తవాలు చెప్పండి

## యుద్ధ విషయాలు ప్రపంచానికి తెలియాలి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



- రాఫెల్ యుద్ధవిమానాల కూల్చివేతపై సరైన వివరణ ఇవ్వాలి
- విజయాలతో పాటు లోటుపాట్లను కూడా ప్రజలకు చెప్పాలి
- ఆపరేషన్ సిందూర్‌పై మేం రాజకీయం చేయడం లేదు
- అమెరికా కాల్పుల విరమణ ప్రకటన చేయడమేంటి?
- ఇండియా-పాక్ ఘర్షణల్లో భారత వాయుసేన పాత్ర అమోఘం
- సాంకేతిక సామర్థ్యాలపై కేంద్రం పునఃసమీక్షించాలి
- భారత వాయుసేనలో ప్రతిభాపాటవలను సమీక్షించాలి
- సాయుధ దళాలను మరింత బలోపేతం చెయ్యాలని డిమాండ్

హైదరాబాద్(జనంసాక్షి):ఇటీవల ఇండియా-పాక్ మధ్యన జరిగిన యుద్ధ రంగంలో పాకిస్థాన్ దేశం భారతదేశానికి చెందిన రాఫెల్ యుద్ధ విమానాల కూల్చివేత అంశాన్ని బహిర్గతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. రాఫెల్ యుద్ధ విమానాల కూల్చివేతపై సూటిగా నిలదీసినందుకు కేంద్ర ప్రభుత్వం లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని దేశద్రోహిగా నిలబెట్టాలని చూసిందని ఆయన మండిపడ్డారు.అలీన దేశాల ఐక్యత నుండి భారతదేశంలో మత సామరస్యాన్ని కాపాడుతున్న గాంధీల మిగతా 2లో..

# కోరలు చాస్తున్న కోవిడ్

## దేశవ్యాప్తంగా 2 వేలు దాటిన కేసులు • ఏడు మరణాలు నమోదు



న్యూఢిల్లీ(జనంసాక్షి): దేశంలో మళ్లీ కొవిడ్ కేసులు కలకలం రేపుతున్నాయి. దేశంలో మొత్తం 2,710 యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు.గత వారం రోజులుగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక వంటి పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నట్లు పేర్కొన్నారు. కేరళలో అత్యధిక కేసులు వస్తున్నట్లు తెలిపారు. మహారాష్ట్ర, ఢిల్లీ తరువాత స్థానంలో ఉన్నాయి. నాలుగు రోజుల్లోనే కేసులు వేగంగా పెరిగినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. దేశంలో మే 26న మొత్తం 1,010 కేసులు నమోదవగా.. మే 30 నాటికి మిగతా 2లో..

# కేసీఆర్‌కు బీఆర్ఎస్,జాగృతి రెండు కళ్లు

## ఆయనమీద ఈగ వాలినా ఊరుకోం

### కాళేశ్వరం కమిషన్ నోటీసులపై జూన్ 4న రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

### బనకచర్లతో గోదావరి జలాల దోపిడీ:కవిత



హైదరాబాద్(జనంసాక్షి): కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకు నేది లేదని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షు రాలు కవిత హెచ్చరించారు. తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని కవిత అన్నారు. కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లని అన్నారు. కాళేశ్వ రం కమిషన్ నోటీసులపై జూన్ 4న పెద్ద ఎత్తున ఇంది రాపార్క్ వద్ద ధర్నా చేస్తామని ప్రకటించారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ జాగృతి' నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి మిగతా 2లో..

# వెనుకబడిన వర్గాల సంక్షేమానికి పథకాలు రూపొందిస్తున్నాం



## ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కల్పించేందుకు చిత్తశుద్ధితో ఉన్నాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

పాల్వంచ(జనంసాక్షి): ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కల్పించేందుకు చిత్తశుద్ధితో ఉన్నామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దేశంలోని అన్ని రకాల వనరులను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇవ్వాలనేది కాంగ్రెస్ లక్ష్యమన్నారు."వెనుకబడిన వర్గాలను దృష్టిలో పెట్టుకునే కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం చేసింది. భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు భూములు పంపిణీ చేసింది. మిగతా 2లో..

# భారత నారీశక్తిని సవాల్ చేసిన ఉగ్రవాదులను మట్టిలో కలిపాం

## భోపాల్ 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో మోదీ



భోపాల్(జనంసాక్షి): పహల్గాంలో దాడికి పాల్పడి.. భారత నారీశక్తికి సవాల్ విసిరి.. ఉగ్రవాదులు వారి వినాశనాన్ని వారే కొనితెచ్చుకున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రదాడికి ప్రతీకారంగా..'ఆపరేషన్ సిందూర్'లో పలువురు మహిళా అధికారిణులు పాల్గొని ఉగ్రవాదుల ఆచూకీ గల్లంతు చేశారని కీర్తించారు. రాణి అహల్యాబాయి హెూల్కర్ 300వ జయంతి సందర్భంగా భోపాల్‌లో నిర్వహించిన మిగతా 2లో..

# ఇండియా ఫస్ట్.. తెలంగాణ ఫస్ట్

## ఈ నినాదమే..మా విధానం

### దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డల సేవలు

### ఇంగ్లాండ్‌లోని వార్విక్ యూనివర్సిటీ కార్యక్రమంలో కేటీఆర్




హైదరాబాద్(జనంసాక్షి):దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉ-ూర తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీ-ఆర్, ఇంగ్లాండ్‌లో యూనివర్సిటీ-, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ మిగతా 2లో..

# సబ్‌మెరైన్లు, యుద్ధనౌకల సమాచారం పాక్‌కు చేరవేత

## గూఢచర్యం కేసులో ఇంజినీర్ అరెస్టు

న్యూఢిల్లీ(జనంసాక్షి): పాకిస్థాన్ తరఫున గూఢచర్యం చేస్తూ.. భారత్‌కు సంబంధించిన రహస్య సమాచారాన్ని శత్రువులకు చేరవేస్తున్నాడన్న ఆరోపణలపై మహారాష్ట్రలో ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.అమ్మాయి వలపు వలలో చిక్కిన అతడు.. మన యుద్ధ నౌకలు, సబ్‌మెరైన్లకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని అందించినట్లు విచారణలో వెల్లడైంది .అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. థానేలోని కల్వానికి మిగతా 2లో..



# భారత్‌తో వాణిజ్య ఒప్పందం త్వరలోనే..

## అది ఎంతో దూరంలో లేదు.. ట్రంప్ ఆశాభావం



వాషింగ్టన్(జనంసాక్షి): భారత్‌తో వాణిజ్యఒప్పందం కుదిరే సమయం ఆసన్నమైందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. న్యూ ఢిల్లీపై ట్రంప్ దాదాపు 26శాతం సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. దీనిపై ఒక ఒప్పందం కుదుర్చుకునేందుకు ఇరుదేశాలు చర్చలు జరుపుతున్నాయి. ఈక్రమంలోనే ఎయిర్‌ఫోర్స్‌వన్‌లో విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు భారత్‌తో టారిఫ్ చర్చలు గొప్పగా జరుగుతున్నాయని ట్రంప్ తెలిపారు. ఆ దేశంతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి చాలా దగ్గరగా ఉన్నామన్నారు. అంతేకాకుండా భారత్- పాక్‌లు ఘర్షణలకు దిగితే వారితో వాణిజ్య ఒప్పందం చేసుకోవాలనే ఆసక్తి తనకు పోతుందని వ్యాఖ్యానించారు. ఈసందర్భంగా వాణిజ్య చర్చలు జరిపేందుకు పాకిస్థాన్ ప్రతినిధులు కూడా వచ్చేవారం వాషింగ్టన్‌కు రానున్నట్లు తెలిపారు.కాగా.. ఇప్పటికే ఇరుదేశాల మొదటి దశ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు జరుగుతున్నాయి. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వాణిజ్య మంత్రి హెూవార్డ్ లుట్నిక్‌తో సమావేశమయ్యారు. మిగతా 2లో..

# మావోయిస్టులపై హత్యాకాండ.. నంబాల ఎన్‌కౌంటర్‌కు నిరసనగా జూన్ 10న బంద్

## పిలుపునిస్తూ మావోయిస్టు కేంద్ర కమిటీ

### అభయ పేరుతో లేఖ విడుదల

రాయ్‌పూర్(జనంసాక్షి):వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యమని కేంద్రం పనిచేస్తున్న విషయం తెలిసిందే. ఇందుకోసం ఆపరేషన్ కగార్‌ను ప్రారంభించింది. ఇది గతేడాది నుంచి ఆపరేషన్ ఊపందుకుంది. మావోయిస్టు కీలక నేతలను భద్రతా దళాలు మట్టుబెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మావోయిస్టుల నుంచి ఓ లేఖ బయటకు వచ్చింది. ఆ లేఖలో మావోయిస్టు కేంద్ర కమిటీ జూన్ 10న భారత్ బంద్‌కు పిలుపు నిచ్చినట్లు- పేర్కొన్నారు. నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌కు మిగతా 9లో..



# పార్టీ వీడిన వారిని నేను కలవలేదు

## ఆరోపణలు కట్టిపెట్టి గ్యారెంటీలపై దృష్టిపెట్టండి హరీశ్‌రావు

### కాళేశ్వరంపై రేపు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

హైదరాబాద్(జనంసాక్షి): పీసీసీ అధ్యక్ష హెూదాలో ఉంటూ మహేశ్‌కుమార్‌గౌడ్ చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు.భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌తో భారాస నేతలు రహస్యంగా సమావేశమయ్యారంటూ మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక దిగజారుడు రాజకీయాలు చేయడం మిగతా 2లో..





జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తమ కుమారుడు అఖిల్ వివాహ వేడుక ఆహ్వానాన్ని అందించిన సినీనటుడు నాగార్జున దంపతులు.

## గోశాలను అభివృద్ధి చేస్తాం

**హైదరాబాద్(జనంసాక్షి):**రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. గడువులోగా కమిటీ- పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సిఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సిఎం అన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు- చేయాలని సూచించారు. ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు- చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు- చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు.

# మిస్‌వరల్డ్‌గా థాయ్‌లాండ్ సుందరి

మొత్తం 108 దేశాలకు చెందిన కంటెస్టెంట్‌లు ఈ పోటీల్లో పాల్గొన్నారు..హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో మిస్ వరల్డ్ 2025 పోటీలు అట్టహాసంగా జరిగాయి ఈ పోటీల్లో టాప్-8 నుంచి మిస్ ఇండియా నందిని గుప్తా ఎలిమినేట్ అయ్యారు. టాప్ 8మందిలో మార్టినిక్, బ్రెజిల్, ఇథియోపియా, నమిబియా, పోలెండ్, ఉక్రెయిన్, ఫిలిప్పీన్స్, థాయిలాండ్ నిలిచాయి. ఖండాల వారీగా టాప్ ఇద్దరి నుంచి ఒక్కరిని షార్ట్ లిస్ట్ చేస్తున్నారు. నువ్వు మిస్ వరల్డ్ అయితే ఏం చేస్తావు అని అడిగిన ప్రశ్నకు 45 సెకన్లలో మెరుగైన సమాధానం ఇచ్చిన వారికి నిర్వాహకులు అవకాశం ఇస్తున్నారు. కంటెస్టెంట్‌ల సమాధానాలకు జడ్జిలు మార్కులు వేశారు



అంతకుముందు బాలీవుడ్ తారల ప్రదర్శనల నడుమ హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా అంగరంగ వైభవంగా ఈ పోటీలు జరిగాయి మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని సొంతం చేసుకునేందుకు 108 దేశాల అందాల భామలు పోటీ పడిన విషయం తెలిసిందే.ఫైనల్ పోటీలకు జడ్జిలుగా జడ్జిలుగా.. జూలియా మోర్లీ, సోనూ సూద్, సుధా రెడ్డి, రానా దగ్గుబాటి, జయేష్ రంజన్, మనూషి చిల్లర్, నమ్రత శిరోద్కర్, డోనా వాల్ష్ వ్యవహరిస్తున్నారు. తెలంగాణ చేనేత వస్త్రాలతో రూపొందించిన భారతీయ సంప్రదాయ వస్త్రాలతో కంటెస్టెంట్‌లు ఆకట్టుకున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎం కుటుంబ సభ్యులు, రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్న ప్రభాకర్, పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## ఫైటర్‌జెట్లను కోల్పోయాం

ముఖ్యం. మావైపు జరిగిన వ్యూహాత్మక తప్పిదాలను వెంటనే గుర్తించాం. వాటిని సరిదిద్దుకొని రెండు రోజుల్లోనే మళ్లీ దాన్ని విజయవంతంగా అమలుచేశాం. సుదీర్ఘ లక్ష్యాలను పెట్టుకొని ఆ దిశగా యుద్ధ విమానాలను మోహరించాం'' అని సీడీసీ జనరల్ అనిల్ చౌహాన్ వెల్లడించారు.ఇదే విషయంపై భారత వాయుసేనలో డైరెక్టర్ జనరల్ ఎయిర్ మార్షల్ ఏకే భారతీ గతంలోనే స్పందించారు. నష్టం జరగడమనేది పోరాటంలో భాగమేనన్నారు. అయితే, వాయుసేన పైలట్లందరూ సురక్షితంగా తిరిగి వచ్చారని చెప్పారు. తాత్కాలిక కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన తర్వాత ఆపరేషన్ సిందూర్‌పై సాయుధ దళాలు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎయిర్ మార్షల్ ఈ విధంగా స్పందించిన సంగతి తెలిసిందే. దేశీయంగా బలోపేతం చేసుకున్న వ్యవస్థలతోనే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని సీడీఎస్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు.'పాకిస్థాన్ సొంత రక్షణవ్యవస్థలు బలంగా లేకపోవడంతో చైనాపై ఆధారపడింది. భారత్ ఆకాశ్ వంటి స్వదేశీ వ్యవస్థలనే ఉపయోగించింది. స్పేస్, శాటిలైట్ ఇంటెలిజెన్స్ అందరికీ అందుబాటులో ఉంది. మేము మా సొంత శాటిలైట్ వనరులతో సమర్థమంతంగా ఉగ్రశిబిరాలపై దాడులు నిర్వహించాం. ఆ సమయంలో చైనా లేదా విదేశీ శాటిలైట్ చిత్రాలపై దాయాది దేశం ఆధారపడింది. వారికి ఏ దేశం నుంచి అవి అందాయో స్పష్టంగా తెలియదు కానీ.. వారి మిత్రదేశాల నుంచే అంది ఉండవచ్చు. వాయు రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నాం. ఆధునిక రక్షణ వ్యవస్థలో సొంతంగా నిలదొక్కుకుంటున్నాం. ఆత్మనిర్భర్ భారత్‌తోనే ఇది సాధ్యమవుతోంది. స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు, పెద్ద పరిశ్రమలు ఇప్పుడు రక్షణవ్యవస్థలో పెట్టుబడులు పెడుతున్నాయి. ఇదే మా అతిపెద్ద బలం యుద్ధమంటూ వచ్చినప్పుడు నష్టం జరుగుతుంది. అయితే, నష్ట తీవ్రత కంటే.. ప్రత్యర్థులపై మన స్పందన ఎలా ఉందనేది ముఖ్యం. కేవలం మూడు రోజుల్లోనే సమర్థమంతంగా, పౌరులకు ఎలాంటి నష్టం కలిగించకుండా మేం స్పందించాం' అని చౌహాన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా భారత్ దీర్ఘకాల యుద్ధాలను ఎప్పుడూ కోరుకోదని.. అది దేశ అభివృద్ధిని మందగిస్తుందన్నారు. అలాగే రక్షణ రంగంలో ఆటోమేషన్ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## కేసీఆర్‌కు బీఆర్ఎస్,జాగృతి రెండు కళ్లు

సంస్థ ఏర్పడిందన్నారు. తెలంగాణ తెచ్చినందుకా లేక తెలంగాణ కోసం పనిచేసినందుకా కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. అది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా కెసిఆర్‌పై ఈగవాలినా సహించబోమని హెచ్చరించారు. జాగృతి సంస్థను ప్రారంభించి 18ఏళ్లు అయిందని, ఇప్పటి వరకు అశోక్‌నగర్‌లో జాగృతి కార్యాలయం ఉండేది.. ఇప్పుడు బంజారాహిల్స్‌కు మార్చామని, ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తామని అన్నారు. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి. గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్‌రెడ్డి.. 'జై తెలంగాణ' అనాలని డిమాండ్ చేశారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ, రాజీవ్ యువ వికాసం అని ఉండకూడదన్నారు. కేసీఆర్‌కు రెండు కళ్లలా పనిచేస్తాం.. ఒక కన్ను భారాస అయితే, రెండోది జాగృతి సంస్థ. కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. యావత్ తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్టే. ఈ రాష్ట్రానికి ఆయన ఏం చేశారో ప్రజలందరికీ తెలుసు తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అంటూ నిప్పులు చెరిగారు.

# వాస్తవాలు ప్రజలకు చెప్పండి

కుటుంబం దేశ సమగ్రత, సనైక్యత ల కోసం చేసిన త్యాగాలు అనిర్వచనీ యమైనవని,అటువంటి కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీపై నిందారోపణలు మోపడం శోచనీయమన్నారు.అయినా భారతదేశం-పాకిస్తాన్ ల మధ్యన కాల్పుల విరమణ ప్రకటనను అమెరికా చేయడంలో అంతర్యం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు శనివారం మధ్యాహ్నం దేశ రాజధాని కొత్త ఢిల్లీలోని ఏ.ఐ.సి సి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు.తాజాగా ఇండియా-పాకిస్థాన్ ల మధ్య జరిగిన యుద్ధంలో భారత వాయుసేన పోషించిన పాత్ర ఆమోఘమని ఆయన కొనియాడారు.అయితే యుద్ధ విమానాల సరఫరాలో జరుగుతున్న జాప్యంపై వాయుసేన చీఫ్ చేసిన వ్యాఖ్యలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. వాయుసేన చీఫ్ ఏ.పి.సింగ్ చేసిన వ్యాఖ్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉటంకిస్తూ వాయుసేనకు ప్రతి సంవత్సరం 35 నుండి 40 వరకు ఫైటర్ జెట్లు అవసరం ఉండగా ఒప్పందం ప్రకారం హెచ్.ఏ.ఎల్ 24 ఫైటర్ జెట్లు సరఫరా చేయాల్సి ఉండగా అవి కుడా సరఫరా చేయడంలో హేచ్. ఏ.ఎల్ వైఫల్యం చెందిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అదే సమయంలో భారత వాయుసేనలో ప్రతిభాపాటవాలను పునఃసమీక్షించాలని ఆయన సూచించారు.ఇండియా-పాకిస్థాన్ ల మధ్యన జరిగిన యుద్ధం తాలూక వివరాలను భారత ప్రభుత్వం పారదర్శకంగా ప్రజల ముందుంచాలని ఆయన డిమాండ్ చేశారు.తాజాగా జరిగిన యుద్ధ పోరు సరిహద్దు ప్రాంతలలోనే జరిగినప్పటికీ భారతదేశం ఫైటర్ విమానాలను కొల్పయిందన్నారు. ఇది మన సాంకేతిక సామర్థ్యాలపై సమగ్రమైన సమీక్ష జరుపుకోవాల్సిన ఆవశ్యకతను తెలియ పరుస్తుందన్నారు.అదే సమయంలో హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తేజస్ మార్క్-1ఏ ఫైటర్ జెట్లను సమయానుకూలంగా సరఫరా చేయడంలో విఫలమైందని ఆయన పేర్కొన్నారు.ఒక్కోసారి ఈ సమస్య జఠిలంగా మారవచ్చు అని ఆయన చెప్పారు. ఇదే పరిస్థితి పై భారత వాయుసేన చీఫ్ స్వయంగా వెలిబుచ్చిన అసంతృప్తిని భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన ఉద్బోధించారు.భారత్-పాక్ మధ్యన ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకున్నప్పుడు త్రివిధదళాలు సాహసోపేతంగా ప్రతిస్పందించాయని అయితే అదే సమయంలో త్రివిధ దళాలను మరింత బలోపేతం చేయడానికి భారత ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.తాను పూర్వాశ్రమంలో నేషనల్ డిఫెన్స్ అకాడమీ గ్రాడ్యుయేట్ గా భారత వాయుసేన లో చేరి యం.ఐ జి -21 ,యం.ఐ. జి 23 లు నడిపిన పైలెట్‌నని గుర్తుచేశారు. కాలక్రమంలో రాజకీయాలలో చేరి వరుసగా ఆరు సార్లు శాసనసభ్యుడిగా ఒక మారు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన తాను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,ఏ.ఐ. సి.సి నేత వేణుగోపాల్ లతో పాటు ప్రస్తుత తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లతో కలసి పార్లమెంటరీ డిఫెన్స్ కమిటీ సభ్యుడిగా పని చేసిన అనుభవాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.భారత్-పాకిస్థాన్ ల మధ్య జరిగిన ఆపరేషన్ లో పాకిస్థాన్ లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై జరిగిన దాడిని ఆయన కొనియాడారు. ఇందుకు కాంగ్రెస్ పార్టీ గర్వపడుతుందన్నారు.అయితే అదే సమయంలో త్రివిధ దళాల్లో పది శాతాన్ని మించి మానవ వనరులు మృగ్యమైన విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కోవిడ్-19 సమయంలో నియామకాలు మంద కోడిగా సాగుతున్నా యని,సరిహద్దుల్లో ముప్పు పొంచి ఉన్నందున మానవ వనరుల సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకోవాలన్నారు.


తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
**ఫారం-6**
**(ప్రాథమిక ప్రకటన)**
(తెలంగాణ సవరణ చట్టం 2016లోని ఛాప్టర్ IIIఎ లోని 10ఎ అనుసరించి)
(చట్టంలోని సెక్షన్-11 క్రింద దీనిలో 10ఎ మినహాయింపు కలదు)
(నిబంధన 6/12 చూడుము)

గెజిట్ నెం. 29/2025 తేది:24-05-2025
జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి తేది:24-05-2025
ఫైల్ నెం.జి/2414/2025
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్ఏ) తేది: -05-2025
యాదాద్రి భువనగిరి ఫైల్ నెం.ఏ/15/2025

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశాను సారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వీరవల్లి గ్రామములో విస్తీర్ణం ఎ.16.21 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సదరు భూసేకరణ ప్రకటన జారీ చేయనైనది.

ప్రభుత్వము ఉత్తర్వుల నెం.108 I&CAD (LA.R&R/A2) శాఖ, తేది: 31.10.2017 ద్వారా బునాది గాని కాలువ కొరకు భూసేకరణ నష్టపరిహారం మరియు పునరుపాధి కల్పన (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం-2013లోని చాప్టర్-II (సామాజిక ప్రభావ లెక్కింపు అధ్యయనం) మరియు చాప్టర్-III (ఆహార భద్రత పరిరక్షణ) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.

ఇట్టి ప్రాజెక్టు పునరావాసం మరియు పునరుపాధి కల్పనకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యాదాద్రి భువనగిరి గారిని కార్యనిర్వాహకునిగా (అడ్మినిస్ట్రేటర్)గా నియమించనైనది.

కావున, పైన తెలిపిన బునాదిగాని కాలువ నిర్మాణ నిమిత్తం యాదాద్రి యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం వీరవల్లి గ్రామములో విస్తీర్ణం ఎ. 16.21 గుంటల భూమి యొక్క వివరములు ఈ దిగువ చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

జిల్లా:యాదాద్రి భువనగిరి మండలం: భువనగిరి
గ్రామం: వీరవల్లి

| సర్వే నెం./ భూమి స్వభావం విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారు పేరు మరియు తండ్రి/ భర్త పేరు | అనుభవదారు పేరు మరియు తండ్రి/ భర్త పేరు | విస్తీర్ణం (ఎ.గుం) | చెట్లు/ కట్టడములు |
|---|---|---|---|---|
| 286 ఖుష్కి / పట్టా 0.24 | సామ పార్వతి భర్త సత్యనారాయణరెడ్డి | సామ పార్వతి భర్త సత్యనారాయణరెడ్డి | 0-03 | - |
| | కుండే శ్రీశైలం తండ్రి యాదగిరి | కుండే శ్రీశైలం తండ్రి యాదగిరి | 0.02 | - |
| | జీడిమెట్ల రాజీరెడ్డి తండ్రి నాగిరెడ్డి | జీడిమెట్ల రాజీరెడ్డి తండ్రి నాగిరెడ్డి | 0.05 1/4 | - |
| | తోటకూరి చంద్రకళ భర్త నర్సయ్య | తోటకూరి చంద్రకళ భర్త నర్సయ్య | 0.04 1/2 | - |
| | జీడిమెట్ల ఆనందరెడ్డి తండ్రి నాగిరెడ్డి | జీడిమెట్ల ఆనందరెడ్డి తండ్రి నాగిరెడ్డి | 0.07 1/4 | - |
| | కుండే అనిత భర్త శ్రీరాములు | కుండే అనిత భర్త శ్రీరాములు | 0.02 | - |
| 287 ఖుష్కి/లావుని పట్టా 0.13 | మొగిలిపాక చంద్రయ్య తండ్రి ముత్తయ్య | కుండే శ్రీశైలం తండ్రి యాదగిరి | 0.01 | - |
| | మొగిలిపాక చంద్రయ్య తండ్రి ముత్తయ్య | మొగిలిపాక చంద్రయ్య తండ్రి ముత్తయ్య | 0.01 1/4 | - |
| | మొగిలిపాక శ్రీకాంత్ తండ్రి యాదయ్య | మొగిలిపాక శ్రీకాంత్ తండ్రి యాదయ్య | 0.01 1/4 | - |
| | నల్ల బాలయ్య తండ్రి జమ్మయ్య | నల్ల బాలయ్య తండ్రి జమ్మయ్య | 0.01 1/4 | - |
| | మొగిలిపాక యాదయ్య తండ్రి లక్ష్మయ్య | మొగిలిపాక యాదయ్య తండ్రి లక్ష్మయ్య | 0.01 1/4 | - |
| | మొగిలిపాక కిష్టయ్య తండ్రి లక్ష్మయ్య | మొగిలిపాక కిష్టయ్య తండ్రి లక్ష్మయ్య | 0.04 | - |
| | మహమ్మద్ మహబూబ్ అలీ తండ్రి జమాల్ సబ్ | మహమ్మద్ మహబూబ్ అలీ తండ్రి జమాల్ సబ్ | 0.03 | - |
| 305 ఖుష్కి/పట్టా 0.18 | రాచమళ్ళ లక్ష్మి భర్త రాములు | రాచమళ్ళ లక్ష్మి భర్త రాములు | 0.10 | - |
| | రాచమళ్ళ లక్ష్మి భర్త రాములు | కంచు లక్ష్మయ్య తండ్రి నర్సయ్య | 0.08 | - |
| 306 ఖుష్కి/పట్టా 0.13 | యాట సరోజిని భర్త రవి | యాట సరోజిని భర్త రవి | | - |
| | యాట లక్ష్మి భర్త నాగరాజు | యాట లక్ష్మి భర్త నాగరాజు | 0.06 1/4 | - |
| | కంచి లక్ష్మయ్య తండ్రి నర్సయ్య | కంచి లక్ష్మయ్య తండ్రి నర్సయ్య | 0.06 3/4 | - |
| 353 ఖుష్కి/పట్టా 1.05 | పాల్వంచ పద్మ భర్త విట్టల్ | పాల్వంచ పద్మ భర్త విట్టల్ | 0.16 1/4 | - |
| | బండారు స్వప్న భర్త స్వామి | బండారు స్వప్న భర్త స్వామి | 0.06 1/4 | - |
| | తలసాని రవీందర్ తండ్రి వేంకటేశం యాదవ్ | తలసాని రవీందర్ తండ్రి వేంకటేశం యాదవ్ | 0.05 | - |
| | బండారు పెంటమ్మ భర్త బిక్షపతి | బండారు పెంటమ్మ భర్త బిక్షపతి | 0.03 | - |
| | రేపాక రాజమ్మ భర్త సాయిలు | రేపాక రాజమ్మ భర్త సాయిలు | 0.01 | - |
| | నల్ల ఎల్లమ్మ భర్త నర్సింహా | నల్ల ఎల్లమ్మ భర్త నర్సింహా | 0.00 1/2 | - |
| | వలబోజు వెంకటేష్ తండ్రి సిద్ధయ్య | వలబోజు వెంకటేష్ తండ్రి సిద్ధయ్య | 0.07 | - |
| | కర్నాల శ్రీనివాస్ తండ్రి యాదగిరి | బుగ్గ ఇలయ్య తండ్రి బుచ్చయ్య | 0.03 | - |
| | రేపాక స్వామి తండ్రి నర్సింహా | యాట సరోజిని భర్త రవి | 0.03 | - |
| | బుగ్గ అయిలయ్య తండ్రి బుచ్చయ్య | బుగ్గ అయిలయ్య తండ్రి బుచ్చయ్య | 0.13 | - |
| | బుగ్గ బిక్షపతి తండ్రి నర్సయ్య | బుగ్గ బిక్షపతి తండ్రి నర్సయ్య | 0.05 | - |
| 355 ఖుష్కి/పట్టా 0.32 | మంగ ప్రభంద భర్త ఉపేందర్ | మంగ ప్రభంద భర్త ఉపేందర్ | 0.05 1/2 | - |
| | బుగ్గ మనెమ్మ భర్త సతయ్య | బుగ్గ మనెమ్మ భర్త సతయ్య | 0.05 | - |
| | బుగ్గ రాములు తండ్రి ధర్మయ్య | బుగ్గ రాములు తండ్రి ధర్మయ్య | 0.02 | - |
| | బుగ్గ శ్రీనివాస్ తండ్రి ఎట్లయ్య | బుగ్గ శ్రీనివాస్ తండ్రి ఎట్లయ్య | 0.01 1/2 | - |
| 359 ఖుష్కి/పట్టా 0.07 | కంచి నవీన్ తండ్రి మల్లయ్య | కంచి నవీన్ తండ్రి మల్లయ్య | 0.04 1/4 | - |
| | కంచి పద్మ భర్త లక్ష్మయ్య | కంచి పద్మ భర్త లక్ష్మయ్య | 0.02 3/4 | - |
| 373 ఖుష్కి/లావుని పట్టా 0.33 | చందుపట్ల స్వామి తండ్రి శివయ్య | నల్ల రామయ్య తండ్రి జమ్మయ్య | 0.02 | - |
| | చందుపట్ల స్వామి తండ్రి శివయ్య | నల్ల రమేష్ తండ్రి ఇస్తారి | 0.05 1/2 | - |
| | చందుపట్ల స్వామి తండ్రి శివయ్య | చందుపట్ల స్వామి తండ్రి శివయ్య | 0.09 1/2 | - |
| | చందుపట్ల భుచక్రం తండ్రి శివయ్య | చందుపట్ల భుచక్రం తండ్రి శివయ్య | 0.16 | - |
| 374 ఖుష్కి/లావుని పట్టా 1.15 | నల్ల యెల్లయ్య తండ్రి ఇస్తారి | నల్ల శంకరయ్య తండ్రి ఎట్లయ్య | 0.10 | - |
| | చిట్టిగొల్ల గౌరయ్య తండ్రి పెంటయ్య | బుగ్గ వరదన్న తండ్రి బుచ్చయ్య | 0.07 | - |
| | నల్ల యెల్లయ్య తండ్రి ఇస్తారి | నల్ల యెల్లయ్య తండ్రి ఇస్తారి | 0.38 | - |
| 375 ఖుష్కి/లావుని పట్టా 1.26 | నల్ల రమేష్ తండ్రి సోమయ్య | నల్ల రమేష్ తండ్రి సోమయ్య | 0.30 | - |
| | నల్ల జహంగీర్ తండ్రి నర్సయ్య | నల్ల జహంగీర్ తండ్రి నర్సయ్య | | - |
| | నల్ల పెంటయ్య తండ్రి నర్సయ్య | నల్ల పెంటయ్య తండ్రి నర్సయ్య | 0.36 | - |
| | నల్ల యాదగిరి తండ్రి నర్సయ్య | నల్ల యాదగిరి తండ్రి నర్సయ్య | | - |
| 378 ఖుష్కి/పట్టా 0.17 | బుగ్గ వరదమ తండ్రి బుచ్చయ్య | బుగ్గ వరదమ తండ్రి బుచ్చయ్య | 0-17 | - |
| 385 ఖుష్కి/పట్టా 0.13 | కొమ్మిడి వెంకటరెడ్డి తండ్రి నర్సిరెడ్డి | కొమ్మిడి వెంకటరెడ్డి తండ్రి నర్సిరెడ్డి | 0-14 | - |
| 386 ఖుష్కి/పట్టా 0.09 | కందాడి మల్లారెడ్డి తండ్రి చంద్రారెడ్డి | కందాడి మల్లారెడ్డి తండ్రి చంద్రారెడ్డి | 0-09 | - |
| 388 ఖుష్కి/పట్టా 0.31 | కందాడి మల్లారెడ్డి తండ్రి చంద్రారెడ్డి | కందాడి మల్లారెడ్డి తండ్రి చంద్రారెడ్డి | 0-16 | - |
| | కీసరి ఉపేందర్‌రెడ్డి రవీందర్‌రెడ్డి తండ్రి | కీసరి ఉపేందర్‌రెడ్డి రవీందర్‌రెడ్డి తండ్రి | 0.11 | - |
| | పీసరి సావిత్రి భర్త తండ్రి కిష్టయ్య | పీసరి సావిత్రి భర్త తండ్రి కిష్టయ్య | 0.04 | - |
| 390 ఖుష్కి/పట్టా 0.01 | కందాడి భుచ్చిరెడ్డి తండ్రి చంద్రారెడ్డి | కందాడి భుచ్చిరెడ్డి తండ్రి చంద్రారెడ్డి | 0.00 1/2 | - |
| | పల్లెపటి పద్మావతి భర్త నర్సింహా | పల్లెపటి పద్మావతి భర్త నర్సింహా | 0.00 1/2 | - |
| 392 ఖుష్కి/పట్టా 0.17 | కందడి బుచ్చిరెడ్డి తండ్రి చంద్రారెడ్డి | కందడి బుచ్చిరెడ్డి తండ్రి చంద్రారెడ్డి | 0.03 1/2 | - |
| | సోలిపురం ముత్యంరెడ్డి తండ్రి హన్మరెడ్డి | సోలిపురం ముత్యంరెడ్డి తండ్రి హన్మరెడ్డి | 0.13 1/2 | - |
| 407 ఖుష్కి/లావుని పట్టా 6.26 | బీరకాయల నర్సయ్య తండ్రి బాలయ్య | జమ్ముల బిక్షపతి | 0.32 | - |
| | మారబోయిన పద్మ భర్త యాదగిరి | మారబోయిన పద్మ భర్త యాదగిరి | 0.20 | - |
| | కాలువ | కాలువ | 05.14 | |
| | | మొత్తం | 16.21 | |

భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్టపరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్టపరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) యొక్క నిబంధనలను అనుసరించి సంబంధిత వ్యక్తులు అందరికీ తెలియజేయుటకుగాను ఈ ప్రకటన జారీ చేయడమైనది.

భూమి యొక్క ప్లాన్, ఏదైనా పని దినము మరియు పనివేళలలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయములో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారు, ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), విభాగము-2, యాదాద్రి భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన జారీ చేసిన తేదీ నుండి నోటిఫికేషనులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు / తాకట్టు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సదరు చట్టంలోని సెక్షన్ (15) అనుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏవైనా అభ్యంతరాలు గానీ, ఆక్షేపణలు గానీ ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా, పరిహారం నిర్ణయం కొరకు జరిపే సంప్రదింపుల వల్ల ప్రభావితులయ్యే వారెవరైనా ఇట్టి ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 60 (అరవై) దినములలోపు జిల్లా కలెక్టర్ / అధీకృత అధికారి గారికి వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

| సం/- | సం/- | సం/- |
|---|---|---|
| ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే) ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా | అదనపు కలెక్టర్, యాదాద్రి భువనగిరి | జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి |

DIPR RO.No.178/LA/PP/Advt/Pub/2025-26


## వెనుకబడిన వర్గాల సంక్షేమానికి పథకాలు రూపొందిస్తున్నాం

6.70 లక్షల ఎకరాలను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసింది. పేదలకు పంచిన భూములను వారు దున్నుకోకుండా భారాస ప్రభుత్వం అడ్డుకుంది. గిరిజనుల భూమికి సాగునీటి కోసం 'ఇందిరా సౌర గిరిజల వికాసం' పథకాన్ని ప్రారంభించాం. దీనికోసం రూ.12,500 కోట్లు కేటాయించాం. 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే" అని భట్టి విక్రమార్క వివరించారు.

# ఇండియా ఫస్ట్.. తెలంగాణ ఫస్ట్

కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్ఎల్ సంస్థ, వార్విక్ యూనివర్సిటీ-లో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్‌కు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్‌గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్‌తో పాటు- ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో కేవలం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కే పరిమితం కాకుండా తయారీ రంగంలో కూడా తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు ఉపయోగపడతాయన్నారు. భారతదేశంలో ఫార్ములా ఈ రేసింగ్ ఛాంపియన్‌షిప్ ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్న కేటీఆర్, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు- రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. తమ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు కొత్త చిరునామాగా తెలంగాణ మారిందన్నారు. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి కార్పోరేట్ దిగ్గజాలు తమ అతిపెద్ద కార్యాలయాలను హైదరాబాద్‌లో ప్రారంభించాయని గుర్తుచేశారు. తమ తొమ్మిదేండ్ల కాలంలో ఐటీ- ఉద్యోగాలు, ఎగుమతులతో పాటు- ఇతర రంగాల్లోనూ తెలంగాణ అద్భుతంగా పురోగతి సాధించిందన్నారు. ఐటీ- , దాని అనుబంధ రంగాలతో పాటు- ఆటోమొబైల్ వంటి ఇతర రంగాల్లోనూ మనదేశ యువత తమ ప్రతిభ, నిబద్ధతతో అద్భుతంగా రాణిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువత, విద్యార్థులతో పాటు- కంపెనీలు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు.పిడిఎస్ఎల్ డైరెక్టర్ క్రాంతి పుప్పాల మాట్లాడుతూ.. కేటీ-ఆర్ ఆలోచనలు, పనితీరు కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితం కాలేదన్నారు. ఆయన చేసిన పనులు, తీసుకొచ్చిన విధానాలు ముఖ్యంగా ఇన్నోవేషన్ రంగానికి చేసిన కృషితో ఐటీ- ఒక్కటే కాదు అనేక రంగాల్లోనూ తెలంగాణ అగ్రగామిగా నిలబడిందన్నారు. అనేక దిగ్గజ కంపెనీలను హైదరాబాద్‌కు రప్పించి తన పనితీరు ఆలోచనా ధృక్పథంతో గ్లోబల్ లీడర్‌గా ఎదిగిన కేటీ-ఆర్ చేతుల మీదుగా తమ నాలెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించుకోవడం తమ కంపెనీకి అత్యంత గౌరవం అన్నారు. లెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం అక్కడ జరిగే కార్యకలాపాలను కేటీ-ఆర్ పరిశీలించారు. తమ సంస్థ గురించి పిడిఎస్ఎల్ ప్రతినిధులు ఆయనకు వివరించారు. ఆ తరువాత కంపెనీ సిబ్బంది,ఉద్యోగులతో కేటీఆర్ ఇంటరాక్ట్ అయ్యారు.

## పార్టీ వీడిన వారిని నేను కలవలేదు

సిగ్గుచేటన్నారు.''బట్ట కాల్చి మీద వేసినంత మాత్రాన అబద్ధాలు నిజం కావు. మా పార్టీ నుంచి వెళ్లిన నేతలను వ్యక్తిగతంగా ఎప్పుడూ కలవలేదు. పెళ్లిలోనో, చావులోనో కలిసిన సందర్భాలే తప్ప వ్యక్తిగతంగా కలవలేదు. మీరు విలువలు విస్మరించి రేవంత్‌రెడ్డి బాటలోనే నడుస్తున్నారు. ఇలాంటి ఆరోపణలు మానుకొని స్థాయికి తగ్గట్లు వ్యవహరించాలి. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, హామీల అమలుపై దృష్టిపెట్టాలి" అని హరీశ్‌రావు తెలిపారు.

**కాళేశ్వరంపై 2న పవర్ పాయింట్ ప్రెజెంటేషన్**

**హైదరాబాద్(జనంసాక్షి):**కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో జూన్ 2న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరం కమిషన్ కెసిఆర్‌కు నోటీసులు ఇవ్వడంతో ఈ అంశంపై ప్రజలకు వివరణ ఇవ్వాలని నిర్ణయించింది.

## సబ్‌మెరైన్లు, యుద్ధనౌకల సమాచారం పాక్‌కు చేరవేత

చెందిన రవీంద్ర వర్మ(27) మెకానికల్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. 2024లో పాయల్ శర్మ, ఇస్ప్రీత్ అనే పాకిస్థాన్ ఏజెంట్‌లతో ఫేస్‌బుక్‌లో పరిచయమైంది. ఆ ఏజెంట్లు తమని తాము భారత్‌కు చెందినవారిగా పరిచయం చేసుకున్నారు. ఓ ప్రాజెక్టు విషయంలో యుద్ధనౌకల సమాచారం కావాలని వర్మను కోరారు. అలా కొన్ని రోజులు వారి మధ్య సంభాషణలు సాగాయి. అలా భారత్‌కు చెందిన యుద్ధనౌకల నుంచి, సబ్‌మెరైన్లకు సంబంధించిన సమాచారాన్ని వర్మ వారికి చేరవేశాడు. నిందితుడు ఉద్దేశపూర్వకంగానే, పాక్ ఏజెంట్‌లని తెలిసే ఆయా వివరాలను పంచుకున్నాడు. దీనికి బదులుగా అతడి బ్యాంకు ఖాతాలోకి పెద్ద మొత్తంలో డబ్బు జమయ్యింది.వర్మ ఒక రక్షణ సాంకేతిక సంస్థలో జూనియర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. దీంతో అతడికి దక్షిణ ముంబయిలోని నావల్ డాక్‌యార్డ్‌కు వెళ్లేందుకు అవకాశం ఉంది. అంతేకాక.. అతడు నావల్ షిప్‌లు, సబ్‌మెరైన్లలో కూడా ప్రయాణించవచ్చు.

## భారత నారీశక్తిని సవాల్ చేసిన ఉగ్రవాదులను మట్టిలో కలిపాం

'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులే కాదు.. వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రధాని పేర్కొన్నారు. ఆ సమయంలో భారత కుమార్తెల బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాక్ దాడులు చేసినప్పుడు అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని మహిళా బీఎస్ఎఫ్ బృందం మూడు రోజుల పాటు అఖ్నూర్‌లోని తమ ఫార్వర్డ్ పోస్టులపై పోరాడారని కీర్తించారు. "మన సంప్రదాయంలో 'సిందూర్'.. 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గాంలో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే కళ్ల చూడలేదు. మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసిరిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్థాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే అతిపెద్ద విజయం" అని ప్రధాని వ్యాఖ్యానించారు.

## భారత్‌తో వాణిజ్య ఒప్పందం త్వరలోనే..

ఈ ఏడాది సెప్టెంబరు-అక్టోబరు నాటికి తొలి దశ ఒప్పందాన్ని ఖరారు చేయాలనే లక్ష్యంతో ఉన్నారు. ఈ చర్చల్లో ప్రధానంగా పరస్పర మార్కెట్ల వినియోగం.. స్థానిక నిబంధనల అమలు, టారిఫ్ మినహాయింపులకు పరిమితులపై ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ఏప్రిల్‌లో ట్రంప్ పలు దేశాలపై టారిఫ్‌ల మోత మోగించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే 90 రోజుల పాటు ఈ సుంకాల అమలుకు అమెరికా విరామం ప్రకటించింది. ట్రంప్ విధించిన సుంకాలపై చాలా దేశాలు ప్రతీకార చర్యలకు దిగాయి. అయితే, భారత్ మాత్రం విభిన్నంగా ఆలోచించి.. ప్రతికార సుంకాలకు బదులుగా అగ్రరాజ్యంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై దృష్టిసారించింది.

## కోరలు చాస్తున్న కోవిడ్

మొత్తం 2,710కు పెరిగినట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ వెల్లడించింది. కరోనా కొత్త వేరియంట్లపై భయాందోళనలు అవసరం లేదని.. ఇన్ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. డేటాబోర్డులో వెల్లడించిన సమాచారం ప్రకారం.. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 2,710గా ఉండగా, కేరళలో అత్యధికంగా 1,147 కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్రలో 424, ఢిల్లీలో 294, గుజరాత్‌లో 223, తమిళనాడులో 148, కర్ణాటకలో 148, పశ్చిమబెంగాల్‌లో 116, రాజస్థాన్‌లో 51 కేసులు, ఉత్తరప్రదేశ్‌లో 42, పుదుచ్చేరిలో 25, హరియాణాలో 20, ఆంధ్రప్రదేశ్‌లో 16, మధ్యప్రదేశ్‌లో 10, గోవాలో 7, ఒడిశా, పంజాబ్, జమ్మూకశ్మీర్‌లలో ఒక్కో రాష్ట్రంలో నాలుగు చొప్పున కేసులు నమోదయ్యాయి. తెలంగాణ, అరుణాచల్ ప్రదేశ్, చండీగఢ్ రాష్ట్రాలలో ఒక్కో రాష్ట్రంలో మూడు కేసులు నమోదవగా.. మిజోరం, అస్సాంలలో చెరో ఇద్దరు ఈ ఇన్ఫెక్షన్ బారిన పడినట్లు తెలుస్తోంది.

# తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటులో వివాదం

- కొత్త తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తామన్న కాంగ్రెస్
- అదే గద్దెపై పాత తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తామన్న బీఆర్ఎస్
- గద్దెపై స్లాబ్ నిర్మాణాన్ని కూల్చిన బీఆర్ఎస్ శ్రేణులు
- బీఆర్ఎస్ శ్రేణులు పోలీసుల మధ్య వాగ్వివాదం
- గంట పాటు రాస్తారోకో






**పాలకుర్తి, మే 31(జనంసాక్షి) :** నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు అంశం వివాదస్పదంగా మారింది. శనివారం మండల కేంద్రంలో విగ్రహం ఏర్పాటు చేసే గద్దెపై కాంగ్రెస్ నాయకులు స్లాబ్ నిర్మిస్తుంటే బీఅర్ఎస్ పార్టీ నాయకులు కూల్చి వేసిన ఘటన పాలకుర్తిలో జరిగింది. గతంలో బీఆర్ఎస్ నాయకులు నిర్మించిన గద్దెపై పాత తెలంగాణ తల్లి విగ్రహం' ఏర్పాటు చేస్తామని బీఅర్ఎస్ నాయకులు పేర్కొనడంతో, అదే గద్దెపై కాంగ్రెస్ నాయకులు కొత్త తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తామని స్లాబ్ నిర్మాణం చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు గద్దె వద్దకు వచ్చి స్లాబ్ను కూల్చి వేశారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున గద్దె వద్దకు చేరుకొని గంట పాటు అధికార పార్టీ నాయకుల తీరుపై రాస్తారోకో చేశారు. ఘటన స్థలికి వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య నేతృత్వంలో పోలీసులు తరలివచ్చి ఆందోళనకారులను శాంతింప చేయడానికి ప్రయత్నించినప్పటికి ససేమిరా అన్నారు. బీఆర్ఎస్ హాయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని రోడ్డు విస్తరణలో భాగంగా అధికారులు తొలగించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహం రూపు రేఖలు మార్చిన నేపథ్యంలో పాత విగ్రహం స్థానంలో కొత్త విగ్రహన్ని ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ నాయకులు నిర్ణయం తీసుకుని గద్దె వద్ద

నిర్మాణ పనులు చేస్తున్నారు, ఇది గమసంచిన బిఆర్ఎస్ సాయకులు గంట పాటు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, ఎఫ్ఎస్సీఎస్ చైర్మన్ బొబ్బాల అశోకొరెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పాత తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేశామని, తిరిగి అదే గద్దెపై పాత విగ్రహన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తాము నిర్మించిన గద్దపై కాంగ్రెస్ నాయకులు ఎందుకు కొత్త విగ్రహం ఏర్పాటు చేస్తే ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈవిషయంపై పాలకుర్తి ఎస్సై పవన్కుమార్, బీఆర్ఎస్ నాయకుల మధ్య కొద్ది సేపు వాగ్వివాదం జరిగింది. ఎట్టకేలకు వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య ఈవిషయాన్ని జిల్లా కలెక్టర్, అర్అండ్బి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చి మాట మార్చారని దీంతో బీఆర్ఎస్ నాయకులు మరోసారి ఆందోళన చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పా పారావు, సురేష్ నాయక్, మహేందర్, నారాయణ, చంద్రయ్య, శంకర్, బెల్లి సోమయ్య, పర్శరామ ల, బాలూనాయక్, దిండిగాల వెంకన్న పాల్గొన్నారు. ఇరువురి బీఅర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్లాబ్ నిర్మాణం అపక పోతే నియోజకవర్గం వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## మండలానికి ప్రత్యర్థి పార్టీ నాయకుడి పేరు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఇకపై మల్లంపల్లి మండలానికి జె.డి. మల్లంపల్లి అనే కొత్త పేరు మంత్రి సీతక్క విశాల దృక్పథం ములుగు జిల్లాలోని మల్లంపల్లి మండలం పేరు మార్చుతూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ములుగు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కుసుమ జగదీష్ సేవలను గుర్తించి, ఆయన జ్ఞాపకార్థంగా మల్లంపల్లిని జె.డి. మల్లంపల్లిగా మార్చింది. ప్రత్యర్థి రాజకీయ పార్టీకి చెందినవారైనా, జగదీష్ గారి పేరుతో మండలాన్ని ఏర్పాటు చేస్తామని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ప్రకటించారు. సీతక్క అభ్యర్థన మేరకు ప్రభుత్వం మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేసి, ఇప్పుడు జె. డీ మల్లంపల్లిగా మార్చింది. జగదీష్ జ్ఞాపకార్థం జె.డి. మల్లంపల్లిగా పేరు మార్పు చేయడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విశాల దృక్పథంతో మంత్రి సీతక్క జగదీష్ పేరుతో మండలాన్ని ఏర్పాటు చేయడంతో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. జగదీష్ అభిమానులు, మల్లంపల్లి మండల ప్రజలు మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు.

## వరద ముప్పును వెంటనే పరిష్కరించండి

- అవసరమైతే కొత్త పైపులైను వేయాలన్న హైడ్రా కమిషనర్



**హైదరాబాద్, మే 31 (జనంసాక్షి) :** మురుగు, వరద ముప్పు ఉన్న అక్బర్బాగ్ ప్రాంతాన్ని జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్తో కలిసి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం పరిశీలిం చారు. క్షేత్ర స్థాయిలో సమస్యను తెలుసుకున్నారు. వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షం పడిన ప్రతిసారీ ఈ సమస్య తలెత్తుతోందని స్థానికులు కమిషనర్కు తెలిపారు. పైనుంచి వచ్చిన వరద, మురుగు నీరును సాఫీగా మూసీలో కలిపే జంక్షన్ లైను దెబ్బ తినడంతో ఈ సమస్య తలెత్తుతోందని స్థానికులతో పాటు.. అధికారులు చెప్పగా పరిష్కార మార్గాలపై అక్కడే చర్చించారు. దాదాపు వంద మీటర్ల మేర ఉన్న పైపు లైనులో పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలు, చెత్తను తొలగించడానికి హై ప్రజర్ జెట్టింగ్ మిషన్లతో ప్రయత్నించాలని సూచించారు. లేని పక్షంలో ట్రాఫిక్కు ఇబ్బందులు ఏర్పడకుండా కొత్త పైపు లైను నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన చేయాలనే ప్రతిపాదన చేశారు. కోఠి నుంచి దిల్సుఖ్నగర్ వెళ్లే మార్గంలో మలక్పేట రైల్వే స్టేషన్ - నల్గొండ చౌరస్తా మధ్య మెట్రో పిల్లర్ నంబరు 1417 - 1420 మధ్య ఈ సమస్య తలెత్తిన విషయం విధితమే. పై నుంచి వచ్చిన వరద నీరు రోడ్డుమీద నిలవడంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడడంతో హైడ్రా, జీహెచ్ ఎంసీ కమిషనర్లు సంయుక్తంగా పరిశీలించారు.

## ఓల్డ్ సిటీలో 6 లక్షల విలువైన ఈ-సిగరెట్ల పట్టివేత

**హైదరాబాద్, మే 31 (జనంసాక్షి) :** నిషేధిత ఈ సిగరెట్ అమ్మకాలు సాగిస్తున్న సభ్యులను సౌత్ ఈస్ట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇన్స్పెక్టర్ సైదబాబు తెలిపిన వివరాల ప్రకారం.. మంగల్ హాట్ ప్రాంతానికి చెందిన సయ్యద్ ఇద్రిస్ (22), మల్లేపల్లి ప్రాంతానికి చెందిన ఆమీర్ ఖాన్ (20), సంతోష్ నగర్ ప్రాంతానికి చెందిన మొహమ్మద్ అసద్ (23) ముగ్గురు విభిన్న పనులు చేస్తున్నారు. అయితే వాళ్లు చేస్తున్న వృత్తిలో తక్కువ ఆదాయం వస్తుండటంతో అదనపు సంపాదన కోసం అక్రమ మార్గం ఎంచుకున్నారు. అధిక మొత్తంలో డబ్బులు సంపాదించేందుకు అక్రమంగా ఈ సిగరెట్లు అమ్మాలని ప్లాన్ వేసుకున్నారు.

ఈ క్రమంలోనే ఢిల్లీకి చెందిన షాకీర్ను ఆన్లైన్లో సంప్రదించి.. అతని నుంచి ఈ సిగరెట్లను దిగుమతి చేసుకుని హైదరాబాద్లో విక్రయించేవారు. వీరు చేస్తున్న వ్యాపారం గురించి విశ్వసనీయ సమాచారం అందడంతో శనివారం ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రాంతంలో ఢిల్లీ నుంచి వచ్చిన ఈ సిగరెట్ల ఆర్డర్ను తీసుకోవడానికి వచ్చిన ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి వివిధ బ్రాండ్ల పేర్లు కలిగిన సుమారు రూ. 6లక్షల విలువైన ఈ సిగరెట్లు, రెండు ద్విచక్రవాహనాలు, మూడు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్కు తరలించారు.

## శశిథరూర్ దౌత్య విజయం

- కొలంబియా సంతాప ప్రకటన వెనక్కు

**న్యూఢిల్లీ, మే31 (జనంసాక్షి) :** ఉగ్రవాదంపై పాక్ వైఖరిని ఎండగడుతూ కొలంబియాలో పర్యటిస్తున్న భారత పార్లమెంటరీ అఖిలపక్ష ప్రతినిధి బృందం దౌత్యం ఫలించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడిలో మరణించిన వారికి సంతాపం తెలిపిన కొలంబియా ప్రభుత్వం తాజాగా యూటర్న్ తీసుకుంది. పాక్కు తెలియజేసిన సంతాప ప్రకటనను వెనక్కి తీసుకుంది. దీనిపై కొలంబియా టీమ్కు సారథ్యం వహిస్తున్న కాంగ్రెస్ నేత శశిథరూర్ సంతోషం వ్యక్తం చేసింది. అప్పట్లో పాక్కు సంతాపం తెలుపుతూ కొలంబియా చేసిన ప్రకటనపై శశిథరూర్ అసహనం వ్యక్తం చేశారు. శశిథరూర్ బృందం తమ పర్యటనలో భాగంగా కొలంబియా విదేశాంగ ఉప మంత్రి రోసా యెలాండ్ విల్లావెసెన్సియోతో భేటీ- అయింది. పహల్గాం ఉగ్రదాడి, భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ వివరాలను సమగ్రంగా తెలియజేసింది. దీంతో పరిస్థితులపై తమకు పూర్తి అవగాహన వచ్చినట్టు యెలాండ్ ప్రకటించారు. పాక్పై చేసిన ప్రకటనను వెనక్కి తీసుకుంటున్నట్టు తెలిపారు. కొలంబియా నిర్ణయంపై గన్ క్లబ్లో జరిగిన ది కొలంబియా కౌన్సిల్ ఆన్ ఇంటర్నేషనల్ రిలేషన్స్, సెలెక్ట్ పొలిటికల్ అనాలసిస్ట్ అండ్ డిప్లొమేట్స్ సమావేశంలో శశిథరూర్ కృతజ్ఞతలు తెలిపారు.

## హైదరాబాద్ ప్రిజం పబ్లో గొడవ

- సినీ నటి కల్పికపై దాడి



**శేరిలింగంపల్లి, మే 31 (జనంసాక్షి) :** హైదరాబాద్ నానక్రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్లోని ప్రిజం పబ్లో గలాట చోటుచేసుకుంది. కేక్ విషయంలో సినీ నటి కల్పిక గణేశ్కు, పబ్ సిబ్బందికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వీడియోను కల్పిక గణేశ్ ఇన్స్టాగ్రామ్లో పోస్టు చేయడంతో వైరల్గా మారింది. శుక్రవారం రాత్రి బర్త్ డే జరుపుకునేందుకు కల్పిక గణేశ్ తన స్నేహితులతో కలిసి ప్రిజం పబ్కు వెళ్తే సిబ్బంది తనతో దురుసుగా ప్రవర్తించారని కల్పిక గణేశ్ ఒక వీడియోను పోస్టు పెట్టింది. ఓ కేక్ విషయంలో తనతో సిబ్బంది దురుసుగా ప్రవర్తించడమే కాకుండా డ్రగ్ ఎడిక్ట్ అంటూ దూషించారని పేర్కొంది. ఈ క్రమంలో సిబ్బందితో వాగ్వాదం జరిగిందని, అది ముదరడంతో పబ్ నిర్వాహకులు దురుసుగా ప్రవర్తించారని తెలిపింది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించింది. ఈ విషయమై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని గచ్చిబౌలి ఇన్స్పెక్టర్ హబీబుల్లా ఖాన్ తెలిపారు. ఓ నటి గొడవ చేస్తుందని పబ్ నిర్వాహకులు డయల్ 100కు కాల్ చేయగా వెళ్లి నచ్చజెప్పి వెళ్లారని పేర్కొన్నారు.

## నౌహెరా షేక్ స్థలాలను కొనుగోలు చేయకండి

- ఆల్ ఇండియా హీరా గ్రూప్ ఇన్వెస్టర్స్ యాక్షన్ కమిటీ




**హైదరాబాద్, మే 31 (జనంసాక్షి) :** హీరా గ్రూప్ పేరుతో రూ. 5,600 కోట్ల స్కామ్కు పాల్పడిన నౌహెరా షేక్కు సంబంధించిన స్థలాలను ఎవరూ కొనుగోలు చేయవద్దని ఆల్ ఇండియా హీరా గ్రూప్ ఇన్వెస్టర్స్ యాక్షన్ కమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. శనివారం సాయంత్రం సోమాజిగూడ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. కమిటీ ప్రతినిధి పర్వాన్ రషీద్, బాధితులు అమ్తుల్ మాలిక్, ఎండి అన్వర్ అక్తర్, షౌకత్ అలీతో కలిసి వివరాలు వెల్లడించారు. సుమారు 1.72లక్షల మంది ఇన్వెస్టర్లను ముంచిన నౌహెరా షేక్ ప్రస్తుతం జైలులో ఉందని అ న్నారు. ఆమెపై 37 వారెంట్లు, 17 చెక్బౌన్స్ కేసులున్నాయని తెలిపారు. ఆమెకు సంబంధించిన 126 రకాల ఆస్తులు ఈడీ జప్తు చేసిందని, ఆమె కుటుంబ సభ్యులు కొందరు ఆ ఆస్తులను విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటిని కొనుగోలు చేసి మోసపోవద్దని సూచించారు. ప్రస్తుతం నిందితురాలు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించిందని, ఆమెకు బెయిల్ ఇవ్వద్దని అన్నారు. ఈ కేసును పారదర్శకంగా విచారణ జరిపి బాధ్యురాలిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## డిగ్రీ విద్యలో భాష విధానాన్ని కొనసాగించాలి

- ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్, మే 31 (జనంసాక్షి) :** డిగ్రీ విద్యలో భాషా విధానాన్ని కొనసాగించాలని ప్రొఫెసర్ హరగోపాల్ కోరారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవి, రచయిత నందిని సిధారెడ్డితో కలిసి మాట్లాడారు. యూజీసీ సూచనల మేరకు అంటూ తెలంగాణ ఉన్నత విద్యామండలి డిగ్రీ తృతీయ సంవత్సరంలో భాషను తొలగించాలనుకోవడం సరికాదని అన్నారు. అంతేకాకుండా 150 క్రెడిట్స్ (తరగతులు) నుంచి 125 తరగతులను కుదించారని, ఫలితంగా విద్యార్థులపై ప్రభావం పడుతుందని తెలిపారు. భాషా బోధన లేకుండా మానవీయ, నైతిక విలువల బోధన ప్రత్యేకంగా సాధ్యపడదని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. విద్యారంగంలో ఏ సంస్కరణ చేసినా ఆ వ్యవస్థలో భాగస్వాములైన వారితో సంప్రదింపులు చేయాలని, కానీ ఏపకక్షంగా నిర్ణయం తీసుకోవడం అప్రజాస్వామికమని అభిప్రాయపడ్డారు.

## మత్స్యశాఖ నిర్లక్ష్యంతో రాంపూర్ గ్రామ మత్స్యకారులకు అన్యాయం

- అధికారుల నిర్లక్ష్యం పట్ల గ్రామ మత్స్యకారులు ప్ల కార్డులతో నిరసన



**దస్తురాబాద్, మే 31(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని రాంపూర్ గ్రామ సమీపంలోని గోదావరి నదిలో గల చింతమడుగులో చేపల వేటకు రాంపూర్ గ్రామ మత్స్యకారులకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని అధ్యక్షుడు దేశామేని రాజశేఖర్ కోరారు. ఆయన మాట్లాడుతూ మాకు కాకుండా దస్తురాబాద్ గ్రామ మత్స్యకారులకు అనుమతి ఇవ్వకూడదని నినాదాలు చేస్తూ, గోదావరి నది వద్ద టెంటు వేసుకొని ఆందోళన చేపట్టామని తెలిపారు. తాము ఎవరి పరిధిలోకి పోమని, ఎవరిని తమ పరిధిలోకి రానివ్వమని గ్రామ మత్స్యకారులం అందరం కలిసి నినాదాలు చేసామని తెలిపారు. అలాగే మాకు పాత పద్ధతిలోనే లైసెన్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మత్స్యశాఖ ఏడి, ఎఫ్డిఓ నిర్లక్ష్యంతో తమకు అన్యాయం జరుగుతుందని వెంటనే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని గ్రామ మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ చింతమడుగే మాకు జీవనోపాధి అని, మా పూర్వీకులు కూడా ఈ మడుగులోనే చేపలు పట్టి జీవనోపాధి పొందరాని తెలిపారు. మా వృత్తి కొనసాగాలంటే మాతో పాటు మా పిల్లలకు కూడా ఈ మడుగు తప్ప వేరే ఆధారం లేదని గ్రామ మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. మాకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఇలాగే కొనసాగిస్తామని తెలిపారు.

## పామ్ ఆయిల్ రైతుపై దిగుమతి సుంకం తగ్గింపు ప్రభావం

- రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి



**హైదరాబాద్, మే 31 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం పామ్ ఆయిల్ దిగుమతి సుంకాన్ని తగ్గించడం వల్ల పామ్ ఆయిల్ సాగుచేసే రైతులపై తీవ్ర ప్రభావం పడ్తుందన్నారు రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి. రాష్ట్రంలో పామ్ ఆయిల్ సాగు పెంచడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక ప్రోత్సహకాలు ఇస్తుందని, దీనితో రాష్ట్రంలో పామ్ ఆయిల్ సాగు చేయడానికి రైతులు ముందుకొస్తున్నారని గుర్తుచేశారు. ఇలాంటి సమయంలో కేంద్ర ప్రభుత్వం.. పామ్ ఆయిల్ దిగుమతిపై సుంకం తగ్గించడం సరైన నిర్ణయం కాదన్నారు. ఇది దిగుమతి చేసుకునే పరిశ్రమలకు లాభం చేరుకుతుందన్నారు. ఒకపక్కన రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తూ, సబ్సీడీలు ఇస్తుంటే.. కేంద్ర ప్రభుత్వం పిడుగులాంటి ఈ నిర్ణయం పామ్ ఆయిల్ తోటల రైతులకు నష్టం జరుగుతుందన్నారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం గతంలో కూడా మల్టీనేషనల్ కంపెనీలకు దిగుమతి సుంకం తగ్గించి కంపెనీలకు లాభాలు చేకూర్చిపెట్టింది. ఈ దిగుమతి, ఎగుమతి పాలసీ.. పామ్ ఆయిల్ తోటల వ్యవసాయంపైన ప్రభావం పడకుండా ఉండాలి అంటే .. కేంద్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి, రైతులను కూడా బాగసౌమ్యం చేసి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ దిగుమతి పై సుంకాన్ని తగ్గించి తెలంగాణాలో సాగుచేసే పామ్ ఆయిల్ రైతులకు భారీ పెట్టుబడులు పెట్టి తోటలుపెంచి, ఆ లాభాలు రైతుకు అందకముందే ఈ నిర్ణయం తీసుకోవడంపై తెలంగాణ రైతు కమిషన్ తీవ్రంగా పరిగణలోకి తీసుకుంటుందన్నారు.

## వ్యవసాయ శాఖలో రైతు సంక్షేమ విభాగాన్ని జోడించాలి


- రైతుల కుటుంబాలకు విద్యా, వైద్య రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి
- రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డి



**హైదరాబాద్, మే 31 (జనంసాక్షి) :** దేశంలో కీలకమైన వ్యవసాయ శాఖతోపాటు రైతు సంక్షేమ విభాగం కూడా కలిపి ఉంటుందని, రాష్ట్రంలోని వ్యవసాయ శాఖలో కూడా రైతు సంక్షేమ విభాగాన్ని జోడించాల్సిన ఆవశ్యకత ఉందని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. శనివారం డా. చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎం.సీ.ఆర్.హెచ్.ఆర్.డీ) లో జరిగిన ప్రభుత్వ జూనియర్ అసిస్టెంట్ల శిక్షణ తరగతుల్లో " రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధి " అనే అంశంపై ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ శాఖ నుంచి రైతు సంక్షేమం విభాగాన్ని తొలగించారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ అధికారంలోని ప్రభుత్వంలో కూడా వ్యవసాయ శాఖలో రైతు సంక్షేమ విభాగం లేదని, దీనిని వెంటనే జోడించాలని చిన్నారెడ్డి అన్నారు. వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ అని ఉండాలని ఆయన అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల కాలంలో వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ అని ఉండేదని, ఇదే విధానం పక్క రాష్ట్రంలో కూడా కొనసాగుతోందని చిన్నారెడ్డి గుర్తు చేశారు. దేశానికి అన్నదాత, వెన్నెముక అయిన రైతుల కుటుంబాలకు విద్యా, వైద్యం, బస్సు ప్రయాణాలతో పాటు పలు రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. అనేక కష్ట నష్టాలను ఓర్చుకుని పంటలు పండిస్తున్న రైతుల కుటుంబానికి చెందిన పిల్లలకు విద్యా సంస్థల్లో అడ్మిషన్స్ లో రిజర్వేషన్స్ కల్పించాలని, వైద్యంలో రాయితీ కల్పించాలని చిన్నారెడ్డి అన్నారు. వ్యవసాయ రంగంలో కూడా కృత్రిమ మేధో ( ఏ.ఐ. ) సాంకేతికత ఉపయోగంలోకి వస్తోందని, దీని వల్ల పంటలకు సోకే వ్యాధుల స్పాట్ కచ్చితంగా తెలుస్తుందని చిన్నారెడ్డి తెలిపారు. వ్యవసాయ రంగం గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ హెడ్ కెప్టెన్ పాండురంగారెడ్డి, ఫ్యాకల్టీ బీ. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో స్కామ్

- అధ:పాతాళానికి వెళ్తున్న గురుకులాలు
- ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష
- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




**హైదరాబాద్, మే 31 (జనంసాక్షి) :** ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి స్కామ్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ ప్రభుత్వ పాలనలో గురుకులాలు అధ:పాతాళానికి వెళ్తున్నాయని ఆక్షేపించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం తన అనుచరులకు ఇచ్చే విధంగా సీఎం రేవంత్రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చాలామంది పేద పిల్లలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. అందరికంటే పెద్ద మాదిగ,పెద్ద మాల తానే అని రేవంత్ రెడ్డి అంటారని.. కానీ పేద పిల్లలు టాయిలెట్స్ వాళ్లే కడుక్కోవాలని ఐఏఎస్ అధికారితో ఎలా చెప్పిస్తారని ప్రశ్నించారు. ఎస్సీలు ఇంజనీర్లు, డాక్టర్లు కావాలని మాజీ సీఎం కేసీఆర్ గురుకులాలు ఏర్పాటు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తుచేశారు. రేవంత్ ప్రభుత్వం ఎస్సీ గురుకులాల పట్ల వివక్షతో వ్యవహరిస్తోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తల్లిదండ్రులను కూర్చోబెట్టి మాట్లాడలేని అధికారులను సాంఘిక సంక్షేమ శాఖలో ఎందుకు నియమించారని ప్రశ్నించారు. గురుకుల విద్యార్థిని ఆగసార నందినికి గోల్డ్ మెడల్ వస్తే సీఎం రేవంత్రెడ్డి ఎందుకు నగదు ప్రోత్సాహం ఇవ్వరని నిలదీశారు. గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశాల సిబ్బందిని తొలగిస్తున్నారని చెప్పుకొచ్చారు. గౌలిదొడ్డిలో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులను బయటకు పంపాలని ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నేతలం గురుకుల బాట చేపడితే తమను లోపలికి రానివ్వలేదని మండిపడ్డారు. ఇదేనా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగం చేతిలో పట్టు-కుని చెబుతున్న రాజ్యాంగ నీతి అని ప్రశ్నించారు. సంపన్న వర్గాల పిల్లలకు ఒక రూల్ పేద పిల్లలకు ఒక రూలా అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఎస్సీలకు బాయ్స్, గర్ల్సకు ఒకే చోట తరగతులు ఉండకూడదని ప్రభుత్వం అంటోందని.. అమ్మాయిలకు భువనగిరిలో సైనిక స్కూల్ ఏర్పాటు- చేస్తే దాన్ని ఎందుకు మూసివేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 30 గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలను కేసీఆర్ ఏర్పాటు- చేశారని గుర్తుచేశారు. ఈ రోజు డిగ్రీ కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా కాలేదని అన్నారు. గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలు మూతపడే విధంగా రేవంత్ రెడ్డి, అలుగు వర్షిని కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. గురుకుల భవనాలు కట్టడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం స్థలం ఇచ్చిందని గుర్తుచేశారు. గురుకుల ఇంటర్ కాలేజీల్లో విద్యార్థులు ఫెయిల్ అయితే ప్రభుత్వం ఎందుకు సప్లమెంటరీ ఫీజు కట్టలేదని ప్రశ్నించారు. గురుకులాల విద్యార్థులు రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహా దగ్గరకు వెళ్తే ఆయన ఏం చేయలేకపోయారని వెల్లడించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
1 జూన్ 2025
తెలంగాణ

# చర్చలు ప్రజాస్వామ్యం కోసమే

ప్రభుత్వాలకు ఉద్యమకారులకు మధ్య ఘర్షణ శత్రు వైరుధ్యంగా మారి 2024 నుంచి ఆపరేషన్ కగార్ పేరుతో నరసంహారాన్నికొనసాగిస్తుంది. ఈ ఆపరేషన్ కగార్తో ఉద్యమం అంతమవుతుందని ప్రభుత్వాలు భావిస్తున్నాయేమో గాని ప్రజలుగా మేమెవరం భావించడం లేదు. ప్రభుత్వాలు ఆ ఉద్యమాన్ని వ్యక్తుల ప్రాధాన్యతలోంచే చూస్తున్నాయి. కాని అన్నిటిని సామాజిక, ఆర్థిక, పరిస్థితులు భూమికగా ఉంటాయన్న విషయాన్ని మరచిపోతున్నారు. 2004లో ఎంతో మంది మేధావుల ప్రయత్నం వైఎస్ రాజశేఖర రెడ్డి కాలంలో సామాజిక ఆర్థిక సమస్యగా ఉద్యమం గుర్తించబడి చర్చలు పరిష్కారంగా ముందుకు వచ్చాయి. కానీ అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక ఆర్థిక సమస్యగా భావించిందో ఆ ప్రభుత్వం కూడా ఆ వైపుగా ప్రయాణం చేయడంలో వెనుకబడింది. ప్రభుత్వంలో ఉన్న ఎవరైనా సరే ఒక ఉద్యమం మీద ఒక నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయాన్ని మిగతా ప్రభుత్వాలు కూడా పాటించాల్సిన అవసరం ఉంది. కానీ నేడు కొనసాగుతున్న బీజేపి ప్రభుత్వం ఆ వైపుగా అసలే దృష్టి పెట్టడం లేదు. కేవలం కార్పొరేట్ల ప్రయోజనాలే ప్రజల అభివృద్ధిగా ప్రచారం చేస్తున్నాయి. కాని అది ఎంత మాత్రం కాదు. ఇంకా మనం ముందుకెళితే అమెరికా అధ్యక్షుడు ట్రంపునే ముందుకు తీసుకువచ్చి ఇరు దేశాల మధ్య యుద్ధాన్ని ఆపగలిగారు. ఎందుకు దేశంలో జరుగుతున్న అంతర్యుద్ధాన్ని ఆపడం పట్ల సుప్రీం కోర్టు గాని అమెరికా గాని ఐక్యరాజ్య సమితి గాని ఎందుకు స్పందించడం లేదు. ప్రపంచంలోనే ఆదివాసీల పట్ల ఒక బలమైన గుర్తింపు ఉంది. మన దేశంలో మూలవాసులైన ఆదివాసీలను రెండున్నర దశాబ్దాలుగా వేటాడి హత్య చేస్తున్నారు. దానికి రకరకాల ఆపరేషన్ పేర్లు పెట్టబడ్డాయి. కాని 2024 నుంచి జరుగుతున్న ఆపరేషన్ కగార్ మాత్రం స్పష్టంగా ఆదివాసీల నరసంహారం పేరుతో కొనసాగుతూ ఉంది. అందులో 52 ఎన్కౌంటర్లు 500 మంది మృతిగా కొనసాగుతుంది. ఇందులో 400లకు పైగా ఆదివాసీలే. కానీ ప్రభుత్వాలు ఆదివాసీల హత్యాకాండను మెరుగుపరచడం కోసమే బస్తర్ ప్రాంతాన్ని నిషేధ ప్రాంతంగా మార్చి ఎవ్వరినీ అడుగుపెట్టనివ్వడం లేదు. అంటే ఒక రకంగా భారత దేశంలో ప్రజాస్వామ్యం రాజ్యాంగం చచ్చిపోయింది. ఎందుకంటే ఆదివాసీల హననం పట్ల అక్కడ ఉన్న హక్కుల కార్యకర్తలు బేలా బాటియా గాని, సోని సోరి గాని ప్రపంచ దృష్టికి తీసుకువచ్చారు. కానీ సుప్రీం కోర్టు మాత్రం ఎటువంటి స్పందన లేకుండా నిశ్శబ్దంగా ఉంది. 6 నెల పాప మంగ్లీ సోడితో ప్రారంభమైన ఆపరేషన్ కగార్ హత్యాకాండ నేడు నంబాల కేశవరావు వరకు వచ్చింది. ఇక్కడ చాలా ప్రత్యేకత ఉన్నాయి. ఎందుకంటే గతంలో జరిగిన అన్ని ఎన్కౌంటర్లలో కుటుంబీకులు శవాలను పొందగలిగారు. చాలా మటుకు ఆదివాసీల శవాలు వాళ్ళ కుటుంబాలకు అందడం లేదు. ఎందుకంటే ఏర్పాటైన 300 సాయుధ బలగాల క్యాంపులన్నీ కూడా ఆదివాసీలతో నింపబడి ఉన్నాయి.




దీనికన్నా ముందు ఛత్తీస్గఢ్లోని ప్రతి జైలు ఆదివాసీలతోనే కుక్కబడి ఉంది. వాళ్ళందరిపై ఛత్తీస్గఢ్ పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ 2005, ఊపా చట్టం నమోదు కాబడి ఉన్నాయి. ఒక వైపు జైలు మరొక వైపు క్యాంపుల్లో బంధీగా ఉంచి ప్రారంభించిన నరసంహారంలో ఏదో ఒక రోజు హత్య చేస్తామని మానసికంగా ప్రిపేర్ చేస్తున్నారు. దానికి సిద్ధపడని వాళ్ళను కోవర్టులుగా మార్చుకుంటున్నారు. ఇంకా ఎక్కువ మొత్తంలో ఆదివాసీలను బంధీలుగా పట్టుకున్నట్లయితే వారి లొంగుబాటు ప్రభావం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉండాలని ములుగు కేంద్రంగా లొంగుబాటు ప్రక్రియను కొనసాగిస్తున్నారు. దానికి మన తెలంగాణ ప్రభుత్వం సాయకత్తులా సహాయపడుతుంది. ఇందులో భాగంగానే 16 ఏప్రిల్ 2025న కర్రెగుట్టలో జరిగిన వైమానిక, డ్రోన్ దాడుల నేపథ్యంలో 38 మంది చనిపోయారని వార్తా పత్రికలు ప్రకటించాయి. కానీ 8 రోజుల తరువాత మాత్రమే కర్రెగుట్ట ఎన్కౌంటర్లో ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ఏటూరు గ్రామానికి చెందిన రవి (23) అలియాస్ సాధనపల్లి చందు చనిపోయాడు. ఇతని శవం కోసం బంధువులు బీజాపూర్కు వెళితే నిజంగానే అక్కడ శవాల కుప్ప ఉంది. అందులో నుంచి డాక్టర్ రవి శవాన్ని వెతుక్కోవడానికి చాలా ప్రయాస పడ్డారు, చివరికి అతని చేతిపై ఉన్న టాటూ ద్వారా శవాన్ని గుర్తించి ఇంటికి తీసుకువచ్చి గంట సేపు కూడా ఇంటి ముందు ఉంచలేకపోయారు. శవం అంతలా కుళ్ళిపోయి, వాసన వస్తున్నది. ఆ స్థితిలో శవాన్ని తెప్పుకోవడం జరిగింది. ఆ శవం కోసం వెళ్ళిన బంధువులకు అక్కడ శవాల కుప్ప అలాగే ఉంది. ఆ శవాలు ఎవరివి? వాటి చిరునామాలేంటి, ఇది ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండ. ఒక వైపు ఇటువంటి హత్యాకాండను చూసి మావోయిస్టు పార్టీ చర్చలకు సిద్ధమని రెండు నెలలుగా 4 ఉత్తరాలతో ప్రభుత్వానికి తెలియజేసింది. కానీ నరసంహారానికి అలవాటు పట్ట ప్రభుత్వం నేటికి అదే హత్యాకాండను కొనసాగిస్తూ అబూజ్మడ్లో 60 గంటల పాటు దాడి చేసి 28 మందిని చంపేసింది. 20 వేల బలగాలను 38 మంది 60 గంటల పాటు ఎదుర్కొన్నట్లుగా వారి ప్రకటన ద్వారా తెలుస్తున్నది. కొంత మంది వ్యక్తులను సజీవంగా పట్టుకొని చిత్రహింసలు పెట్టి కాల్చి చంపేసినట్లుగా అర్థమవుతున్నది. శవాలు ఇవ్వకపోవడానికి కారణంగా శవాల ఊరేగింపును, సంస్మరణ సభలను కారణంగా చూపెడుతున్నాయి. కానీ మనుషులకు ఉద్యమానికి భయపడిన వాళ్ళు శవాలకు భయపడుతున్నారని ఎవరూ అనుకోవడం లేదు. కానీ 2015లో శృతిసాగర్ ఎన్కౌంటర్లో శవాలుగా మారడానికి వారిపై జరిగిన దాడిని చూసిన ప్రజానీకం ఎలాగైతే కదిలిపోయి ప్రభుత్వాల ముట్టడికి బయల్దేరాయో ఆ విధంగా ఎక్కడ ప్రజలు కదులుతారని భయపడే ఆ శవాలను ఎట్టిపరిస్థితుల్లో ఇవ్వొద్దని ప్రభుత్వమే కాటి కాపరిగా మారి తానే హంతకుడై ఉండి కూడా శవాల దహనానికి పాల్పడ్డారు. ఇది నిజంగా ప్రజాస్వామిక వ్యవస్థలో ఏ ప్రభుత్వం చేయకూడని పనిని మోడి అమిత్షాల ప్రభుత్వం కొనసాగిస్తున్నది. కార్పొరేట్ల కోసం ఉద్యమాలను, ఆదివాసీలను హననం చేయాలనే సంకల్పంతోనే పాలన ఉంటే ప్రజలు ఎప్పుడు కూడా మీ వైపుగా నిలబడరు. కనుక ఇప్పటికైనా సరే కార్పొరేట్ల ప్రయోజనాలను పక్కన పెట్టి వాళ్ళకు దళారిగా ఉండే స్థితి నుండి బయట పడి ఇప్పటి వరకు జరిగిన 52 ఎన్కైంటర్లపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి చే విచారణ జరిపించి హత్యాకాండలో పాల్గొన్న పోలీసులందరి మీద హత్యానేరం నమోదు చేయాలని ప్రజాస్వామికంగా పరిపాలన చేయాలని పౌరహక్కుల సంఘంగా డిమాండ్ చేస్తున్నాం. ఆ వైపుగా పాలన సాగని యెడల ప్రజలు తప్పకుండా ఒకప్పటి జయప్రకాశ్ నారాయణ్ సంపూర్ణ విప్లవం పేరుతో ఇందిరాగాంధీ కాలంలో ఒక బలమైన ఉద్యమం వచ్చిందో, మళ్ళీ ప్రజల తిరుగుబాటు అనేది తప్పకుండా వస్తుంది. దానికి సిద్దంగా ఉండాల్సిన అవసరం ప్రభుత్వాలకు ఉంది.



ఎన్. నారాయణ రావు
ప్రధాన కార్యదర్శి
పౌరహక్కుల సంఘం

# ట్రంప్ విధానాలు : ప్రపంచ శాంతికి ముప్పు

అమెరికా ఒకప్పుడు ప్రజాస్వామ్యం దేశం, మానవ హక్కులకు చిహ్నంగా ఉండేది. కానీ, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో దాని గౌరవం దెబ్బతింది. భారత్పై పక్షపాతం, అంతర్జాతీయ సంస్థలను నిర్లక్ష్యం చేయడం, విద్యార్థులు, వలసదారులపై కఠిన విధానాలు వంటివి అతని మానవత్వ లోపాన్ని బయటపెట్టాయి. భారత స్నేహితులను అవమానించడం నుండి ప్రపంచ శాంతిని దెబ్బతీయడం వరకు, ట్రంప్ చర్యలు అమెరికా నైతిక స్థానాన్ని, స్నేహ దేశాలతో సంబంధాలను దెబ్బతీశాయి.



ట్రంప్ భారత్పై పక్షపాతం చూపించాడు. ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా సందర్శన సమయంలో భారత వలసదారులను సంకెళ్లతో బహిష్కరించడం ద్వారా అవమానించారు. "వాషింగ్టన్ పోస్ట్" , "న్యూయార్క్ టైమ్స్" ఈ చర్యను దౌత్యపరమైన తప్పిదంగా విమర్శిం చాయి. ఇది భారత్–అమెరికా సంబంధాలను దెబ్బతీసింది. ఇండియా–పాకిస్థాన్ ఉద్రిక్తతల సమయంలో ట్రంప్ తేలిగ్గా మధ్యవర్తిత్వం గురించి మాట్లాడడం భారత స్వాతంత్ర్యాన్ని తక్కువ చేసింది. అమెరికా ఒసామా బిన్ లాడెన్పై పాకిస్థాన్లో దాడి చేసినప్పుడు ధైర్యం చూపింది, కానీ భారత్ సరిహద్దు ఉగ్రవాదంపై అదే ధృడత చూపలేదు. ఈ రెండు విధానాలు అమెరికా ఉగ్రవాద వ్యతిరేక పోరాటంపై ప్రశ్నలు లేవనెత్తాయి.

భారత విద్యార్థులు అమెరికా ఆర్థిక వ్యవస్థకు ట్యూషన్ ఫీజులు, పన్నుల ద్వారా బిలియన్ల డాలర్లు సమకూరుస్తారు. అయినా, ట్రంప్ విధానాలు వారిని ఇబ్బంది పెట్టాయి. భారత వృత్తిపరులు తమ కుటుంబాలకు పంపే డబ్బుపై 5 శాతం పన్ను విధించాలనే అతని ప్రతిపాదన దోపిడీలా ఉంది. ఈ విద్యార్థులు తక్కువ వేతనాలతో కష్టపడి పనిచేస్తారు, కానీ కుటుంబాలను సహాయం చేయడానికి శిక్షించబడుతున్నారు. ట్రంప్ కొలంబియా, ఎంఐటీ వంటి విశ్వవిద్యాలయాల విద్యార్థుల హాజరు విషయంలో జోక్యం చేసుకోవడం అనవసర జోక్యంగా ఉంది. ఈ స్వతంత్ర సంస్థలపై అధ్యక్షుడు నియంత్రణ చూపడం నియంతృత్వంలా కనిపిస్తుంది. "లాస్ ఏంజిల్స్ టైమ్స్" దీనిని విద్యా స్వాతంత్ర్యంపై దాడిగా విమర్శించగా, భారత మీడియా దీనిని వివక్షగా పేర్కొంది.

ట్రంప్ ఐక్యరాష్ట్ర సమితి, భద్రతా మండలి, అంతర్జాతీయ న్యాయ స్థానం వంటి సంస్థలను తక్కువ చేశాడు. ఇది ప్రపంచ శాంతిని బలహీనపరిచింది. ఇరాన్ అణు ఒప్పందం, పారిస్ వాతావరణ ఒప్పందం నుండి హఠాత్తుగా బయటకు రావడం అతని నిర్లక్ష్య వైఖరిని చూపించింది. "ది గార్డియన్" , "లే మాండ్" వంటి విదేశీ పత్రికలు ట్రంప్ "అమెరికా ఫస్ట్" విధానం అమెరికాను ఒంటరిగా మార్చిందని ఆరోపించాయి. స్నేహిత దేశాలను వ్యాపార భాగస్వాములుగా చూడటం యూరప్ వంటి సన్నిహిత మిత్రులను నిరాశపరిచింది.

ట్రంప్ గాజాలో ఇజ్రాయెల్ దాడులకు, పౌరుల మరణాలకు మద్దతు ఇవ్వడం మానవ హక్కుల ఉల్లంఘనగా విమర్శించబడింది. పాలస్తీనా శరణార్థులకు సహాయం నిలిపివేసి, ఇజ్రాయెల్ సైన్యానికి ఆయుధాలు ఇవ్వడం "హఫింగ్టన్ పోస్ట్" "నైతిక దివాళాతనం"గా పేర్కొంది. అమెరికా–మెక్సికో సరిహద్దులో కుటుంబాలను విడదీసి, పిల్లలను బోనుల్లో ఉంచడం చారిత్రక నియంతృత్వ శైలితో పోల్చబడింది. "న్యూయార్క్ టైమ్స్" దీనిని "రాష్ట్ర అనుమతితో క్రూరత్వం"గా వర్ణించింది.

అమెరికా తన నైతిక నాయకత్వాన్ని తిరిగి పొందాలంటే, భారత స్వాతంత్ర్యాన్ని గౌరవించాలి, పాకిస్థాన్ ఉగ్రవాద మద్దతును ఎదుర్కోవాలి. విద్యార్థులు, వలసదారులపై అన్యాయ పన్నులను ఆపాలి, విద్యా స్వాతంత్ర్యాన్ని కాపాడాలి. ఐక్యరాష్ట్ర సమితితో కలిసి పనిచేయాలి. గాజాలో హింసను ఆపి, మానవీయ వలస విధానాల ను అనుసరించాలి. ట్రంప్ నాయకత్వం విభజన, క్రూరత్వంతో నిండి ఉంది. అమెరికా "ప్రకాశవంతమైన నగరం"గా మళ్లీ నిలవాలంటే, అతని స్వార్థ దృక్పథాన్ని విడనాడి, కరుణతో నాయకత్వం చేయాలి. ప్రపంచానికి దౌర్జన్యం కాదు, సమైక్యత కావాలి. ఇప్పుడు మానవత్వం గెలవాల్సిన సమయం.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.




మీకే కాదు నాకే కాదు ప్రతి ఒక్కటి ఏదో ఒకటి ఉంటది. కులం వల్లో కట్నాల వల్లనో నిరుద్యోగాల వల్లనో అవి పెళ్లి దాకా రాకుండా రాలి పోతున్నాయి. ఈ కులాలు ,ఈ వివక్షలు అడ్డంకులు లేకపోతే ఎపుడో పెళ్లయి పోయి నా సంబంధం మీదాకా రాకనే పోవు అని చెప్పు! అట్ల చెప్తే తట్టుకునే ధైర్యం లేకపోతే నిన్ను అవమానించి మానసిక హింసకు గురి చేసే మాటలు మాట్లాడ వద్దని చెప్పు.! కాలేజీలో ఆనాటి నీ అందం, నీ చదువు, ఆకర్షణ, ఆ యవ్వనం, ఆ నడక, అవన్ని ఏమైపోయి నయి? నా వల్లనే కదలని నిలదీయి!

# "తోడు నీడ"

అవన్ని పోగొట్టుకొని నేనేం సాధించిన అని అడుగు. నీకు నచ్చినట్టుగా చక్కగా డ్రెస్ వేసుకుంటే మీ ఆయనకు కోపం. మీ ఆడుబిడ్డ సౌజన్య..ఇదేమి ప్యాషన్ ? మన భారతీయ సంప్రదాయం చీర అని గులుగుతది.. మీ అత్త సరేసరి!

నీకిష్టమైన డ్రెస్ వేసుకోలేవు ! నీకిష్టమైన హేర్ డ్రెసింగ్ చేయించుకోలేవు.నీకిష్టమైన స్నేహితురాళ్లను కలువలేవు! నీ స్వేచ్ఛలెన్నో పోగొట్టుకొని నేను సాధించిందేమిటి ఇద్దరు పిల్లలు. ఒక ట్యూబెక్టమీ ఆపరేషన్ ! ఒక అపార్టుమెంటు. బండెడు చాకిరి! టన్నుల కొద్ది బరువు బాధ్యతలు! ఏది తక్కువైనా గులుగుడు! వారం రోజులు మనసున పట్టకుండా సూటి పోటి మాటలతో చిత్రహింస! ఇదే కదా నేను సాధించింది అని నిలదియ్యి!

నా మొగుడు నా సొంతం. నా ఆస్తి అని మురిసిపోయే వాళ్లకు ఆ మొగుడు అంతే ప్రేమ గౌరవం , నీ మాటకు విలువ ఇస్తున్నాడా? మీ ఆయనకు. ¬మీద , నీ ఆరోగ్యం మీద పట్టింపు ఉంటే అయిదు నిమిషాల వెసక్టమీ ఆపరేషన్ చేసుకోక పోవునా? వెసక్టమీ చేసుకోమంటే ఏమన్నాడు గుర్తు చేసుకో! మీ ఆయనది ప్రాణం గాని నీది ప్రాణం కాదా? నెల నెలా నీకు వచ్చే కష్టాలకు ఎవరు కారకులు? ఎపుడు లీవులు పెడుతవు అని మీదికెల్లి గులుగుడు! వంట చెయ్యిమంటె గిన్నెలు ఎత్తేస్తడు. గిదేనా సమాత్వం? ఇల్లు ఊడ్వడు. గిన్నెలు తోమడు. వంట చెయ్యడు. అంట్లు తియ్యడు. బట్టలు ఉతికి ఆరెయ్యడు. రీ మోట్ పట్టుకొని టీవీ కాడ కూసుంటడు. ఆఫీసుకు పోయి వచ్చి బట్టలు మార్చుకొని రిఫ్రెష్ అయి అలిసి పోయిన నువ్వే మల్లీ చాయె పెట్టాలె. కాఫీ పెట్టాలె. పండ్లు కోసివ్వాలె! రోసీ బాధ నీ బాధ ఒక్కటే! కారణం మీరు భార్యలు కావడం వాల్లు భర్తలు కావడం!

నీ జీతమంతా తీసుకొని నీ అటువంటి కార్డు తీసుకొని నీకు ప్యాకెట్ మనీ అని ఇవ్వడం ఏమిటి? బానిస తీర్గ ఇన్ని చేసిపెట్టుకుంట ఏటియం కార్డు ఆయన చేతిలో! నీ జీతంతో కొన్న ప్లాటు ఆయన పేరు మీద రిజిస్ట్రేషన్! నీ మీద నమ్మకం లేనట్టే కద! మీ ఆయన చెప్పిన కూరలు చేస్తే .. ఆయన చెప్పిన చీరలు కడితే%ా%ఆయన రమ్మన్న ఫంక్షన్లకు ఇష్టం లేకున్నా వెంటపడి పోతే.. మహా ప్రేమ ఒలక పోస్తడు. ! అసలు నీ మొగుడి దగ్గరెందుకే ఏటియం కార్డులు? నీ మొగుడి ఏటియం కార్డు కూడా నీ దగ్గర వుంటే మస్తు పొదుపు చేయ వచ్చు. ఇంకో ప్లాటు కొనవచ్చు.

జానూ! నువ్ రోసీ పేరు చెప్పి అడుగుతున్నది నీ బతుకు బేరీజు వేసుకునుటానికే కద! రోసీకి, నీక్కూడా నాలాగా స్వేచ్ఛగా బతకాలని వుంది. మీ అంతరంగం తెలుస్తున్నదిలే! కానీ ఇప్పుడింక జీవితం గడిచాక అది సులభం కాదు. బాద్యతలు మీద పడ్డాయి. పిల్లలకు నీవు కన్న తల్లివి.

నా పట్ల నీ ప్రేమకు ధన్యవాదాలు. అయితే మా అమ్మా నాన్నలు నా జీతాన్ని వాడుకొని నా జీవితాన్ని నాశనం చేసిన్రంటవు. ఇంత సానుభూతి నాకు అక్కర లేదు! నేను ఇంటికి పెద్ద కొడునైతే నాకు చెల్లెల్లుంటే పెండిల్లు చేయక పోదునా? చెల్లెల్ల పెండ్లిల్లు అయినంకనే అన్న పెండ్లి గద! గట్లనే అనుకో! మా అమ్మా నాన్నలు నన్ను ఒక్క దాన్ని చదివించడానికి వాల్ల జీవితం ఖర్చయిపోయింది. "ఇంటికి పెద్దదాన్ని గనుక అందరికన్నా ముందు నేను పెండ్లి చేసుకొని వెళ్లి పోతే అమ్మ నాన్నలను, తమ్ముల్లను ఎవరు సాదాలె! నా జీతం మీద నాకు హక్కుంటదా?.

జానూ! అందరి చదువులు పెళ్లిల్లు అయినాకనైనా పెండ్లి ఎందుకు చేసుకుంట లేవు అని అన్నీ తెలిసిన నీవు అడిగితే ఎట్ల? ఫస్టు జనరేషన్ నుంచి మిడిల్ క్లాస్ ఎదగడానికి ఎన్ని త్యాగాలు చేయాల్సి వుంటుందో ? ఇంటికి పెద్ద కొడుకే గావచ్చు , బిడ్డనే కావచ్చు. త్యాగాలు చేయక తప్పదు!"

అందరు సెటిలైనాక కూడా మా అమ్మానాన్నలు నాకు పెళ్లి సంబంధాలు చూడకుండా మోసం చేస్తూ వచ్చిన సంబంధాలు ఎత్తగొట్టిన్రంటవు!

కావచ్చు. కాని అట్లా ఆల్లను బదునాం చెయ్యలేను. చేసుకోవాలంటే నాకు చేసుకో రాదా? కాని ప్రేమించేటపుడు ఒక తీరుంటరు. పెళ్లయినంక అసలు స్వరూపం బయట పడుతది. అపుడుప్రేమ , పెళ్లి అన్నీ బ్రేకప్! అని భయం. దానికన్నా ఇదే నయం!

నన్ను ఇష్ట పడ్డ వాల్లు లేరా? నాకు ప్రేమించడం రాదా! అంటే నాకు జీతం వస్తే సంతోషమే గాని వాల్లు నా బాధ్యతలు మోయరుగద! అసలు ఎందుకో నాకే చిన్నప్పట్నుంచి పెళ్లంటే ఇష్టం లేదు. అమ్మా నాన్నల మీద గావురంగ ఆడుతు పాడుతు పెరిగిన దాన్ని. ఇంటికి పెద్దదాన్ని. మా ఇంట్లో నేను ఎంత అంటే అంత! అందరు నా మాట వినాల్సిందే!!ఇంట్లో రాజకుమారిలాగ బతికిన. జరుగుతున్న పెండ్లిల్లు సంసారాలు చూస్తే కుక్కిన పేను తీరు బతుకులు ! నేనా కుటుంబ వ్యవస్థలో ఇమడలేను అనిపించింది. నాలో ఈ అభిప్రాయం ఎపుడు రూపుదిద్దుకున్నదో సరిగా గుర్తు లేదు. పెండ్లి చూపులప్పుడు ఏదో ఇరిటేషన్ గా వుండేది!ఎన్నో సంబంధాలు ఎత్త గొట్టిన.

జానూ! నీకు తెలుసు ! ఎవరూ ముందుకు రావద్దని మ్యారేజీ బ్యూరోలో రకరకాల కండిషన్సు రాసిన. . కులాల పట్టింపు లేదు. కట్నం కానుకలులేకుండా ముందుకు వచ్చే వారే సంప్రదించాలి. ఏ రోగం లేదని హెల్త్ సర్టిఫికేటు సాలరీ సర్టిఫికేటుతో జత పరుచాలె. . పెళ్లయ్యాక కూడా ఉద్యోగం చేస్తాను. జీతం నా ఇష్టం. మా అమ్మా నాన్నలకిస్తాను. . అమ్మా నాన్నలు నాతోనే వుంటారు. పిల్లలను కనను. పెళ్లి అయ్యాక వెంటనే వెసెక్టమీ చేసుకోవాలి. ఇట్లా చెడామడా రాసి పెట్టాను. నీకు గుర్తుంది కద! అయినా మీ వ్యక్తిత్వం బాగా నచ్చిందని ముందుకు వచ్చారు. నేనే రిజెక్ట్ చేసిన విషయం నీకు తెలుసు.. అట్లా పెండ్లి సంబంధాలు నేనే వదిలించుకున్న. అది అహంకారమే అనుకో . ఆత్మ గౌరవమే అనుకో! పెళ్లంటే భయమే అనుకో! నా పెళ్లి గురించి అమ్మా నాన్నలు బంధువులు గట్టిగా పట్టించుకోలేదనే కోపమే అనుకో! నీ యిష్టం వచ్చినట్టు అనుకో!

అయితే జానూ! నా సంపాదన తో పేద ఆడపిల్లలకు చేయూత నివ్వాలని నా చిన్నప్పటి కోరిక. నాకెవరైనా సాయం చేస్తే బాగుండు అనే ఆడపిల్లలకుండే సహజ స్వభావం నుండి పుట్టిన ఆశ నుండి ఈ కోరిక రూపు దిద్దుకుందనుకుంటాను.

జానూ! ఎందరో బౌద్ధులే కాదు. బౌద్ధ సన్యాసినులు కూడ ఒంటరిగానే జీవించారు. మీ వంటి కోరికలు స్వార్థాలు లేక పోతే ఎంతైనా సేవ చేయ వచ్చు. పెళ్లంటూ లేకపోతే ఎంత హాయి! ఒకసారి ఊహించు.


-మీ చిన్ననాటి స్నేహితురాలు
-నవ్య.



బి ఎస్ రాములు
సామాజిక తత్వవేత్త
8331966987

# దేశంలో చట్టసభల గౌరవం తగ్గుతోంది

అధ్యక్షతరహా ప్రజాస్వామ్యాన్ని కాదని పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని మన (జాతి నిర్మాతలు)దేశం ఎందుకు ఎంచుకుందంటే?.చర్చలు, ప్రశ్నలు, జవాబులతో కార్యనిర్వహక వర్గాన్ని చట్టసభలను జవాబుదారీ చేయాలనే సదుద్దేశం దాగి ఉంది. దీనివల్ల ప్రజా ప్రతినిధుల ద్వారా నిర్మాణాత్మక అధికారం పౌరులందరి చేతుల్లో ఉంచబడుతుంది. ఈమధ్య మన దేశంలోని పహల్గాంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రదాడులు అమాయకుల ప్రాణాలు తీసినప్పుడు పాకిస్తాన్ పై యుద్ధ సన్నద్ధత కోసం మన పాలకులు అఖిలపక్ష సమావేశం జరిపినారు. దానికి ప్రధాని గైర్హాజరు కావడం గమనార్హం. ఆ తర్వాత నాలుగు రోజుల్లో యుద్ధం మరియు ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ విషయాన్ని పరాయి పాలకులు(ట్రంప్) "ఎక్స్"లో ప్రకటించడంతో మన ప్రభుత్వం దానికి అనుగుణంగా విరమించింది. ఈ పరిణామం భారతీయుల ఆత్మగౌరవానికి, సార్వభౌమాధికారానికి భంగం కలిగించినట్లు భావిస్తున్నారు. పాక్ తో యుద్ధం చేయడానికి అఖిలపక్షం, కాల్పుల విరమణ ఏకపక్షమా! అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఉగ్రవాదం విషయంలో పాకిస్తాన్ ను అంతర్జాతీయ సమాజంలో దోషిగా నిలబెట్టడానికి అఖిలపక్ష ఎంపీలతో ప్రతినిధి బృందాలను పంపడంలో ఉన్న శ్రద్ధ, పార్లమెంటును సమావేశపరిచి యుద్ధానంతర పరిణామాలను తెలియపరచడంలో లేదా!. గతంలో 1962,1971 ఇండో–పాక్ యుద్ధ సమయాల్లో సభకు ప్రతిదీ గత ప్రభుత్వాలు వివరించిన విషయం వాస్తవం కాదా!, నేడు వెనకాడడం ఎందుకు. భారత పునర్నిర్మాణం కోసం ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్ధ పాలన కోసం ఎంతో ముందు చూపుతో దీన్ని ఎంపిక చేసుకున్నారు. అమలులో ఉదాసీనత ప్రజా ప్రభుత్వాలకు మంచిది కాదు. పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీలు ప్రతి ఏటా విరివిగా భేటీ కావాలి. రాజ్యాంగ విలువలే గీటురాళ్లుగా ప్రభుత్వాల పనితీరును అవి నిష్పాక్షికంగా సమీక్షించాలి. పాలకుల తప్పులను ఎండగడు (తూర్పారబడు)తూ ప్రజాసేవలో నాణ్యత, చిత్తశుద్ధి పెంపునకు దేశ ఆత్మగౌరవానికి, సార్వభౌమాధికారానికి భంగం వాటిల్లకుండా సూచనలు అందించాల్సి ఉంది. పార్లమెంట్, అసెంబ్లీలలో ప్రజా సమస్యలపై ఎంపీలు, ఎమ్మెల్యేలు గళమెత్తుతూ వాటి పరిష్కారానికి కృషి చేయడం వారి ప్రధాన కర్తవ్యం. కానీ చట్టసభలు మొక్కుబడి (నామమాత్రం)గా సమావేశం అవుతుంటే? ప్రజా ప్రతినిధులు తమ



బాధ్యతలను ఎలా నిర్వహించగలరు!. మన దేశంలో చట్టసభలు సమావేశం అయ్యే రోజులు నానాటికీ తగ్గిపోతున్నాయి. అంతేకాదు, ఉద్దేశపూర్వకంగా అంతరాయం కల్పించడం సంఖ్యాబలంతో చర్చలు జరపకుండానే ఏక పక్షంగా బిల్లులు ఆమోదించుకోవడం మూలంగా మన దేశ చట్టసభల గౌరవ మర్యాదలు అడుగంటి పోతున్నాయి. మనదేశంలో మొదటి లోకసభ వార్షిక సగటు పని దినాలు 135 రోజులు అయితే, 17వ లోకసభ (2019–24)కు వచ్చేసరికి అవి 55కు పడిపోయాయి. చట్టసభల భేటీ సంఖ్య తగ్గి పోవడం పై స్పీకర్ల సదస్సు (ఏఐపీఓసీ) గతంలోనే ఆందోళన చెంది, ఇవి సాలీనా ఎన్ని రోజులు సమావేశం కావాలో నిర్దేశిస్తూ రాజ్యాంగ నిబంధనలను రూపొందించాలని 1993 "ఏఐపీఓసీ" తీర్మానించింది. ఆ మేరకు 70 మంది కంటే తక్కువ సభ్యులు ఉన్న అసెంబ్లీ ఏడాదికి కనీసం 50 రోజులు కొలువుదీరాలని, మిగిలిన రాష్ట్రాల చట్టసభలు 90 రోజులు నడపాలని సంధాన సమీక్ష సంఘం (జస్టిస్ వెంకటాచలమయ్య) కమిషన్ సిఫారసు చేసింది. ఆ మేరకు రాజ్యసభ 100, లోకసభ 120 రోజులపాటు బేటీ కావాలి. కానీ ఈ సూచనలేవి అమలు కాకపోవడంతో ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలుగుతోంది. దీనితో ప్రభుత్వాలపై చట్టసభల పర్యవేక్షణతో పాటు పాలనలో పారదర్శకత అడుగంటి పోతుంది. చట్టసభల భేటీ తగ్గిపోవడంతో పాటు, అనవసర వాగ్వివాదాలతో ప్రజా సమస్యలపై చర్చించాల్సిన కాలాన్ని వృధా చేస్తున్నారు. నిశిత చర్చలు లేకుండానే మంద బలంతో చట్టాలు ఎన్నో ఆమోదించుకొని ప్రజాప్రయోజనాల్ని ,శ్రేయస్సును గాలికొదిలేసి (పార్టీ) నాయకులు అధికారానికి సాగిలపడి వ్యక్తి పూజతో విలువైన సమయాన్ని, ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారు..

### మనదేశంలోని శాసనసభల భేటీ కాలం..

పని వేళల సగటు 20 రోజులే.. 500 బిల్లులకు ఆమోదం అంటూ (పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రిసెర్చ్ సంస్థ) అధ్యయనం ఈ విషయాన్ని తెలియజేసింది. వివరాల్లోకి వెలితే.. మన దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన శాసనసభలు గత సంవత్సరం సగటున 20 రోజులు 100 గంటలు మాత్రమే పని చేశాయి. ఆ కాలంలో 17 బిల్లులను ఆమోదించాయి. వీటిలో 51శాతం బిల్లులు ప్రవేశపెట్టిన ఒక్కరోజు వ్యవధిలోనే ఆమోదం పొందాయి. ఒడిశా శాసనసభ 42 రోజులు, కేరళ శాసనసభ 37 రోజులు, పశ్చిమబెంగాల్ శాసనసభ 36 రోజులు పనిచేసి కొంత మెరుగనిపించాయి. కర్ణాటక శాసనసభ ఏడాదికి 60 రోజులు సమావేశం కావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నప్పటికీ, కేవలం 29 సీటింగ్స్ మాత్రమే జరిగాయి. అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ ఏడాదికి 90 సీటింగ్స్ జరపాలని అనుకుంటే, కేవలం 16 సమావేశాలతోనే సరిపెట్టింది. మధ్యప్రదేశ్ అసెంబ్లీ కూడా 16 రోజులే సమావేశమైంది. మణిపూర్ లో 14, జమ్ము కాశ్మీర్ 5, నాగాలాండ్ 6, సిక్కిం లో 8 రోజులపాటు శాసనసభ సమావేశాలు జరిగాయి. రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర శాసనసభలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి సమావేశం కావాల్సి ఉంటుంది. కానీ ఒకటి రెండు రోజులు స్వల్పకాలిక సిట్టింగ్లతో కలిపి 11 రాష్ట్రాల్లో ఈ నియమాన్ని పాటించారు. 2017 నుంచి ఏడాదికి సగటున 30 రోజుల కంటే తక్కువగా సమావేశాలు జరిగాయి. ఆ సమయంలో 28 సీటింగ్స్ జరిగాయి. 2020లో కోవిడ్ కాలంలో ఆ సంఖ్య 16 కు పడిపోయింది. అప్పటినుంచి సగటున ఏడాదికి సుమారు 20 రోజుల పాటే సమావేశాలు జరిగాయి. 2018లో సగటున 26 సీటింగ్స్, 2019లో 24 సీటింగ్స్, 2021లో, 22లో 21 సీటింగ్స్ చొప్పున, 2023లో 22 సీటింగ్స్ జరగగా గత సంవత్సరం ఆ సంఖ్య 20కి తగ్గిపోయింది. కొన్ని రాష్ట్రాలు శాసనసభ ద్వారా లేదా నిబంధన లు రూపొందించుకోవడం ద్వారా కనీసం వార్షిక సిట్టింగ్స్ ను నిర్దేశించుకు న్నప్పటికీ 2017 నుంచి 2024 మధ్య వాటిలో ఏ రాష్ట్రము లక్ష్యాన్ని చేరలేదని నివేదిక వేలెత్తి చూపింది. గత సంవత్సరం శాసనసభలు సగటున 100 గంటలు సమావేశం అయ్యాయి. కేరళ అత్యధికంగా 228 గంటల పాటు సమావేశం నిర్వహించగా, ఒడిస్సా 193 గంటలు, మహారాష్ట్ర, రాజ స్థాన్ 187 చొప్పున, గోవా 172, ఛత్తీస్ గడ్ 155, తెలంగాణ 149, కర్ణాట క 145 (గంటలు) తర్వాత స్థానాల్లో నిలిచాయి. బిల్లులకు సంబంధించి సగటున ప్రతి శాసనసభ 17 బిల్లులను ఆమోదించింది. గత సంవత్సరం మొత్తం మీద 500 బిల్లులు ఆమోదం పొందాయి. 49 బిల్లులతో కర్ణాటక మొదటి స్థానంలో నిలువగా, తమిళనాడు 45, హిమాచల్ ప్రదేశ్ 32, మహారాష్ట్ర 32 తర్వాత స్థానాల్లో నిలిచాయి. ఢిల్లీ శాసనసభ కేవలం ఒకే బిల్లును ఆమోదించగా, రాజస్థాన్ అసెంబ్లీ రెండు బిల్లులకు ఆమోదం తెలిపింది. ఇలా భారతదేశ స్వాతంత్ర్య అనంతరం ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్ధ పాలనలో ప్రజాప్రతినిధుల పాత్ర చట్ట సభల నిర్వహణ భేటీ తగ్గి పోతుంటే! ప్రజా సమస్యలు ఎలా పరిష్కరించబడతాయి. కీలక సందర్భా ల్లో సైతం ప్రజాభిప్రాయాలు వెల్లడి చేసుకునే అవకాశం లేకపోవడం, వ్యక్తి ఆరాధన, పార్టీల సొంత ఎజెండా కోసం ప్రజా కాలాన్ని వృధా చేస్తూ నిశిత చర్చలు లేకుండానే చట్టసభలు ముందుకెళ్లడం భావ్యమా!. ప్రజాసామ్య స్ఫూర్తికి విఘాతం కలిగించడంతో ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల నమ్మకం తగ్గుతుందని విశ్లేషకులు, నిపుణులు భావిస్తున్నారు. ప్రజాస్వామ్య బద్దంగా నిర్ధేశించుకున్న మేరకు చట్ట సభలను నిర్వహించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



మేకిరి దామోదర్
సామాజిక విశ్లేషకులు
వరంగల్ 9573666650

# నాలాల్లోని వరద సాఫీగా సాగాలి

- అధికారులను ఆదేశించిన హైడ్రా కమిషనర్

**హైదరాబాద్, మే 31 (జనంసాక్షి) :** వర్షాకాలం ముందుగానే ప్రారంభం అయ్యింది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో వరద ముంచెత్తుతోంది. నాలాల నుంచి వరద నీరు సాఫీగా సాగడంలేదు. తేలిక పాటి వర్షాలకే పరిస్థితి ఇలా ఉంటే.. కుండ పోత వర్షాలకు నానా అవస్థలు పడాల్సి ఉంటుంది. ఈ సమస్య నుంచి గట్టెక్కడానికి ఏం చేద్దాం అని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్, జీహెచ్ ఎంసీ, మున్సిపల్ శాఖలలో నాలాల విభాగానికి చెందిన ఇంజినీరింగ్ అధికారులతో హైడ్రా కార్యాలయంలో శనివారం చర్చించారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు, రహదారులు మునిగిపోకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని కమిషనర్ గుర్తు చేశారు. ఈ క్రమంలో అందరూ అప్రమత్తంగా ఉండి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

### సమస్య ఉంటే చెప్పండి..

నాలాల సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని.. ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే తమ దృష్టికి



తీసుకురావాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. నాలాల ఆక్రమణలో నివాసాలుంటే పరిష్కార మార్గాలు చూద్దాం.. ఇతర కట్టడాలుంటే తొలగించాల్సినవసరం ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో మీకేమైనా ఇబ్బందులుంటే నేరుగా సమాచారం ఇస్తే తాము చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాంతాలవారీ నాలాల సమస్యలను గుర్తించాలి.. మీరంతా స్పష్టమైన అవగాహనతో ఉంటే.. సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. చెరువుల పునరుద్ధరణతో పాటు.. నాలాల పరిరక్షణకు ప్రభుత్వం చాలా ప్రాధాన్యతనిస్తోందని.. ఆ క్రమంలోనే కబ్జాల నివారణపై హైడ్రా దృష్టి పెట్టిందన హైడ్రా కమిషనర్ చెప్పారు. నాలాలు కుంచించుకుపోవడం.. మధ్యలో ఆటంకాలు ఏర్పడినా, ఆక్రమణలకు పాల్పడినా ఆ వివరాలివ్వాలని కోరారు. ఇందుకు సంబంధించిన నివేదిక రూపొందించాలని సూచించారు.

### చెత్త పేరుకుపోకుండా..

కల్వర్టుల వద్ద చెత్త పేరుకుపోతోంది. ఆ చెత్తను తొలగించడంలో నిర్లక్ష్యమే వరద ముప్పునకు ప్రధాన కారణంగా ఉందని ఏవీ రంగనాథ్ పేర్కొన్నారు. మలక్‌పేట వద్ద మ్యాన్ హోళ్ల నుంచి వరద పోటెత్తడానికి ఇదే కారణమన్నారు. చెత్త తొలగించే పనులు సాఫీగా సాగుతున్నాయా లేదా అనేది పర్యవేక్షించాలని సూచించారు. నాలాల్లో చెత్త, నిర్మాణ వ్యర్థాలు వేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలి. సమాచారం ఇస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. హైడ్రా పోలీసు స్టేషన్‌లో వారిపై కేసులు పెట్టి విచారిస్తామన్నారు. ఈ ఏడాది నగరానికి వరద ముప్పు లేకుండా అందరూ సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు.

## మత విద్వేషాలు రెచ్చగొట్టితే కఠినమైన చర్యలు తప్పవు

- జహీరాబాద్ గ్రామీణ సిఐ జక్కుల హనుమంతు



**న్యాల్‌కల్, మే 31 (జనం సాక్షి) :** ప్రతి ఒక్కరూ వారి వారి సంప్రదాయాలను గౌరవిస్తూ పండగలు, పర్వదినాలను పురస్కరించుకుని ప్రశాంతమైన వాతావరణంలో వేడుకను జరుపుకోవాలని, మత విద్వేషాలకు రెచ్చగొడితే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కఠినమైన చర్యలు తప్పవని జహీరాబాద్ గ్రామీణ వలయాధికారి జక్కుల హనుమంతు అన్నారు. ఈ నెల 7న జరుపుకొనే బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకుని శనివారం మండలంలోని హదునూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో పీస్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, అధికార, విపక్ష పార్టీలకు చెందిన శ్రేణులు, స్వచ్ఛంద సంస్థలు, పాత నేరస్తులు, యువకులు సమావేశానికి హాజరయ్యారు. బక్రీద్ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై చెల్లా రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

- ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి



**నర్సాపూర్, మే 31 (జనంసాక్షి) :** నర్సాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి శనివారం ఎమ్మెల్యే సునితారెడ్డి హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయాలు నిర్మించి ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిత్యం పూజలు చేస్తూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె అన్నారు,ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సునితారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బారాసా మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్ , పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి, నాయకులు బాల్ రెడ్డి, తంగేడు పల్లి ఆంజనేయులు,చిరువేళ్ళ ప్రసాద్ , జ్ఞానేశ్వర్ గుప్త, విఠల్ గుప్త,ఉప్పలపు లక్ష్మీ నారాయణ, ఉప్పలపు అశోక్,జితేందర్ రెడ్డి,గౌరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రవికుమార్,సేనాధిపతి,జీవన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు సూచించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సునితారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో బారాసా మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్ , పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి, నాయకులు బాల్ రెడ్డి, తంగేడు పల్లి ఆంజనేయులు,చిరువేళ్ళ ప్రసాద్ , జ్ఞానేశ్వర్ గుప్త, విఠల్ గుప్త,ఉప్పలపు లక్ష్మీ నారాయణ, ఉప్పలపు అశోక్,జితేందర్ రెడ్డి,గౌరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రవికుమార్,సేనాధిపతి,జీవన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం తరలింపు వేగవంతం చేస్తాం

- రైతులు అదనపు డబ్బులు ఇవ్వకూడదు
- అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా జాగ్రత్త వహించాలి
- రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం
- వనపర్తి జిల్లా ఆదరణపు కలెక్టర్ జి వెంకటేశ్వర్లు

**రేవల్లి, మే 31 (జనంసాక్షి) :** వరి కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి లారీ డ్రైవర్లు లేదా యజమానులు ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు తీవ్రంగా హెచ్చరించారు. శనివారం గొల్లపల్లి వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదనపు కలెక్టర్ తల్పునూర్, సకలపల్లి, రేవల్లి, గోపాల్‌పేట్, చిర్కపల్లిలోని వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే వరిని కొనుగోలు కేంద్రాల నుండి ఎగుమతి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. "ప్రతి గింజనూ సేకరిస్తాం," అని ఆయన స్పష్టం చేశారు. త్వరలో ధాన్యం తరలించే ప్రక్రియను



వేగవంతం చేస్తామని, ఎక్కువ సంఖ్యలో లారీలను అందుబాటులోకి తీసుకువచ్చి ధాన్యం త్వరగా తరలిపోయేలా చూస్తున్నామని తెలిపారు. ధాన్యంపై తప్పకుండా టార్పాలిన్‌లు కప్పి వర్షం నుండి కాపాడుకోవాలని ఆయన రైతులకు సూచించారు. రైతులు ఎవరికీ ఎటువంటి అదనపు డబ్బులు ఇవ్వకూడదు అని ఆయన హెచ్చరించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరతో విక్రయించుకోవాలని సూచించారు. రైతుల ప్రయోజనాలను కాపాడటానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీబ్ల్యూజేఎఫ్ కృషి

- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు



**కడ్తాల్, మే 31 (జనంసాక్షి) :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై టీబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తామని జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు అన్నారు.శనివారం కడ్తాల్ పరిధిలోని మైసిగండి మైసమ్మ సన్నిధిలో ఆమనగల్ బ్లాక్ స్థాయి టిడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల నూతన కార్యవర్గాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా నరసింహా,అధ్యక్షులుగా దరువుల శంకర్, ప్రధాన కార్యదర్శిగా నరేష్,ఉపాధ్యక్షులుగా శేఖర్,హఫీజ్,లక్ష్మణ్,కోశాధికారిగా యాదగిరి, సంయుక్త కార్యదర్శులుగా సప్పిడి తిరుపతయ్య,తిరుపతయ్య గౌడ్,ప్రచార కార్యదర్శిలుగా కోరే రవి,పోతుగంటి గణేష్,సహాయ కార్యదర్శిగా శేఖర్,కార్యవర్గ సభ్యులుగా తూర్పు శ్రీను,అజీమ్ లను ఎన్నుకున్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఆనంద్,జిల్లా కార్యవర్గ సభ్యులుగా యూనుస్,వెంకటేష్,చంద్రశేఖర్ లను ప్రతిపాదిస్తున్నట్లు తీర్మానము చేశారు.జర్నలిస్టుల హక్కులు,సంక్షేమం,ఆత్మగౌరవం కోసం కృషి చేస్తానని నూతన కమిటీ అధ్యక్షుడు దరువుల శంకర్,ప్రధాన కార్యదర్శి నరేష్ అన్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీని జిల్లా కమిటీ సభ్యులు అభినందించారు.

## బూత్‌స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి

- అన్నోజి గూడ గ్రామ బూత్ కమిటీ అధ్యక్షుడిగా కాకి గౌతమ్ ఎన్నిక

**ఇబ్రహీంపట్నం, మే 31 (జనం సాక్షి) :** బూత్‌స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలని బీజేపీ పార్టీ కందుకూరు మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి పేర్కొన్నారు. శనివారం కందుకూరు మండలం అన్నోజిగూడ గూడ గ్రామంలో బీజేపీ బూత్ కమిటీ సమావేశం నిర్వహించి పూర్తిస్థాయి కమిటీనీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ ఊటు మహేందర్, మండల ఉపాధ్యక్షుడు సురసాని భూమి రెడ్డి హాజరయ్యారు. అన్నోజిగూడ గూడ బూత్ కమిటీ అధ్యక్షుడిగా కాకి గౌతమ్ ముదిరాజ్, ప్రధాన కార్యాదర్శి అంకర్ల కృష్ణ, ఉపాధ్యక్షుడు మారమోని రాజేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడి బాధ్యతలు అప్పగించిన మండల కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం మండల



అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి మాట్లాడుతూ బూత్ కమిటీల నిర్మాణం ఉంటేనే పార్టీ పూర్తి స్థాయిలో బలోపేతమవుతుందన్నారు. దేశ అభివృద్ధి మన బాధ్యత అన్నారు. సమిష్టిగా పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాబయ్య, రామ్ చందర్, ఢిల్లీ శ్రీనివాస్, పుచ్చల విష్ణు ,కృష్ణ భాను, పుచ్చల విష్ణు, ఢిల్లీ శ్రీను, మారమోని బావయ్య, ఢిల్లీ భాను, ఢిల్లీ జగదీష్, ఢిల్లీ రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సాంకేతిక వ్యవసాయ పద్ధతులను అవలంభించాలి



**చేవెళ్ల, మే 31 (జనం సాక్షి) :** రైతులు సాంకేతిక వ్యవసాయ పద్ధతులను అవలంభించాలని, ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ కృషి విజ్ఞా కేంద్రం రంగారెడ్డి జిల్లా శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీకృష్ణ, డాక్టర్ ప్రియ అన్నారు. శనివారం చేవెళ్ల మండల పరిధిలోని చన్వెల్లి, పామెన గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ పై విశృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వ్యవసాయంలో రైతులు దిగుబడి పెంచడంతోపాటు ఆదాయం పెంచడమే లక్ష్యంగా ముందుకుసాగాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఏవో శంకర్ లాల్, ఉద్యాన వనాధికారి కీర్తికృష్ణ, ఏఈవోలు రమ్య, స్వాతి, ఆయా గ్రామల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ సమస్యలపై గుడ్ మార్నింగ్ మణికొండ

**రాజేంద్రనగర్, మే 31 (జనం సాక్షి) :** బీఆర్ఎస్ గుడ్ మార్నింగ్ మణికొండ పైప్ లైన్ రోడ్డు సుందర్ గార్డెన్ పరిసర ప్రాంతాలలోని సమస్యలపై బీఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాల ఆధ్వర్యంలో కాలనీలో పర్యటించారు. ప్రజలు వారితో మమేకమే సమస్యలుగా కాలనీలో జనసాంద్రత పెరుగుతున్న మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని అన్నారు. సమస్యలు ముఖ్యంగా మరుగుదొడ్లు నిర్మించని కారణంగా మణికొండలో ప్రధాన రహదారి పైప్ లైన్ రోడ్డులో తిరిగే ప్రజలు సుందర్ గార్డెన్ ప్రక్కనున్న షిర్డీ సాయి నగర్



రోడ్డు నంబర్ 1 వీధిలో మూత్ర విసర్జన చేయడం ని అధికారులు బోర్డు పార్టీ అడ్డుకోవాలని తెలిపారు. ఇష్టానుసారంగా పెంచిన ఇంటి పన్ను పై చట్ట ప్రకారమే అమలు చేయాలని,అలాగే రహదారి భద్రత విషయంలో సరైన సాంకేతికత పద్ధతులు పాటించకుండా తమ ఇష్టానుసారంగా స్పీడ్ బ్రేకర్లు నిర్మించడం వల్ల ద్విచక్ర వాహనదారులు గర్భిణి స్త్రీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ గుట్టమీది నరేందర్, బి. ఉపేందర్నాథ్ రెడ్డి, గోరుకంటి విఠల్, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, సుమనళిని, హరి, చెరుకూరి బాలాజీ, భాను చందర్, ఆరిఫ్ మహమ్మద్, యాలాల కిరణ్, షేక్ ఆరిఫ్, రాజేంద్ర ప్రసాద్, బుద్ధోలు బాబు, శ్రీనివాస్ చారి, తిరుపతి పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి



**నాచారం, మే 31 (జనంసాక్షి) :** స్థానిక సంస్థల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్స్ కేటాయించాలని డిమాండ్ చేసిన బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎం.పి ఆర్ కృష్ణయ్య, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో సర్పంచ్ , ఎంపిటిసి, జెడ్పిటిసి, మున్సిపల్ కార్పొరేషన్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్స్ కల్పించిన తర్వాతే ఎలక్షన్లు నిర్వహించాలి. ఎస్సీ, ఎస్టీ , బీసీ , అగ్రవర్ణ పేద విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చి పూర్తి ఫీజులను ప్రభుత్వం భరించాలి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్, సాంబయ్య చారి, రమేష్ గౌడ్, సురేష్ ముదిరాజ్, రజక సంఘం వెంకటేష్, నాయి బ్రాహ్మణ సంఘం అశోక్, శేరిలింగంపల్లి మండల్ బీసీ సంఘం అధ్యక్షులు మాధవరావు, గొల్ల ప్రసాద్ యాదవ్, వేణుగోపాల్, బీసీ సంఘం నాయకులు హాజరయ్యారు.

# ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎక్కడికైనా సిద్ధం

- కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**హయత్‌నగర్, మే 31 (జనం సాక్షి) :** ఖైరతాబాద్ హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బి జల మండలి ప్రధాన కార్యాలయం ఎదుట ఎన్నో నెల నుండి జిహెచ్ఎంసి, జలమండలి మధ్య సమన్వయం లేక డ్రైనేజ్ సమస్యలు, వర్ష కాలం దృశ్య వివిధ సమస్యలపై మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కి తెలియజేయడం తో మెరుపు ధర్నాగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి జల మండలి కార్యాలయం బిజెపి కార్పొరేటర్లతో కలిసి ముట్టడించారు. ఎండి అశోక్ రెడ్డి ఐఏఎస్‌తో సమస్య లపై చర్చించిన వారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కొప్పుల నరసింహారెడ్డి మాట్లాడుతూ పేరుకే విశ్వనగరం కానీ, శివారు ప్రాంతమైన మనసురాబాద్ డివిజన్ లో కొన్ని వీధుల లో గోడలపై "సెప్టిక్ ట్యాంక్ కొరకు సంప్రదించండి" అని గోడలపై రాతలు కనిపిస్తుంటాయి, నూతన భూగర్భ డ్రైనేజ్ లైన్లను సాంక్షన్లు



ఇవ్వాలని ఎండీని కోరారు. హయత్ నగర్ శివారు ప్రాంతమైన నోటిఫైడ్ స్లమ్ములు వీరన్న గుట్టకు, ఎల్ఐసి వీకర్ సెక్షన్ కాలనీ, బృందావన్ కాలనీల లో జీరో కనెక్షన్ ఇవ్వకుండా మాన్యువల్ గా లిస్ట్ అవుట్ చేసి అక్కడ ఉండే పేదలకు విపరీతమైన బిల్లులు వసూలు చేయడం సరికాదని వెంటనే వాటిని జీరో కనెక్షన్ కింద అమలు చేయాలని, అదేవిధంగా కొత్త కనెక్షన్లకు తీసుకునే వారికి జీరో కనెక్షన్ గా అమలుపరిచి నోటిఫైడ్ స్లమ్ముల కింద తాగునీటి కనెక్షన్ ఇవ్వాలని వారు కోరారు. మా డివిజన్ లో ఉన్న పెద్ద చెరువులో కలుషిత నీరు కలవకుండా చెరువులోకి వర్షం నీరు వచ్చే విధంగా వర్ష కాలం వస్తున్న దృశ్య తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. హయత్ నగర్ బొమ్మల గుడి ప్రాంతం లో ఉన్న కొన్ని వీధుల లో తాగునీటి లైన్లు, భూగర్భ డ్రైనేజీ లైన్ లు సాంక్షన్ ఇవ్వాలని, అపార్ట్మెంట్లకు పర్మిషన్లు ఇచ్చి టాక్సు చెల్లించుకొని వారికి సరైన కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేకపోతున్నామని వారు మండిపడ్డారు. ప్రజలు రోగాల బారిన పడకుండా మ్యాన్ హోల్స్ లలో పూడికల ను వెంటనే తీయించాలని, తీసిన వాటిని రోడ్లపై ఉంచకుండా అతి తొందరగా తొలగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి బిజెపి కార్పొరేటర్లు, కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్లు, బిజెపి నాయకులు, మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

● జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, మే 31 (జనం సాక్షి) :** తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 2 జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు సంయుక్తంగా పనిచేయాల్సిందిగా సూచించారు. తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున ఉదయం -10.00 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణలో భాగంగా.. కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, , వివిధ శాఖల తరపున శకటాల్లు ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయాలని, ప్రముఖులకు, పుర ప్రముఖులకు, అతిథులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేయాలని, ప్రోటోకాల్ (నిర్వహణ నియమాలు)ను అనుసరిస్తూ ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని, జిల్లా ప్రగతిపై రూపొందించే సందేశం కాపీలను సీపీఓ, డీపీఆర్ఓ సంయుక్తంగా కలిసి తయారు చేయాలని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరం సరఫరా జరిగే విధంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా సంబంధిత శాఖల అధికారులు తగు ఏర్పాట్లను ముందస్తు జాగ్రత్తలతో నిర్వహించాలని స్పష్టం చేశారు.జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జూన్-02 ఉదయం-09.30 పతాక ఆవిష్కరణ గావించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. అగ్నిమాపక ఇంజన్‌లను సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, స్నాక్స్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని, సూచించారు. పోలీసు బందోబస్తు, గౌరవ వందనం, పోలీసు బ్యాండ్ వంటి ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అదే విధంగా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, అందులో భాగంగా రాజీవ్ యువ వికాసం పథకం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, బ్యాంకు లింకేజ్ కింద అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. వాటికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా, మండల స్థాయిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యుద్దీపాలతో అలంకరించాలని తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న మూగజీవాలను పట్టుకున్న పోలీసులు



**వెల్దండ, మే 31 (జనంసాక్షి) :** వెల్దండ మండలం కొట్ర గేటు వద్ద హైదరాబాద్ కు అక్రమంగా తరలిస్తున్న మూగజీవాలను వెల్దండ పోలీసులు పట్టుకున్నారు. వెల్దండ మండలంలోని ఓ గోశాలకు పట్టుకున్న మూగజీవాలను తరలించడం జరిగింది. మూగజీవాలను పరిశీలించిన మండల పశువైద్య అధికారి డాక్టర్ శ్యాంసుందర్ మరియు పశు వైద్య సిబ్బంది కూడా ఉన్నారు.

## జిల్లాలో నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్

● జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, మే 31 (జనం సాక్షి) :** జిల్లాలో నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (జూన్ 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందనన్నారు. కావున పోలీసుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవి విరమణ సహజం

● జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, మే 31 (జనం సాక్షి) :** ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవి విరమణ సహజమని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. ఇద్దరు ఎస్సైలు, ఇద్దరూ ఏఎస్ఐ లు ఉద్యోగ విరమణ పొందడంతో వారికి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. విఠల్ ఎస్ఐ -1983, సుదర్శన్ ఎస్ఐ - 1985, రాజేందర్ రెడ్డి ఎ.ఎస్ఐ - 1990, విలియం కెన్వెల్కర్ ఎ.ఎస్ఐ -1990లో పోలీస్ కానిస్టేబుల్స్ గా జిల్లా పోలీసు శాఖలో నియామకమై గడిచిన 42 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ లలో స్టేషన్ రైటర్స్ గా, క్రైమ్ డ్యూటి లతో పాటుగా సాధారణ విధులను నిర్వహిస్తుండేవారిని అన్నారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో సైతం సమర్థవంతంగా విధులను నిర్వహించడం జరిగిందన్నారు. వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచాలుగా పదోన్నతులు పొందుతూ.. సబ్-ఇన్స్పెక్టర్స్, అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్స్‌గా పదోన్నతులు పొందడం జరిగిందని అన్నారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మారువలేనివని కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని, రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అన్నారు. పోలీస్ శాఖ తరపున అతనికి, అతని కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ. సంజీవ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, ఆఫీస్ సూపరింటెండెంట్ అశోక్, లాలూ నాయక్ ఇన్స్పెక్టర్ ఆర్.ఐ. రామారావ్ మరియు రిటైర్డ్ అవుతున్న అధికారుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుల స్థూపం ఏర్పాటు చేయండి



**వనపర్తి బ్యూరో, మే 31 (జనంసాక్షి) :** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ అమరవీరుల స్థూపం, నేటికి లేక పోవడం భాదకరమని,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది ప్రాణ త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదని, అంతటి త్యాగం చేసిన వారిని స్మరించుకోవటము మన అందరి భాద్యతని, అలాంటి గొప్ప అమరవీరుల స్థూపము వనపర్తిలో నిర్మాణం చేసుకోవటం మన అందరికి గౌరవముగా ఉంటుందన్నారు. ఈ విషయమును,వనపర్తి ఎమ్ఎల్ఏ దృష్టికి తీసుకపోవడం జరిగిందని,పట్టణంలో స్వామి వివేకనంద ప్రక్కన గల స్థలంలో స్థూపము నిర్మాణము కొరకు స్థలం కేటాయించాలని కోరుతు కాంగ్రెస్ నాయకులు బి. పరుశురాములు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందించారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం



**రేగోడు, మే 31 (జనంసాక్షి) :** నకిలీ విత్తనాలు ఎరువులను విక్రయిస్తే షాప్ లైసెన్స్ రద్దు చేసి యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని రేగోడు మండల వ్యవసాయ అధికారి జావిద్ తెలిపారు. ఈసందర్భంగా రేగోడ్ మండల కేంద్రంలోని పలు విత్తనాలు, ఎరువులు,పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి జావిద్ మాట్లాడుతూ అనుమతి లేని విత్తనాలు, ప్రభుత్వ నిషేధిత రసాయన మందుల అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. దుకాణాల్లో విత్తన ప్యాకెట్లు, ఎరువుల నిల్వలు, స్టాక్ నిల్వలను ప్రభుత్వ ఆమోదిత విత్తనాలను అమ్మాలని, రైతులకు పూర్తి వివరాలతో కూడిన రశీదు ఇవ్వాలని సూచించారు.గడువు ముగిసిన ఎరువులు,పురుగు మందులు విక్రయించవద్దన్నారు. దుకాణం ఎదుట స్టాక్, ధరలు, విత్తనాల వివరాలను తెలిపే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.అలాగే అమ్మకాలు వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలని,నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని తెలిపారు.

## ప్రజల ఆరోగ్య రక్షణే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

● జిల్లా పర్యాటక అధికారి నరసింహ



**వీపనగండ్ల, జూన్ 1 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో జిల్లా పర్యాటక అధికారి నరసింహ, మాజీ వైస్ ఎంపీపీ రఘునాథ్ రెడ్డి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల రక్షణకు ప్రథమ ప్రాధాన్యత కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని ప్రజల రక్షణే ద్యేయంగా పనిచేస్తుందని అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రిలో పేద,మధ్యతరగతి ప్రజలు వైద్య చికిత్స చేయించుకోవడానికి ఆర్థిక భారం పడకుండా ముఖ్యమంత్రి సహాయనిధి చాలా ఉపయోగకరమని అన్నారు. గురక జగన్ 17500 /- బీజ్జా వెంకటేష్ 24000/- కోట్ల సాయి రాముడు 60000/- రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



**నాగల్గిద్ద, మే 31 (జనం సాక్షి) :** నాగల్‌గిద్ద మండల పరిధిలోని కారస్ గుత్తి గ్రామం లోని ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రి వైద్య సిబ్బందితో మాట్లాడుతూ కరస్ గుత్తి గ్రామం చుట్టూ పక్కల చాలా తండాలు ఉన్నాయి.ఇక్కడున్నటువంటి ప్రజలు ఆసుపత్రికి వస్తారని వారికి సరైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అందరూ తప్పకుండా వారి వారి డ్యూటీ సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని అన్నారు. అనంతరం ఆసుపత్రి యొక్క రిజిస్టర్ ను పరిశీలించారు. ఎమ్మెల్యేతో పాటు నాయకులు గంగా రెడ్డి, సచిన్ పాటిల్,నారాయణ జాదవ,అంజి రెడ్డి పిఏసియస్ వైస్ చైర్మన్, రహీం,పండరి ఉన్నారు.

## అలుగు వర్షిణిని సస్పెండ్ చేయాలి



**గద్వాల్ రూరల్, మే 31 (జనంసాక్షి) :** గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు తమ పని తాము చెయ్యాలని వారితో టాయిలెట్స్ క్లీన్ చేయిస్తూ పాఠశాల విద్యార్థులచే అన్ని రకాల పనులు చేయిస్తూ వారిని శారీరకంగా మానసికంగా హింసిస్తున్న గురుకుల కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చెయ్యాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చదువుకునే విద్యార్థుల జీవితాలతో ఆడుకునే మనస్తత్వం ఉన్న ఇలాంటి అధికారిని వెంటనే సస్పెండ్ చెయ్యాలని చదువుకునే పిల్లలతో పని చేయించడం అంటే వాళ్ళ ఏకాగ్రతను దెబ్బతీయడమే అని వారిని చదువుకు దూరంగా ఉంచే ఉద్దేశ్యంతో అలుగు వర్షిణి వ్యవహార శైలి ఉందని విద్యార్థులకు చదువు మాత్రమే ముఖ్యం అని చదువుకోరకే వాళ్ళు స్కూల్ వస్తారే తప్ప పనులు చేయడానికి కాదని అలుగు వర్షిణి గుర్తించాలనీ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ దగ్గర జరిగిన ప్రెస్‌మీట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆమెను వెంటనే సస్పెండ్ చెయ్యాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.

## అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు



**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 31 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని వైదిక ఉన్నత పాఠశాల, సమ్మర్ కోచింగ్ సెంటర్ లో శనివారం విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయినా గుడ్ టచ్ బ్యాడ్ టచ్,ర్యాగింగ్,ఈవ్ టీజింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ...సమ్మర్ కోచింగ్ కు వచ్చి పోయే సమయంలో ఎవరైనా అపరిచితులు అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని కోరారు. అలాగే ఇంటి నుండి పాఠశాలకు వచ్చి పోయే సమయంలో కొత్త వ్యక్తులను నమ్మరాదని అపరిచిత వ్యక్తుల పట్ల దూరంగా, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. స్కూల్లో, కాలనీలలో, బస్టాండ్ లో ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే నారాయణపేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుంది. కావున అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యానాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు క్రీడలు ఆడాలని, క్రీడల వల్ల ఆరోగ్యంగా ఉండడంతో పాటు చురుకుదనం,లీడర్ షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు.ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, జ్యోతి, కవిత, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిజం ఒక పవిత్రమైన వృత్తి

● టీజేఎఫ్ రజతోత్సవ సంబరాలో నారాయణపేట ఆర్డీఓ రామచందర్ నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 31 (జనం సాక్షి) :** జర్నలిజం ఒక పవిత్రమైన వృత్తి అని,సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని నారాయణ పేట ఆర్డీఓ రాంచందర్ నాయక్ అన్నారు.తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25 వసంతాల వేడుకల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 ఆధ్వర్యంలో నిర్వహించిన సిల్వర్ జూబ్లీ సంబరాలలో ఆర్డీఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యంగా నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి జర్నలిస్టులతో కలిసి ఆర్డీఓ రామచందర్ నాయక్ పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు.ఆ తర్వాత ఆ యూనియన్ జర్నలిస్ట్ లతో కలిసి కేక్ కట్ చేశారు.బాణసంచా పేలుస్తూ జర్నలిస్టుల సంబరాలు చేసుకున్నారు. తెలంగాణ జర్నలిస్టుల ఫోరం కన్వీనర్ అల్లం నారాయణ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ జర్నలిస్టుల నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు.

### తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు తరలిన జర్నలిస్టులు

తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలకపాత్ర పోషించిన టీజేఎఫ్ 25 వసంతాల సంబరాలు జరుపూకునేందుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 జాతీయ కార్యవర్గ సభ్యులు వారధి నవీన్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కలాల్ ఆనంద్ కుమార్ గౌడ్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు అవుటి రాజశేఖర్, నారాయణ పేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డిల నేతృత్వంలో ప్రత్యేక వాహనాలు ఛలో జల విహార్... ఛలో హైదరాబాద్ అంటూ బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దశాబ్దాల పాటు దగా పడ్డ తెలంగాణ ప్రజల విముక్తి కోసం మలిదశ ఉద్యమంలో టిజెఫ్ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ప్రెస్ అకాడమీ తొలి చైర్మన్ అల్లం నారాయణ సార్ నేతృత్వంలో జర్నలిస్టులను చైతన్య పరచడంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం కీలక పాత్ర పోషించిందన్నారు.ఇది కలం కవాతు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు అనే నినాదాన్ని మరోసారి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు నాయకులు శ్రీనివాస్, రమేష్ గౌడ్, అంబదాస్, వెంకట్రాములు, రఫీ, శ్రీధర్, మధుసూదన్, కృష్ణ, వెంకటేష్, హర్షద్, రహీమ్, రహమతుల్ల, మహమ్మద్ హుస్సేన్ పాషా, జహీర్ సోఫీ, హజార్, నవాజ్, ఫోటో గ్రాఫర్ తాహిర్ లు తరలివెళ్లారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు

- భూ భారతి చట్టం రైతులకు ఎంతో ప్రయోజనకరం
- నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు
- తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం
- రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)



**మంచిర్యాల ప్రతినిధి మే 31 (జనంసాక్షి) :** ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హత గల ప్రతి ఒక్కరికి అందేలా అధికార యంత్రాంగం సమష్టిగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, రాజర్షి షా, అభిలాష అభినవ్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, శాసనమండలి సభ్యులు మల్క కొమురయ్య, దండే విఠల్, మంచిర్యాల, బెల్లంపల్లి, ముథోల్ నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, రామారావు పటేల్, జి.సి.సి. చైర్మన్ కొట్నాక తిరుపతి లతో కలిసి ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు, రెవెన్యూ, వ్యవసాయ, గృహ నిర్మాణ శాఖల అధికారులతో భూభారతి, ఇందిరమ్మ ఇండ్లు, యాసంగి వరి ధాన్యం సేకరణ, ఖరీఫ్ సాగు సన్నద్ధం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్ చార్జ్ మంత్రి సీతక్క మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. యాసంగి వరి ధాన్యం సేకరణ కొరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి ధాన్యం సేకరించడం జరుగుతుందని, ధాన్యం సేకరణ ప్రక్రియ చివరి దశకు చేరుతుందని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం-2025లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 4 జిల్లాలో 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక చేసి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత సమస్యలను జూన్ 2వ తేదీలోగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. 2వ విడతలో జిల్లాకు ఒక మండలం చొప్పున ఎంపిక చేసి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. జూన్ 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ధరణి స్థానంలో తీసుకువచ్చిన భూ భారతి చట్టం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. రైతులు తమ భూములను స్వేచ్ఛగా సాగు చేసుకునేలా ఎలాంటి వివాదాలు లేకుండా భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరిగిందని తెలిపారు, అత్యంత పేదవారికి జాబితాలో చోటు కల్పించడం జరుగుతుందని, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పి.వి.టి.జి.లు, ఇతర ఆదివాసీలకు 5 వేల ఇందిరమ్మ ఇండ్లు ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.... ఏప్రిల్ 14వ తేదీన ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025లో భాగంగా పైలెట్ మండలంగా జిల్లాలోని భీమారం మండలం ఎంపిక చేయడం జరిగిందని, ఈ క్రమంలో భీమారం మండలంలోని 12 గ్రామపంచాయతీలలో 28 మంది సిబ్బందితో 4 బృందాలను నియమించి భూసమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఒక ప్రత్యేక సర్వే బృందంతో రెవెన్యూ, అటవీ శాఖల మధ్య నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 2 వేల 148 దరఖాస్తులు రాగా 1 వేయి 10 సాదాబైనమాపై అందాయని, న్యాయస్థానంలో కేసులు కొనసాగుతున్నందున తీర్పు అనంతరం పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. మిగిలిన 1 వేయి 138 దరఖాస్తులలో 741 ఇప్పటి వరకు పరిష్కరించడం జరిగిందని, మిగిలిన వాటిని జూన్ 5వ తేదీ లోగా పరిష్కరిస్తామని తెలిపారు. మిగిలిన మండలాలలో జూన్ 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు మండలానికి 2 బృందాల చొప్పున ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో 2 వేల ఇండ్లు మంజూరు కాగా 991 ఇండ్లు గ్రౌండ్ ప్రక్రియ పూర్తయ్యాయని, నిర్మాణ దశను బట్టి బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని కిశోర బాలికల కొరకు ఇందిరమ్మ అమృతం పథకం క్రింద పల్లీలు, చిరుధాన్యాలతో తయారుచేసిన చిక్కీల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, పంచాయతీరాజ్, గృహనిర్మాణ, పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖల అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి వేళల్లో రోడ్లపై మూగజీవాల సంచారం

- ఆదమరిస్తే అంతే సంగతులు



**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి):** పట్టణ రోడ్లపై దిన దినం మూగజీవాల సంచారం ఎక్కువైపోతోంది. పశువుల యజమానులు రోడ్లపై వాటిని నిర్లక్ష్యంగా వదిలి వేస్తుండడం కారణంగా అవి నడిరోడ్డుపై గుంపులు గుంపులుగా ఏర్పడి గంటల పాటు అక్కడే ఉంటుండడంతో రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. వీటి కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందోనని ప్రజలు భయపడిపోతున్నారు జిల్లా కేంద్రంలో ప్రతీ నిత్యం వేల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు వస్తూ పోతుంటాయి. వాహనాలు వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా మూగ జీవాలు పరుగున వస్తుండడంతో ఆ సమయంలో పలు ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. కొన్ని సంవత్సరాల నుంచి మూగ జీవాలు ఇలా రోడ్లపై తిష్ట వేసి ఉంటున్నప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడం గమనార్హం. పట్టణంలోని అన్ని ప్రధాన చౌరస్తాలలో పశువులు పెద్ద సంఖ్యలో గుంపులు గుంపులుగా దర్శనం ఇస్తున్నాయి. ఇలా ప్రతీ రోజూ రోడ్లపై వాహనాలకు అడ్డు వస్తుండడంతో ప్రజలు భయపడిపోతున్నారు. ముఖ్యంగా పలు కాలనీలలో రాత్రి వేళల్లో పశువులు రోడ్లపై వాహన దారులకు తరుచూ అడ్డుగా వస్తున్నాయి.

## మునీర్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**బెల్లంపల్లి, మే 25 (జనంసాక్షి) :** ఇటీవల అనారోగ్యంతో మరణించిన సీనియర్ జర్నలిస్ట్ మునీర్ కుటుంబాన్ని శనివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పరామర్శించారు. మునీర్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మునీర్ బొగ్గు గని కార్మిక వర్గానికి, రైతాంగానికి, పత్రికా రంగానికి, అన్ని వర్గాల ప్రజలకు ఎనలేని సేవ చేశారని అన్నారు. విద్యార్థి దశ నుండే ఉద్యమాల వైపు ఆకర్షించబడి యువతను, విద్యార్థులను కూడగట్టి మందమర్రి పట్టణంలో, సమీప గ్రామాలలో వారి హక్కుల కోసం, పరిరక్షణ కోసం అలుపెరగని ఉద్యమాలు చేశారని అన్నారు. ఆనాటి భూస్వాములపై తిరుగుబాటు జెండా ఎగురవేశారని, జైలు జీవితాన్ని గడిపారని, పలు నిర్బంధాలను, అక్రమ కేసులను ఎదుర్కొన్నారని వివరించారు. ప్రముఖ కార్మిక నాయకుడు బిటి అబ్రహం శిష్యరికంలో రాష్ట్రంలోనే సంచలనాలు రేకెత్తించే ఎన్నో పోరాటాలకు పురుడు పోసారని, ఆనాటి తరానికి మునీర్ అంటే ఎనలేని అభిమానమని, ఆయన స్ఫూర్తితోనే ఎంతోమంది ప్రజలు, కార్మికులు ఉద్యమ బాట నడిచారని అన్నారు. మునీర్ మరణంతో ఒక శకం అంతరించిందని, ఒక ధ్రువతార రాలిపోయిందని అన్నారు. నేటి తరానికి ప్రముఖ జర్నలిస్టుగా మాత్రమే మునీర్ తెలుసని, మునీర్ చేసిన సేవకు కొలమానం లేదని, ఆయన నిబద్ధత, నిజాయితీ, ఆశయాలు ఉన్నతమైనవని, ఆయన జీవితం తెరిచిన పుస్తకం అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, సింగరేణి జేఏసీ కన్వీనర్ గా పనిచేశారని, తెలంగాణ సాధనలో ఆయన పాత్ర అమోఘమైనదని అన్నారు.

## జూన్ 6 నుంచి బడిబాట

- షెడ్యూల్ విడుదల చేసిన విద్యాశాఖ

**ములుగు ప్రతినిధి, మే 31(జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతం పెంచేందుకు జూన్ 6వ తేదీ నుంచి బడిబాట కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు తెలంగాణ విద్యాశాఖ బడిబట్ట షెడ్యూల్ ను ఇటీవల విడుదల చేసింది. జూన్ 6వ తేదీన గ్రామసభ నిర్వహణ 7వ తేదీన బడి పిల్లల గుర్తింపు ఎనిమిదో తేదీ నుండి 10 వరకు కరపత్రాలతో ఇంటింట ప్రచారం అంగన్వాడి కేంద్రాల సందర్శన, డ్రాప్ అవుట్ పిల్లలకు గుర్తింపు, ప్రత్యేక అవసరాలు పిల్లలకు గుర్తింపు భవిత కేంద్రాల్లో చేర్పించడం, జూన్ 11వ తేదీన 6 నుండి 10 వరకు నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్ష, 12వ తేదీన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు ప్రజాప్రతినిధులతో ప్రారంభం, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాంలు అందించడం, 13వ తేదీన సామూహిక అక్షరాభ్యాసం బాలల సభ, 16వ తేదీన ఎఫ్ఎల్ఎన్ మరియు లిప్ దినోత్సవం నిర్వహణ, 17వ తేదీన విలీన విద్య, బాలిక విద్య దినోత్సవం నిర్వహణ, 18వ తేదీన క్లాస్ రూమ్ లో డిజిటల్ ఎడ్యుకేషన్, ప్లాంటేషన్, 19వ తేదీన బడిబాట ముగింపు సందర్భంగా క్రీడా పోటీల నిర్వహణ చేయనున్నారు.

## సర్వేయర్ల శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సింగరేణి జీవిటిసిలో లైసెన్స్ సర్వేయర్లకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని శనివారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొంటున్న అభ్యర్థులకు ట్రైనింగ్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమంలో నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అభ్యర్థుల భవిష్యత్తు అభివృద్ధికి, వారి సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ ఎంతో ఉపయోగపడతుందని తెలిపారు. జిల్లాలో లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ కోసం మొత్తం 162 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, మొదటి విడతలో 87 మంది అభ్యర్థుల జాబితాను కమిషనర్ కార్యాలయం నుండి ఎంపిక చేశారని తెలిపారు. ఎంపిక చేసిన అభ్యర్థులకు ఈ నెల 26 నుంచి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే రోజున అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్, శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కమిషనర్ కార్యాలయం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం థియరీ తరగతులు సజావుగా సాగుతున్నాయని పేర్కొన్నారు. సోమవారం నుండి క్షేత్ర స్థాయిలో సర్వే శిక్షణ ప్రారంభం కానుందని తెలిపారు. మొత్తం శిక్షణా కాలం 50 పని దినాలు ఉంటుందని స్పష్టం చేశారు. జులై 28, 29 తేదీలలో ఫీల్డ్, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించబడతాయన్నారు.



## కలెక్టర్ ఆదేశాలతో నకిలీ విత్తనాల కట్టడికి అధికారుల తనిఖీలు

**నిర్మల్ రూరల్, మే 31 (జనం సాక్షి) :** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలతో,నకిలీ విత్తనాల కట్టడిలో భాగంగా అన్ని ఫర్టిలైజర్ దుకాణాలలో శనివారం నుండి జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ,పోలీసు, రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు విస్తృత సోదాలు నిర్వహిస్తున్నాయి.అన్ని మండలాలలో విత్తన దుకాణాలను తనిఖీలు చేస్తూ నకిలీ విత్తనాలను అమ్మవద్దని దుకాణుల యజమానులను ఆదేశిస్తున్నారు. నకిలీ విత్తనాలను అమ్మే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**నిర్మల్ రూరల్, మే31 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా సొన్ మండలం కడ్తాల్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం బీజేఎల్పీనేత,ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు.వర్షాలతో తడిసిన ధాన్యంను సైతం ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. కల్లాల్లో ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.ఎమ్మెల్యే వెంట బిజెపి మండల నాయకులు నాయకులు,మార గంగారెడ్డి,హరీష్ రెడ్డి, నర్సయ్య,సవీన్,గంగాధర్, తదితరులు ఉన్నారు

## విత్తన విక్రయ కేంద్రాలను తనిఖీ చేసిన ప్రత్యేక బృందం



**వరంగల్ ప్రతి నిధి, మే 31 (జనం సాక్షి):** ఖరీఫ్ సీజన్లో అన్నదా తలు నకిలీ విత్తనాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు చేపట్ట డానికి శనివారం విత్తన దుకాణాలపై విత్తన తనిఖీ బృందాలు నర్సంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీని నిర్వహించారు. జిల్లాలోని దుగ్గొండి మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్ పరమేశ్వర, శ్రీ శివ, వెంకటేశ్వర విత్తన విక్రయ కేంద్రాలను పరిశీలించి స్టాక్ రిష్ట లను తనిఖీ నిర్వహించినట్లు వ్యవసాయ అధికారులు వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేకతనిఖీల్లో భాగంగా మండల కేంద్రంలో దుగ్గొండి వ్యవసాయ అధికారిని మాధవి నర్సంపేట ఏడిఏ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రషీద్ బుక్కులను అనుమతి పత్రాలను పరిశీలించి నకిలీ విత్తనాలు అరికట్టేలా చర్యలు చేపట్టారు. ఏ విక్రయధారైనా నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు. ఈ సీజన్లో అన్నదాతలు అందరూ విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో రసీదు పొందాలని మార్కెట్లో అమ్మే ఎంఆర్పి ధరలను పరిశీలించి కొనుగోలు చేయాలని రైతులకు వ్యవసాధికారులు సూచించారు.

## 44 కేజీల నకిలీ పత్తి విత్తనాలు 50 వేల నగదు స్వాధీనం

- విత్తనాలను ఆటోలో తరలిస్తూ ఉండగా పట్టుబడ్డ ముగ్గురు వ్యక్తులు



**భీమిని మే 31 (జనంసాక్షి) :** భీమిని మండలం రాంపూర్ ఎక్స్ రోడ్ వద్ద పోలీసులకు అందిన నమ్మ దగ్గ సమాచారం మేరకు వాహన తనిఖీలను చేపట్టగా రెబ్బెన మండలం తక్కల్లపల్లి నుండి ఆటోలో పత్తి విత్తనాలను వేసుకొని ఆటో డ్రైవర్ సూర్యకాంత్ రెబ్బెనకు మండలం నంబాల గ్రామానికి చెందిన రవి అనే వ్యక్తికి 10 కిలోల పత్తి విత్తనాలను అలాగే వెంకటాపురం గ్రామానికి చెందిన కోట శ్రీనివాస్ కు 18 కిలోల పత్తి విత్తనాలను అందించి 50 వేల రూపాయల నగదు తీసుకొని వస్తుండగా పట్టుబడ్డారని, ఆటోతోపాటు వీరిని అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించి విచారణ చేయగా జరిగిన విషయం ఈ విషయాన్ని తాండూర్ సీఐ కుమారస్వామికి సమాచారం ఇవ్వడం జరిగిందని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు సిఐ ఆధ్వర్యంలో స్టేషన్లు లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పత్తి విత్తనాలు పట్టుబడ్డ విషయాన్ని విషయాన్ని తెలిపారు అనంతరం సిఐ మాట్లాడుతూ రెబ్బెన మండలం నారాయణపూర్ లో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సుబ్బారావు అనే వ్యక్తి నకిలీ విత్తనాల దందాను నడుతున్నాడని ఆటో డ్రైవర్ అయిన సూర్యకాంత్ తో పరిచయం ఏర్పడిందని ఈ పరిచయంలో భాగంగా శనివారం విత్తనాలను ఆటోలో వేసుకుని వ పలు గ్రామాలో అందించడానికి ఆటోలో తరలిస్తున్న సమయంలో ఎస్ఐ విజయ్ కుమార్ కి పట్టుబడం జరిగిందని ఆటోలో 44 కిలోల పత్తి విత్తనాలు 154000 విలువ గలవి వీటితోపాటు వస్తూ వస్తూ విత్తనాలను అమ్మగా వచ్చిన 50వేల రూపాయల నగదును నిందితుల నుండి స్వాధీనం వారి నుండి స్వాధీనం చేసుకోవడం జరిగిందని విత్తనాలు పట్టుబడ్డ విషయాన్ని వ్యవసాయ అధికారిని యమునా దుర్గ కు సమాచారం అందించి వ్యవసాయ అధికారిని ముందర పంచనామా నిర్వహించి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిందని సి ఐ తెలిపారు విత్తన దందాకు కారకుడైన సుబ్బారావును ఏ1గా, ఏ2గా ఆటో డ్రైవర్ సూర్యకాంత్, ఏ3గా నంబాలకు చెందిన రవి ఏ4గా వెంకటాపూర్ కు చెందిన కోట శ్రీనివాస్ లపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లు సీఐ కుమారస్వామి తెలిపారు. విత్తన దందా చేస్తున్న సుబ్బారావు గతంలో కూడా నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతూ పట్టుకోవడం జరిగిందని. గతంలో కేసులు కూడా నమోదు అయ్యాయని ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఈ దందాలు మానుకోవాలని పలుమార్లు చెప్పిన ఇదే దంద లు సాగిస్తున్నాడని అతనిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు విలేకరుల సమావేశంలో వ్యవసాయ అధికారిని యమునా దుర్గ ఎస్ బి పోలీస్ రామా గౌడ్ వినోద్ కుమార్ పోలీస్ లు సిబ్బంది పాల్గొన్నారు

# ఫలించని మంతనాలు



**దస్తురాబాద్, మే 31 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని రాంపూర్, దస్తూరాబాద్ గ్రామాల మధ్యలో జరుగుతున్నా వివాదాల నేపథ్యం లో శనివారం జిల్లా అధికారులు వచ్చి మంథనాలు చేపట్టిన మంథనాలు ఫలించలేదని జిల్లా మత్స్యకారుల అధ్యక్షులు తెలిపారు. అధ్యక్షుడు మాట్లాడుతూ ఇటీవల రెండు గ్రామాల మధ్యలో జరుగుతున్నా వివాదం నేపథ్యం లో రెండు గ్రామాల పెద్దమనుషులను పిలిపించి, ఇరువర్గాల సమస్యలు విని ఇద్దరికీ న్యాయం చేయాలని ఉద్దేశ్యంతో ఇక్కడికి రావడం జరిగిందని తెలిపారు. రాంపూర్ గ్రామ మత్స్యకారులు చెప్పిన ప్రకారం వారికి చింతమడుగు తప్ప వేరే కుంటలు, చెరువులు లేవని వారి మాటగా తెలిపారు. దస్తూరాబాద్ గ్రామ మత్స్యకారుల తెలిపిన వివరాల ప్రకారం వీరికి 6 చెరువులు ఉన్నా, వీరికి ఉపాధి తక్కువగా దొరుకుతుందని వివరణ ఇచ్చారని తెలిపారు. రెండు గ్రామాల పెద్దమనుషులు చెప్పిన విషయాన్ని గ్రహించి, అధ్యక్షుడు ఇరువురుకి సమాదానంగా తుది నిర్ణయం వచ్చే వరకు రెండు గ్రామాల మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా ఉండాలని నిర్ణయించినట్లు తెలిపారు.

# అధికారులను సన్మానించిన మంత్రి, ఎమ్మెల్యే..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అధికారులను రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దిద్దుళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. శనివారం జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన జరిగిన సరస్వతి పుష్కరాలు డే ఆఫ్ థాంక్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పుష్కరాలు ఘనంగా నిర్వహించాలన్న ముఖ్యమంత్రి అలోచన మేరకు జిల్లా యంత్రాంగం 12 రోజులు 24 గంటలు పని చేసి విజయవంతం చేశారన్నారు. పుష్కరాలను నిర్వహించేందుకు ప్రభుత్వం రూ.40 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. శాసనమండలి ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో పనులు చేయడానికి ఆటంకం ఏర్పడిందని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ మార్గ నిర్దేశంతో 33 శాఖలకు చెందిన అటెండర్ నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారి వరకూ ప్రతి ఒక్కరూ మూడు నెలలు చాలా కష్టపడ్డారని, పుష్కరాలను విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారని, వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రమాదంలో మరణించిన కుమ్మరిపల్లి కుటుంబానికి లక్ష రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. అలాగే వడదెబ్బకు గురై మరణించిన పారిశుద్ధ్య కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

**మీడియాపై అక్కసు వెళ్లగక్కిన మంత్రి..**

జిల్లా అధికారులను సన్మానించే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు మీడియాపై తన అక్కసును వెళ్లగక్కారు. మీడియా బాగా ప్రచారం చేసిందని చెబుతూనే, కొన్ని మీడియాలు కావాలనే దుష్ప్రచారం చేశాయని, చిన్న చిన్న సమస్యలను భూతద్దంలో పెట్టి చూపించారని చురకలు అంటించారు. కొందరు సరస్వతి పుష్కరాలు విజయవంతం కాకుండా చేయాలని కుట్రలు పన్నారని, వాటిని ఏ మాత్రం పట్టించుకోలేదని వ్యంగాస్త్రాలు సంధించారు.

**అధికారుల విశేష కృషి: ఎమ్మెల్యే..**

జిల్లా అధికార యంత్రాంగ ఆశాంతం కష్టపడి పనిచేసి సరస్వతి పుష్కరాలను విజయవంతం చేశారని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. అధికారుల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలను బ్రహ్మాండంగా నిర్వహించిన యంత్రాంగం కృషి మరువలేనిదన్నారు. కాళేశ్వరం చిన్న గ్రామమైనప్పటికీ 30 లక్షలు కంటే ఎక్కువ మంది భక్తులు వచ్చారని, అయినా ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఆర్టీసీ వరంగల్ ఆర్ ఎం విజయభాను, ఆర్డిఓ రవి, ఎఎస్పి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి అందాలి

- రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ
- రాష్ట్రంలో ఎక్కడ ఎరువుల కొరత లేదు
- ప్రజల జీవన విధానం లో మార్పు ప్రభుత్వం లక్ష్యం
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- సమీక్షా సమావేశంలో మంత్రులు దామోదర్, కొండ సురేఖ




**సంగారెడ్డి ప్రతినిధి, మే 31( జనం సాక్షి) :** అర్హులైన ప్రతి పేద వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక,ఇందిరమ్మ ఇల్లు, భూభారతి, తదితర అంశాలపై , వైద్య,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీలు, అంజిరెడ్డి,ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ,మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, తెలంగాణా ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫాహిం లతో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా మంత్రి కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహలకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పుష్ప గుచ్చంతో స్వాగతం పలికారు. మంత్రులు ఉమ్మడి జిల్లాలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ధాన్యం సేకరణ, వ్యవసాయం, ఇందిరమ్మ ఇండ్లు,భూ భారతి చట్టం పై జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి అటవీ, పర్యావరణ,పర్యాటక దేవాదాయ ,ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రజా సంక్షేమ పథకాలు అందాలన్నారు. తెలంగాణా రాష్టం దేశంలోనే ధాన్యం పండించడంలో మొదటిస్థానంలో ఉందన్నారు. రికార్డ్ స్థాయిలో ధాన్యం పండిస్తున్నామన్నారు.ధాన్యం పండించడమే కాకుండా ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతులందరూ సంతోషంగా ఉన్నారన్నారు. సన్నాలకు బోనస్ తో రైతులు పంటలు పండించడానికి మరింత ముందుకు వస్తున్నారు అన్నారు. కలెక్టర్ లే వెళ్లి నేరుగా రైతులను కలుస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల 5 లక్షలు రూపాయలు చెల్లిస్తున్నామని, నియోజకవర్గానికి 3,500 ఇండ్లు అదనంగా 20% శాతం ఇండ్లు ఉందని కూడా అందిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయనికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ధరణితో లో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు. రైతులకు ఎలాంటి ఎరువుల, విత్తనాల కొరత లేదని పూర్తి స్థాయి లో స్టాక్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉమ్మడి జిల్లాలో 95 శాతం ధాన్యం సేకరణ పూర్తి అయిందన్నారు. అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కూడా కొంటాం అని రైతు కళ్ళం లో ఉన్న చివరి గింజ వరకూ సేకరిస్తాం అన్నారు. సమాజంలో ప్రజల జీవన విధానంలో మార్పు ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అరులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయాలని,ప్రజా ప్రభుత్వం లో నూతన భూ భారతి చట్టం తీసుకొని రావడంతో రైతులు ,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ధాన్యం సేకరణ పై ఏప్రిల్ మాసం నుండి ప్రత్యేక కార్యాచరణను రెవెన్యూ సిబ్బందితో అమలు చేస్తున్న మన్నారు.సంగారెడ్డి జిల్లాలో 218 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్ర ఏర్పాటు చేశామని, ఈ 218 ధాన్యం సేకరణ కేంద్రాల్లో ఇప్పటికే 127 కేంద్రాల్లో దాన్యం సేకరణ పూర్తయిన తెలిపారు. ఇప్పటివరకు 250 కోట్ల రూపాయలు రైతులు అకౌంట్లో జమ చేశామన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక చట్టం భూభారతి కొండాపూర్ మండలంలో పూర్తిస్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించామని ఇప్పటివరకు 1718 దరఖాస్తులు వచ్చాయని వాటిని త్వరిత గతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఈ రబీ సీజన్లో 2.90.414 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటి వరకు కొనుగోలు చేసినట్లు గతంలో కంటే ఈ సీజన్లో సుమారు 29,000 వేల మెట్రిక్ టన్నుల అదనంగా ధాన్యం కొనుగోలు. చేసామన్నారు. జిల్లాలో నకిలీ విత్తనాలు అరికట్టేందుకు అగ్రికల్చర్, పోలీస్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో టాస్క్ ఫోర్స్ బృందాల ద్వారా విత్తన షాపులను తనిఖీ చేయడం జరిగిందన్నారు నకిలీ విత్తనాల నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ రబీ సీజన్ లో జిల్లాలో 3 లక్షల మేట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం కాగా, 419 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 03 లక్షల 47 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు.700 కోట్లు రైతులకు చెల్లించినట్లు తెలిపారు ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం వరి, పత్తి సాగు చేయనున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు ఇబ్బందులు లేకుండా సరిపోను ఉన్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సిద్దిపేట జిల్లాకు మంజూరైన వాటికి ప్రొసీడింగ్స్ అందిస్తున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన అదేవిధంగా భూభారతి కింద జిల్లాలో ఎంపికైన మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి విచారణ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు ,ఆర్డీవోలు, పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో విరబూసిన 'మే' పుష్పం



**చింతలపాలెం, మే 31 (జనంసాక్షి) :** ప్రతీ ఏటా మే నెలలో ప్రకృతి ప్రియులను అలరించే మే పుష్పం చింతలపాలెం మండల కేంద్రంలో వికసించింది.ఏడాదిలో ఒక్కసారే వికసించే ఈ పుష్పం పకృతి ప్రియులను ఆకట్టుకుంటుంది.మే నెల రాగానే ఈ పుష్పం కోసం అనేక మంది ప్రకృతిని ఆస్వాదించే వారు ఆసక్తిగా ఎదురు చూస్తారు.ఫుట్ బాల్ లిల్లీ లేదా బ్లడ్ లిల్లీ అనే ఈ అరుదైన జాతి పువ్వును భారతదేశంలో మే పుష్పం అని పిలుస్తారు.ఎండలు విపరీతంగా ఉన్నప్పుడు అంటే ఏప్రిల్,మే నెలల్లో పూస్తుంది కనుకనే దీనిని మే పుష్పంగా పిలుస్తారు.ఈ పుష్పం చింతలపాలెం మండల కేంద్రంలోని షేక్ గులాం హుస్సేన్ నివాసంలోని పెరటిలో ఈ పుష్పం తాజాగా పూసింది.దీనిని ఆయన ఆసక్తిగా ఫొటో తీశారు.సంవత్సరానికి ఒకసారి మాత్రమే పూసే మే పుష్పాలను గత 25 సంవత్సరాలుగా పెంచుతున్నట్లు ఆయన తెలిపారు.

ఆపరేషన్ కాగార్‌ను ఆపాలి

## మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

- చేవెళ్ల పట్టణ కేంద్రంలో జన సేవాదళ్ కవాతు ర్యాలీ
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతురావు




**చేవెళ్ల, మే 31 (జనం సాక్షి) :** ఆపరేషన్ కాగార్‌ను ఆపి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతురావు డిమాండ్ చేశారు. ఈనెల 26వ తేదీ నుండి 31వ తేదీ వరకు చేవెళ్ల పట్టణంలోని సత్యసాయి గ్రామర్ హైస్కూల్లో తెలంగాణ రాష్ట్ర జన సేవాదళ్ శిక్షణ శిబిరం ఆరు రోజులపాటు జరిగింది. శనివారం నాడు జనసేవా దళ్ శిక్షణ శిబిరం ముగింపు సభ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అధ్యక్షతనలో మండల కేంద్రంలోని శంకర్పల్లి చౌరస్తాలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వము ఆపరేషన్ ఖగార్ ను ఆపి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జనసేవా దళ్ శిక్షణా ముగింపు కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె రామస్వామి, పానుగంటి పర్వతాలు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏమ్ ప్రభులింగం, టి రామకృష్ణ, ఆర్ యాదగిరి, జనసేవ దళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్, కో కన్వీనర్ అనిల్ కుమార్, ఇన్స్ టక్ట్ ర్ మురళి మోహన్, కర్ణ కుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, చందు యాదవ్, నాలుగు మండలాల కార్యదర్శులు మల్లారి సత్తిరెడ్డి, సుధీర్, కే శ్రీనివాస్, నక్క జంగయ్య, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, గండిపేట్ మండల కార్యదర్శి స్వామి, ఎన్ఐడబ్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, మీనాక్షి, ఇన్నాబ్, జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, రైతు సంఘం నాయకులు సుభాన్ రెడ్డి, సుధాకర్ గౌడ్, బికేఏమ్ యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు శివ, బాబురావు, జె శ్రీనివాస్, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే మొదటసారి డ్రోన్‌ల పంపిణీ

- మంత్రి దామోదర్ రాజనర్సింహ
- మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశం
- మంత్రి కొండా సురేఖ



**సంగారెడ్డి ప్రతినిధి, మే 31( జనం సాక్షి) :** దేశంలోనే మొదటి సారి గా డ్రోన్ ల పంపిణీ చేయడం జరిగిందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. డ్రోన్ దీదీ కార్యక్రమంలో భాగంగా 11 మండలాల నుంచి 57 మంది శిక్షణ నిర్వహించగా అందులో మొదటి సారిగా 26 మంది డ్రోన్‌లు అందిస్తున్నామన్నారు. రెండో విడత మిగతా వారికి డ్రోన్ లు అందిస్తామని తెలిపారు. డ్రోన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు శిక్షణ సర్టిఫికెట్స్ అందజేశారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, మే 31 (జనంసాక్షి) :** జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లో జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖలు ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. అమరవీరుల స్తూపం వద్ద, సభాస్థలి వేదికను పూలతో అందంగా అలంకరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సభావేదిక, సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పోలీస్ గౌరవ వందనంతోపాటు వేడుకలలో పోలీసు బందో బస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓ ఆశోక్ కు సూచించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు.అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాట్లపై అధికారులతో కలిసి పరిశీలించారు.స్టేజి స్టాల్స్ ఏర్పాట్లకు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి వివి అప్పారావు, ఏఆర్ డీఎస్పీ నరసింహ చారి, ఎస్సీ కార్పొరేషన్ ఎడి శ్రీనివాస్ నాయక్, మైనార్టీ అభివృద్ధి అధికారి జగదీశ్ రెడ్డి, డిటిడిఓ శంకర్, కార్యాలయ సుదర్శన్ రెడ్డి, డిప్యూటీ సీఈవో శిరీష, డీడబ్ల్యూఓ నరసింహారావు, మిషన్ భగీరథ ఇంజనీర్లు అరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, డిపిఓ యాదయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు తరలిన మల్కాజిగిరి జర్నలిస్టులు..



**మల్కాజిగిరి, మే 31 (జనంసాక్షి) :** టీజేఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన 25వ రజతోత్సవ వేడుకలకు మల్కాజిగిరి సర్కిల్ నుంచి వందలాదిమంది జర్నలిస్టులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర టీయూడబ్ల్యూజే కార్యదర్శి గుండు ముత్తయ్య స్థానిక జర్నలిస్టులతో కలిసిమల్కాజిగిరి సర్కిల్ గాంధీ పార్క్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జర్నలిస్టులతో ర్యాలీగా సికింద్రాబాద్ జలవిహార్‌లో జరుగుతున్న టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, %జూశీ%జర్నలిస్టులు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని తెలంగాణ ఉద్యమానికి బాసటగా నిలచి తెలంగాణ సాధనలో ప్రముఖ పాత్ర పోషించిన సంఘటనలను గుర్తు చేసారు. 2021లో ప్రారంభమైన ఉద్యమం నేటికీ 25 సంవత్సరాలు నిండిన సందర్భంగా తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో రజతోత్సవ వేడుకలు జరుపుకోవడం సాహసోపేతం అయినప్పటికీ దీనిని రాష్ట్ర జర్నలిస్టులు అందరూ కలసి విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని, జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేసే విదంగా తమ ప్రణాళికలను ముందుకు కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జార్జ్ విల్సన్, ప్రధాన కార్యదర్శి గిరి గౌడ్ గడ్డమీది, సీనియర్ జర్నలిస్టులు బద్దుల మురళీకృష్ణ యాదవ్,అక్కల రాజేందర్ గౌడ్ , దోశెట్టి పాండు గౌడ్, వెంకటరమణ నాయుడు, వినోద్,శివ గౌడ్,సాయికిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం



**మొయినాబాద్, మే 31 (జనం సాక్షి) :** మండల పరిధిలోని చిలుకూరు లో సక్సెస్ షోటోకాన్ కరాటే అకాడమీ లక్ష్య సాధన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ ఇవ్వడం జరిగింది. కరాటే జీవిత నైపుణ్యాలను పెంపొందించే శక్తివంతమైన సాధనం ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం కరాటే సాధన వల్ల శరీర బలం మనస్థైర్యం క్రమశిక్షణ ఆత్మవిశ్వాసాన్ని అభివృద్ధి చెందుతుంది కరాటే వల్ల ధైర్యం, ఆత్మ నియంత్రణ, ఆత్మ రక్షణ నైపుణ్యాలు మెరుగవుతాయి అని గ్రాండ్ మాస్టర్ అనిల్ కుమార్ విద్యార్థులకు వివరించారు. కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులకు గ్రాండ్ మాస్టర్ అనిల్ కుమార్ బిజెపి జొన్నాడ యాదయ్య ముదిరాజ్, పాత్రికేయుడు రాంపల్లి సంతోష్ కుమార్ చారి,ఉరడి రాజు ముదిరాజ్, కరాటే బెల్టులు మరియు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో దీక్షిత్, విష్ణువర్ధన్, ఆదిత్య మాస్టర్స్ ల విద్యార్థులు పాల్గొని బెల్టులు సర్టిఫికెట్లు పొందారు.

# పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- 20 లక్షల విలువ గల 115 మొబైల్ ఫోన్ల రికవరీ
- పోగొట్టుకున్న.. చోరికి గురైన సెల్ ఫోన్లు బాధితులకు అందజేత
- ప్రజల భద్రతకై పని చేస్తున్న పోలీసులు
- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ



**సూర్యాపేట ప్రతినిది, మే 31 (జనంసాక్షి) :** జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత కొన్ని రోజుల నుండి వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 20 లక్షల రూపాయల విలువ గల 115 ఫోన్లను గుర్తించి రికవరీ చేసి సంబంధిత మొబైల్ ఫోన్లను భాదితులకు ఏఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్ తో కలిసి బాధితులకు ఎస్పీ కె.నరసింహ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైందని అన్నారు.మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుందన్నారు. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారని తెలిపారు.మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు.సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సీఈఐఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు.ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని వివరించారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న దొంగిలించబడిన వెంటనే ఈ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలని అన్నారు. మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు.ప్రజలు, వినియోగదారులు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ మొబైల్స్ రికవరీ చేయడం కోసం పోలీసు శాఖ పని చేసి ఒక్కో ఫోన్ రికవరీ కోసం చాలా కృషి చేశారన్నారు.ప్రజల కోసం పోలీసు ఎప్పుడు అందుబాటులో ఉంటారని, సమస్యలు వస్తే పోలీసు సేవలు వినియోగించుకోవాలన్నారు. పోలీసులు మన కోసం ఉన్నారని భావన ప్రతి ఒక్కరిలో ఉండాలని అన్నారు.జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐటి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని అభినందించారు. పోయిన మొబైల్ ఫోన్లు మరలా దొరకదనుకున్న బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఫోన్ పోగానే బ్యాంకింగ్ కు సంబంధించినవి అన్ని బ్లాక్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్న కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణ రావు, సీసీఎస్ సీఐ శివ కుమార్, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటి కోర్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది, మొబైల్ పోగొట్టుకున్న బాధితులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఎంఈవో



**బొంరాస్‌పేట, మే 31 (జనం సాక్షి) :** పాఠశాలలో పున:ప్రారంభం కాకముందే మండల విద్యా వనరుల కేంద్రానికి పాఠ్యపుస్తకాలు వచ్చేశాయి.శనివారం మండల విద్యాధికారి హరిలాల్ పలు పాఠశాలల ఉపాధ్యాయులకు నూతన పాఠ్యపుస్తకాలు అందజేశారు.మిగతా పాఠశాలల ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్న పాఠ్యపుస్తకాలు తీసుకెళ్లాలని సూచించారు.పాఠశాలలో పున:ప్రారంభం నాటికి అన్ని పాఠశాలలో పాఠ్యపుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిఆర్పి సోమ్లా,కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ గౌస్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

# విపణి



# ఐఆర్‌సీటీసీలో ఏఐ

## 'ఆస్క్ దిశ 2.0' ఇక క్షణాల్లో టికెట్ బుకింగ్

**జనంసాక్షి:**ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ లేటెస్ట్ ఏఐ బేస్డ్ వర్చువల్ అసిస్టెంట్ 'ఆస్క్ దిశ 2.0' తీసుకొచ్చింది.ఇది ప్రయాణీకులకు అందించే సేవలను మరింత సులభతరం చేస్తుంది. ట్రైన్ టిక్కెట్లను బుక్ చేసుకోవడానికి మాత్రమే కాకుండా.. రీఫండ్ స్టేటస్‌లను తనిఖీ చేయడానికి కూడా ఉపయోగపడుతుంది.ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా 'ఆస్క్ దిశ 2.0' చాట్‌బాట్‌ను యాక్సెస్ చేయొచ్చు. వాయిస్ కమాండ్స్ సాయంతో కూడా మీకు కావాల్సిన సమాచారం పొందవచ్చు. ఇంగ్లీష్, హిందీ, గుజరాతీతో సహా వివిధ భాషలలో వాయిస్ కమాండ్‌లను ఉపయోగించి టిక్కెట్లను బుక్ చేసుకోవడానికి ఈ కొత్త విధానం అనుమతిస్తుంది. అయితే దీనికోసం మీరు ప్రత్యేకంగా ఐఆర్‌సీటీసీ పాస్‌వర్డ్ అవసరం లేదు.. ఓటీపీ ద్వారా బుకింగ్స్ పూర్తి చేయొచ్చు. టికెట్ క్యాన్సిల్ లేదా ఫెయిల్ ట్రాన్సాక్షన్స్ జరిగినటప్పుడు రిఫండ్ కూడా చాలా వేగంగా జరగడానికి ఈ 'ఆస్క్ దిశ 2.0' ఉపయోగపడుతుంది. అంతే కాకుండా ఇందులో ప్రయాణికుల వివరాలను సేవ్ చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో బుకింగ్ చేసుకోవడం వేగవంతం అవుతుంది.

**ఆస్క్ దిశ 2.0తో టికెట్ బుకింగ్:**వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ఓపెన్ చేయగానే కింద కుడివైపు.. ఆస్క్ దిశ 2.0 చాట్‌బాట్ కనిపిస్తుంది. ఇక్కడ హాలో లేదా టికెట్ బుక్ టైప్ చేయడం ద్వారా లేదా వాయిస్ కమాండ్‌లను ఉపయోగించి చాట్ ప్రారభించవచ్చు.మీ స్టేషన్, గమ్యస్థానం, ప్రయాణ తేదీ, తరగతి ఎంటర్ చేయమని మిమ్మల్ని అడుగుతుంది.ఆస్క్ దిశ.. అందుబాటులో ఉన్న ట్రైన్స్ జాబితా, వాటి టైమింగ్స్, సీట్లు మొదలైనవాటిని చూపిస్తుంది. ఇందులో మీకు కావాల్సిన ట్రైన్, క్లాస్, సీటు మొదలైనవాటిని ఎంచుకోండి.చాట్‌బాట్ మీ వివరాలను ధ్రువీకరిస్తుంది. అవసరమైతే.. ఓటీపీ ధ్రువీకరనతో చెల్లింపులు పూర్తి చేయాల్సి ఉంటుంది.

## హైదరాబాద్‌లో సొంతింటి

# సెంటిమెంట్





ఓ వైపు నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది.. నలువైపులా విస్తరిస్తోంది.. అందుకు తగ్గట్టే నివాస భవనాల ధరలు కూడా పెరిగిపోతున్నాయి. అయినప్పటికీ.. నగరవాసుల్లో సొంతింటి పట్ల ఆసక్తి ఇసుమంతైనా తగ్గలేదు. నా ఇల్లు అనే భావోద్వేగ బంధానికి, సెంటిమెంట్‌కే తొలి ప్రాధాన్యం ఇస్తున్నారు. తాజాగా ఓ సంస్థ నిర్వహించిన 'బియాండ్ బ్రిక్స్: ది పల్స్ ఆఫ్ హోం బయింగ్' అనే అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. రియల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నా సొంతింటి కల సాకారం చేసుకోవాలనే తపన మాత్రం నగరవాసుల్లో తగ్గడం లేదని తేల్చిన ఈ అధ్యయనం దేశవ్యాప్తంగా పలు మెట్రో నగరాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా నగరాల్లో ప్రజలు సొంత ఇంటి గురించిన ఆలోచనా విధానాన్ని పరిశీలించారు. ఆ అధ్యయనం వెల్లడించిన విశేషాలివి.. సొంతింటిని కోరుకుంటున్న నగరాల వ్యాప్తంగా చూస్తే, అత్యధిక శాతం మందికి అది సెంటిమెంట్‌గా మారిన నగరంగా చెన్నై తొలిస్థానంలో నిలిచింది. ఆ నగరంలో 86శాతం మంది సొంత ఇంటికి జైకొడుతున్నారు. ఆ తర్వాత స్థానాన్ని 85శాతంతో ముంబై దక్కించుకుంది. ఇక అహ్మదాబాద్‌వాసుల్లో 83శాతం మంది నా ఇల్లే నా స్వర్గం అంటుంటే.. ఆ తర్వాత స్థానంలో నిలిచిన మన హైదరాబాద్‌లో 81శాతం మంది ఇల్లు కొనాల్సిందే అని స్పష్టం చేస్తున్నారు. మన నగరం తర్వాత 80శాతంతో కోల్‌కతా, 74శాతంతో ఢిల్లీ, 73శాతంతో బెంగళూర్‌లు సొంతింటి కలలో తేలిపోతున్నాయి. సుదీర్ఘకాలం సురక్షితంగా భద్రంగా జీవించాలి అంటే సొంత ఇల్లు ఉండాల్సిందేనని నగరవాసులు భావిస్తున్నారు. సొంతిల్లు వైపు నడిపిస్తున్న తర్వాతి కారణాల్లో ఆర్థిక స్థిరత్వం.. అంటే ఇల్లు కొనడమేననే ఆలోచన బలంగా ఉండటం, 3వ కారణంగా సంస్కృతి సంప్రదాయాలతో ముడిపడి ఉన్న సొంత ఇల్లు అనే భావన.. వంటివి ఉన్నాయి. విశేషం ఏమిటంటే.. రూ.50 లక్షలు పైబడిన ఆదాయం ఉన్న అధికాదాయ వర్గాల వారిలో 91శాతం మంది సొంతిల్లు కావాలంటుంటే, అత్యల్ప ఆదాయం ఉన్న వారిలోనూ 71శాతం మంది అదే కోరిక వ్యక్తం చేస్తున్నారు. ఇల్లు కొనేటప్పుడు ప్రధానంగా ఏం చూస్తారు అనే ప్రశ్నకు సమాధానంగా వైద్య సౌకర్యాలకే అత్యధికులు ప్రాధాన్యత ఇచ్చారు. ఆస్పత్రులకు సమీపంలో నివసించడానికే 58శాతం మంది ఆసక్తి చూపిస్తున్నారు. షాపింగ్‌కు ప్రాధాన్యత ఇచ్చేవారి సంఖ్య కూడా తక్కువేమీ లేదు. తమ ఇల్లు మార్కెట్స్‌కు సమీపంలో ఉండాలని 53శాతం మంది ఆశిస్తుంటే, రవాణా సౌకర్యాలు బాగుండే చోటైతేనే రైటు అంటున్నవారు 40శాతం మంది. అంతేనా ఇరుగు పొరుగుతో కాలక్షేపం ఉండాల్సిందే అంటున్న 23శాతం మంది కమ్యూనిటీ క్లబ్‌లకు సమీపంలోని ఇంటిని ఇష్టపడుతున్నారు.సొంత ఇంటితో పాటే ఆరోగ్యమూ మా తోటే అంటున్న నగరవాసుల్లో 16శాతం మంది జిమ్ తదితర వ్యాయామ సౌకర్యాలు దగ్గరలో ఉన్న ఇంటిని కోరుకుంటున్నారు. నగరంలో అత్యధికులు సొంత ఇంటిని ఇప్పటికీ సెంటిమెంట్‌గా భావిస్తున్న నేపథ్యంలో.. ప్రస్తుతం కనిపిస్తున్న రియల్ ఎస్టేట్ రంగంలోని ఒడిదుడుకులు తాత్కాలికమేనని స్పష్టం అవుతోంది. సొంత ఇంటి కల నిజం చేసుకునేవారి కల సాకారం చేసే విధంగా అందరికీ అందుబాటు ధరల్లో ఇళ్లు అందజేయగలిగితే.. సిటీ రియల్ రంగానికి భవిష్యత్తుకి దోకా ఉండదు.

# వాట్సాప్ కొత్త అప్‌డేట్

## ఒకే స్టేటస్ ఇమేజ్‌లో ఆరు ఫొటోలు..

మెటా కంపెనీ ఆధ్వర్యంలోని ప్రముఖ ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్ తన వినియోగదారులకు కొత్త అప్‌డేట్ అందుబాటులోకి తీసుకొచ్చింది. వ్యక్తిగత సమాచారంతోపాటు వేడుకలు, ఇతర జ్ఞాపకాలను ముఖ్యమైన వారితో పంచుకోవడానికి వాట్సాప్ స్టేటస్‌ను గతంలోనే తీసుకొచ్చింది. అయితే అందులో ఇప్పటివరకు కేవలం ఒకే ఇమేజ్‌ను అప్‌లోడ్ చేసే వీలుండేది. తాజాగా వాట్సాప్ తీసుకొచ్చిన అప్‌డేట్‌తో స్టేటస్ ఇమేజ్‌లో గరిష్ఠంగా ఆరు ఇమేజ్‌లను అప్‌లోడ్ చేసేలా వెసులుబాటు కల్పించింది. ఈమేరకు మే 30న కొత్త అప్‌డేట్ అందించింది. స్టేటస్ ద్వారా యూజర్లు మరింత సృజనాత్మకంగా తమ ఇమేజ్‌లను ఇతరులతో పంచుకునేందుకు అవకాశం కల్పించింది. కొత్తగా లేఅవుట్లు, మ్యూజిక్, ఫొటో స్టిక్కర్లు.. వంటి ఫీచర్లతో 'యాడ్ యువర్స్' ఆప్షన్ ద్వారా ఇమేజ్‌లను యాడ్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తుంది.వినియోగదారులు సులభంగా ఉపయోగించేలా ఎడిటింగ్ టూల్స్‌తో గరిష్ఠంగా ఆరు ఫోటోలను ఒకే ఇమేజ్ స్టేటస్‌లో పొందుపరిచేలా లేఅవుట్‌ను రూపొందించారు. యూజర్లు ఇమేజ్‌లన్నింటినీ ఒకే ఫ్రేమ్‌లో ఎలా చూపించాలనుకుంటున్నారో సరిగ్గా అమర్చుకుంటే సరిపోతుంది. దీనికి అదనంగా మ్యూజిక్‌ను యాడ్ చేసుకోవచ్చు. వినియోగదారుల మానసిక స్థితిని అనుసరించి ట్యూన్ సెట్ చేయవచ్చు. దాంతోపాటు మ్యాజిక్ స్టిక్కర్‌ను ఉపయోగించవచ్చు. ఈ కొత్త ఫీచర్‌ను ఉపయోగించాలంటే వాట్సాప్‌ను అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుందని గుర్తుంచుకోవాలి.

# గోల్డ్ లోన్ నిబంధనల సడలింపు ప్రతిపాదనలు

బంగారు రుణాల కొత్త ముసాయిదా నిబంధనల నుంచి చిన్న రుణగ్రహీతలకు మినహాయింపు ఇవ్వాలని ఆర్థిక మంత్రిత్వశాఖ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)ను కోరింది.బంగారం తనఖా పెట్టి రూ.2 లక్షల వరకు రుణాలు పొందేవారికి నిబంధనల నుంచి వెసులుబాటు కల్పించాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌తోపాటు కొందరు ఆర్థిక నిపుణుల నుంచి అభ్యర్థనలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఆర్థిక శాఖ ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అయితే అదనంగా కొన్ని మార్గదర్శకాలను జనవరి 1, 2026 నుంచి అమలు చేయాలని మంత్రిత్వ శాఖ ఆర్‌బీఐకి సిఫార్సు చేసింది.ఆర్‌బీఐ ముసాయిదా నిబంధనల్లో రుణగ్రహీతలను గణనీయంగా ప్రభావితం చేసే రెండు కీలక మార్పులను ప్రతిపాదిస్తున్నారు. అందులో లోన్-టు-వాల్యూ (ఎల్‌టీవీ) నిష్పత్తి తగ్గింపు నిర్ణయం కీలకంగా ఉంది. అంటే రుణగ్రహీతలు తాకట్టు పెట్టే బంగారం విలువలో ఇప్పటివరకు 80% వరకు రుణాలు వచ్చేవారు కాస్తా దీన్ని 75% కి తగ్గించాలనే ప్రతిపాదనలున్నాయి. దీని ద్వారా రుణగ్రహీతలు బంగారంపై తక్కువ డబ్బును పొందుతారు. తాకట్టు పెట్టిన బంగారానికి యాజమాన్య రుజువును అందించాలనేలా మరో ప్రతిపాదన ఉంది.ఆ నిబంధనలను ఖరారు చేయడానికి ముందు ఆర్‌బీఐ ప్రస్తుత బ్యాంకింగ్, బ్యాంకింగేతర రంగాలతో సహా ఇతర వాటాదారుల నుంచి ఫీడ్‌బ్యాక్‌ను సమీక్షిస్తోంది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు నిరంతరాయంగా రుణ సదుపాయం లభించేలా చూడటం ప్రభుత్వంతో పాటు ఆర్‌బీఐ విధుల్లో ప్రాథమిక అంశమని కొందరు ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
| --- | --- |
| ₹ 5.25 | ₹ 5.27 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

| | |
| --- | --- |
| ₹ 89,200 (22 క్యారెట్లు) | ₹ 97,310 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 1,11,000

# వీడ్కోలు వేళ.. మస్క్ ముఖంపై గాయం

వాషింగ్టన్: బిలియనీర్ ఎలాన్ మస్క్ వీడ్కోల వేళ ఆసక్తికర ఘటన వెలుగులోకి వచ్చింది. మస్క్ నుదుటి, కంటి వద్ద ఉన్న గాయంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మస్క్ ఇచ్చిన సమాధానానికి అందరూ ఒక్కసారిగా నవ్వుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్ష సలహాదారుగా వైదొలుగుతున్నట్లు ప్రకటించిన ఎలాన్ మస్క్‌కు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వీడ్కోలు పలికారు. 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ' సారథిగా ఎలాన్ మస్క్ సేవలు అందించారు. మే 30న తన పదవికి చివరి రోజు కావడంతో అధ్యక్షుడు ట్రంప్ కార్యాలయానికి ఎలాన్ మస్క్ వెళ్లారు. ఈ సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు. అయితే, ఈ కార్యక్రమంలో మస్క్ ముఖంపై ఉన్న గాయం చర్చకు వచ్చింది. దీనిపై అక్కడున్న వారు మస్క్‌ను ప్రశ్నించారు.ఎలాన్ మస్క్ స్పందిస్తూ.. ఈ గాయం నా కుమారుడు చేసింది. నేను, నా ఐదేళ్ల కుమారుడు %శ్ధ ా-శఱఱ% బీచ్‌లో గుర్రపు స్వారీ చేస్తున్నాం. ఈ క్రమంలో అతడు నా ముఖంపై ఒక పంచ్ ఇచ్చాడు. దీంతో, అక్కడ గాయం ఏర్పడింది. ఆ సమయంలో దీన్ని నేను పెద్దగా పట్టించుకోకపోవడంతో ఇలా మారిపోయింది' అని చెప్పుకొచ్చారు. ఐదేళ్ల కుమారుడు కొడితే ఇంతలా గాయమైందా? అని అక్కడున్న వారంతా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ట్రంప్ సైతం స్పందిస్తూ.. ఇన్ని రోజులు తాను కూడా గాయాన్ని చూడలేదని చెప్పుకొచ్చారు. కానీ, మస్క్ కుమారుడు అలా చేయగలడు అని అన్నారు. ఇక, ట్రంప్, టెక్




మాగ్నెట్ కుమారుడే అయితే, ఎలాన్ మస్క్ కొన్ని రకాల డ్రగ్స్ వినియోగిస్తున్నారంటూ ఓ అంతర్జాతీయ మీడియాలో కథనం

వెల్లడించింది. ఈ నేపథ్యంలో వైట్‌హౌస్‌లో ఉన్నప్పుడు కూడా వాటిని వినియోగించారా? అని మస్క్‌ను విలేకరి ప్రశ్నించారు. ఈ సందర్భంగా మాస్క్ స్పందిస్తూ.. అది తప్పుడు కథనం అంటూ సమాధానం ఇచ్చారు. అయినప్పటికీ, మస్క్ ముఖంపై గాయం పలు అనుమానాలకు తావిస్తోంది. ఏం జరిగిందనే చర్చ నడుస్తోంది.ఇదిలా ఉండగా.. వీడ్కోలు సందర్భంగా ట్రంప్.. మస్క్‌కు బంగారు రంగుతో కూడిన తాళం చెవిని అందించారు. ప్రత్యేకమైన వ్యక్తులకే ఈ బహుమతి అందిస్తానని ట్రంప్ తెలిపారు. ఇది దేశం తరఫున అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మస్క్ సేవలను ట్రంప్ అభినందించారు. తనకు అప్పగించిన బాధ్యతలను మస్క్ అవిశ్రాంతంగా నిర్వహించారన్నారు. ప్రపంచంలోనే మస్క్ ఒక గొప్ప వ్యాపారవేత్త, ఆవిష్కర్త అని కొనియాడారు. తన ప్రతిభను దేశ అభివృద్ధికి వినియోగించేందుకు ముందుకు వచ్చినట్లు పేర్కొన్నారు. డోజ్‌కు వీడ్కోలు సందర్భంగా ఎలాన్ మస్క్ మాట్లాడారు. ఇక నుంచి తరచుగా అధ్యక్ష కార్యాలయాన్ని సందర్శిస్తానని మస్క్ తెలిపారు. అధ్యక్షుడు ట్రంప్ కోరితే అవసరమైన సమయంలో తన సహాయం అందిస్తానన్నారు. ఇక మీదట సైతం ట్రంప్‌నకు స్నేహితుడిగా, సలహాదారుగా ఉంటానని పేర్కొన్నారు. 'డోజ్' పదవి కాలం పరిమితితో కూడుకున్నదని మస్క్ తెలిపారు. ఇప్పటినుంచి తన వ్యాపారాలపై మరింత దృష్టి సారిస్తానన్నారు. 'డోజ్'కు ఇది ముగింపు కాదని, ప్రాజెక్ట్ ఇప్పుడే ప్రారంభమైందన్నారు. ట్రిలియన్ డాలర్ల వృథాను ఇది అరికడుతుందన్నారు.

## మాక్రాన్-బ్రిగెట్టా వీడియోపై

# ట్రంప్ వ్యంగ్య వ్యాఖ్యలు



వాషింగ్టన్: ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ వీడియోపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఇలాంటివి జరిగేటప్పుడు అక్కడ తలుపులు మూసి ఉన్నాయో..తెరిచి ఉన్నాయో చూసుకోవాలి అని ఫన్నీ కామెంట్స్ చేశారు. అది చూసుకుంటే ఇలా సోషల్ మీడియాలో మనం ఉండం కదా.. అని చెప్పుకొచ్చారు.అధ్యక్షుడు మాక్రాన్ ముఖాన్ని ఆయన సతీమణి బ్రిగెట్టా నెట్టినట్టుగా ఉన్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే, తాజాగా ఓవల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఈ ఘటనపై స్పందించాలని ఓ విలేకరి ట్రంప్‌ను కోరారు. ఈ సందర్భంగా ట్రంప్ స్పందిస్తూ.. దీని గురించి తాను నేరుగా మాక్రాన్‌తోనే మాట్లాడాను. అంతా బాగానే ఉందని తెలిపారు. అలాంటి ఘటనలు జరిగినప్పుడు తలుపులు వేసి ఉన్నాయో, లేదో ఒకసారి గమనించుకోవాలి అని నవ్వుతూ సమాధానం ఇచ్చారు.ఇదిలా ఉండగా.. మాక్రాన్-బ్రిగెట్టాల వియత్నాం పర్యటన సందర్భంగా హనోయ్ విమానాశ్రయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. విమానం హనోయ్‌లో దిగిన తరవాత.. ఒక అధికారి తలుపును తెరిచినప్పుడు మాక్రాన్ ఎవరితోనో మాట్లాడుతున్నట్లు కనిపించింది. అంతలోనే ఎర్రని స్లీవ్స్ ధరించిన రెండు చేతులు మాక్రాన్‌ను నెట్టివేశాయి. ఆయన వెంటనే తలతిప్పి వెనక్కి జరిగారు. ఇది రికార్డు అవుతున్నట్లు గమనించి చిరునవ్వుతో చేయి ఊపారు. ఆ తరువాత ఫొటోల్లో మెక్రాన్, ఎర్రని జాకెట్ వేసుకొని బ్రిగెట్టా విమానం మెట్ల వరుసపై కనిపించారు. భార్య చేతిని పట్టుకోవడానికి మాక్రాన్ ప్రయత్నించినా ఆమె ఇష్టపడలేదు. తరువాత ఇద్దరూ కలిసి మెట్లు దిగి రెడ్ కార్పెట్ మీద పక్కపక్కనే నడిచారు.అనంతరం, ఈ ఘటనపై మాక్రాన్ స్పందిస్తూ.. మా విషయంలో ప్రతీ ఒక్కరూ మమ్మల్ని తప్పుగా అర్థం చేసుకున్నారు. మా మధ్య ఎలాంటి మన?స్పర్థలు లేవు. అప్పుడు నా భార్యతో నేను జోక్ చేశాను. ఇది మా మధ్య ఎప్పుడూ జరిగేదే అంటూ క్లారిటీ ఇచ్చారు.

# టర్కీ ఎయిర్‌లైన్స్ డీల్ ప్రశ్నార్థకం

జనంసాక్షి:భారత్‌కు చెందిన ఇండిగో ఎయిర్‌లైన్స్ టర్కీ ఏవియేషన్ కంపెనీ అయిన టర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది.టర్కిష్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన రెండు బోయింగ్ 777-300ఈఆర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను ఇండిగో లీజుకు తీసుకొని నడుపుతోంది. ఈ డీల్ మే31తో ముగుస్తుండగా, మరో ఆరు నెలలు పొడిగించాలని ఇండిగో సంస్థ భారత పౌర విమానయాన మంత్రిత్వ శాఖను కోరింది. అయితే ఆ అభ్యర్థనను కేంద్రం తిరస్కరించింది.టర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో లీజు ఒప్పందాన్ని మూడు నెలల్లోగా రద్దు చేయాలని ఇండిగోను కేంద్రం ఆదేశించింది. ఢిల్లీతో సహా భారతదేశంలోని తొమ్మిది ప్రధాన విమానాశ్రయాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న టర్కిష్ గ్రౌండ్ హ్యాండ్లింగ్ సంస్థ సెలెబి ఏవియేషన్‌కు ఇటీవల సెక్యూరిటీ క్లియరెన్స్‌ను రద్దు చేసిన తరువాత ఈ పరిణామాలు మరింత తీవ్రమవుతున్నాయి.ఇండిగో వినియోగిస్తున్న టర్కీ సంస్థకు చెందిన రెండు విమానాలకు లీజు అనుమతి మే 31తో ముగుస్తుందని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ధ్రువీకరించింది. ఈ లీజు పొడిగింపు ప్రతిపాదనను మంత్రిత్వ శాఖ తిరస్కరించినట్లు డీజీసీఏ తెలిపింది. అందుకు బదులుగా స్వల్పకాలిక ఉపశమనం ఇచ్చినట్లు పేర్కొంది. ప్రయాణీకుల సేవలకు తక్షణ అంతరాయం కలగకుండా ఉండేందుకు ఆగస్టు 31 వరకు మూడు నెలలపాటు అనుమతులు పొడిగించినట్లు డీజీసీఏ స్పష్టం చేసింది. ఈ పొడిగింపును మళ్లీ ఎట్టి పరిస్థితుల్లోనూ పునరుద్ధరించబోమని తేల్చి చెప్పింది.

## మావోయిస్టులపై హత్యాకాండ..

## నంబాల ఎన్‌కౌంటర్‌కు నిరసనగా

# జూన్ 10న బంద్

నిరసనగా భారత్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు రాసుకొచ్చారు.. మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ పేరుతో లేఖ విడుదల చేశారు. ఛత్తీస్‌ఘడ్‌లోని అబూజ్‌మడ్ అడవులు ఇన్నాళ్లు మావోయిస్టులకు కీలక స్థావరాలుగా ఉన్నాయి. కానీ అక్కడికి కూడా భద్రతా బలగాలు చొచ్చుకెళ్తున్నాయి. దట్టమైన అడవుల్లో అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ.. భద్రతా బలగాలు ముందుకెళ్తున్నాయి. ఫలితంగా తరచూ ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. పదుల సంఖ్యలో మావోయిస్టులు చనిపోతున్నారు. జవాన్లూ వీరమరణం పొందుతున్నారు. కాగా.. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మే 21న మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు.

# అందుకే తొలగించాం

## 6వేల మంది తొలగింపుపై సత్య నాదెళ్ళ స్పందన

మైక్రోసాఫ్ట్ ఇటీవల దాదాపు 6,000 మంది ఉద్యోగులను, అంటే దాని ప్రపంచ శ్రామిక శక్తిలో దాదాపు 3 శాతం మందిని తొలగించింది.. అసలు కంపెనీ ఇంతమందిని ఎందుకు తొలగించింది అనే విషయాన్ని సీఈఓ సత్యనాదెళ్ళ వివరించారు.ఇటీవల ఉద్యోగులతో జరిగిన టౌన్ హాల్ సమావేశంలో సత్యనాదెళ్ళ మాట్లాడుతూ.. ఉద్యోగులను తొలగించడానికి ప్రధాన కారణం పనితీరు సరిగ్గా లేకపోవడం కాదు. సంస్థ పునర్వ్యవస్థీకరణలో భాగంగానే ఉద్యోగుల తొలగింపులు చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు.పోటీ ప్రపంచంలో మైక్రోసాఫ్ట్ కంపెనీ తన కోపైలెట్ ఏఐ అసిస్టెంట్‌లను మరింత వేగంగా వినియోగదారులకు చేర్చడం మీద కూడా దృష్టి సారించింది. దీనికోసం కొన్ని సంస్థలతో.. ఒప్పందాలను కూడా కుదుర్చుకుంది. ఏఐ టూల్స్ వాడకం మాత్రమే కాకుండా.. ఇందులో ఉద్యోగులకు సైతం శిక్షణ ఇవ్వాల్సిన ఉందని సత్యనాదెళ్ళ వివరించారు.మైక్రోసాఫ్ట్ ఈ సంవత్సరం ఏఐ మౌలిక సదుపాయాలలో 80 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది.




ఇందులో ఏఐ సామర్థ్యాలను విస్తరించడం మాత్రమే కాకుండా.. వివిధ ప్లాట్‌ఫామ్‌లు, సేవలలో దాని కోపైలెట్ ఏఐ అసిస్టెంట్‌లను ప్రవేశపెట్టడం వంటివి ఉన్నాయి.మైక్రోసాఫ్ట్ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ 'అపర్ణ చెన్నప్రగడ' కూడా ఇదే కార్యక్రమంలో పాల్గొన్నారు. కోడింగ్ లేదా కంప్యూటర్ సైన్స్ అధ్యయనం వాడుకలో లేకుండా పోతుందనే ఆలోచనలను గురించి మాట్లాడుతూ.. "కంప్యూటర్ సైన్స్ చదవకూడదనే లేదా కోడింగ్ చనిపోయిందనే భావన ఏ మాత్రం సరైంది కాదు, ఇందులో ఉద్యోగాలకు ఎటువంటి డోకా లేదని.. భవిష్యత్తు కూడా బాగుంటుందని ఆమె భరోసా ఇచ్చారు.

# శశిథరూర్ దౌత్య విజయం..

# వైఖరి మార్చుకున్న కొలంబియా

న్యూఢిల్లీ: భారత్ మే 7న 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టిన సమయంలో పాకిస్తాన్‌లో చోటుచేసుకున్న మరణాలపై దక్షిణ అమెరికాలోని కొలంబియా సంతాపం ప్రకటించింది.అయితే దీనిపై ఎంపీ శశిథరూర్ కొలంబియాకు అవగాహన కల్పించడంతో, తాను గతంలో చేసిన ప్రకటనను ఆ దేశం ఉపసంహరించుకుంది. అలాగే ఉగ్రవాదంపై పోరు సాగిస్తున్న భారత్‌కు మద్దతిస్తున్నట్లు స్పష్టం చేసింది.కొలంబియా పర్యటనలో ఉన్న అఖిలపక్ష



ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ మీడియాతో మాట్లాడుతూ కొలంబియా ఇటీవల పాక్ మరణాలపై చేసిన ప్రకటనను ఉపసంహరించుకున్నదని, త్వరలోనే భారత్ వైఖరికి మద్దతు పలుకుతూ, మరో ప్రకటన చేయనున్నదని తెలిపారు. ఈ సందర్భంగా యునైటెడ్ స్టేట్స్‌లోని మాజీ భారత రాయబారి, బీజేపీ నేత తరంజిత్ సింగ్ సంధు మాట్లాడుతూ తమ ప్రతినిధి బృందం భారత్-పాక్ యుద్ధంపై సరైన వివరణ ఇవ్వడంతో, అది కొలంబియా వైఖరిలో మార్పు వచ్చేందుకు సహాయపడిందని అన్నారు.దీనిపై కొలంబియా ఉప విదేశాంగ మంత్రి రోసా యోలాండా విల్లావిసెన్సియో మాట్లాడుతూ తమకు భారత్- పాక్‌ల మధ్యనున్న వాస్తవ పరిస్థితులు తెలిశాయని, కశ్మీర్‌లో ఏమి జరిగిందనే దానిపై అవగాహన ఏర్పడిందన్నారు. ఇకపై తాము స్పష్టమైన ప్రకటన చేయగలమన్నారు. కాగా 'ఆపరేషన్ సింధూర్' సమయంలో పాక్‌లో చోటుచేసుకున్న మరణాలపై కొలంబియా సంతాపం ప్రకటించడాన్ని ఎంపీ శశిథరూర్ ఖండించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
1 జూన్ 2025
తెలంగాణ

# జోరుగా అక్రమ మట్టి తవ్వకాలు

- మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్న మట్టి దందా
- పందోని గుట్టకు తవ్వకున్నోళ్లకు తవ్వుకున్నంత మట్టి
- పట్టించుకోని అధికారులు



**తంగళ్ళపల్లి మే 31 (జనం సాక్షి) :** తంగళ్ళపల్లి మండలం,గోపాల్ రావు పల్లె గ్రామంలోని పందోని గుట్టకు ఎర్ర మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కొందరు వ్యక్తులు మట్టి తవ్వకాలు చేస్తూ దందా కొనసాగిస్తున్నారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇండ్లను, పలు పనులను కాంట్రాక్టు తీసుకొని అమాయక ప్రజలకు మట్టిని అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇష్టానుసారంగా గుట్టలను భూ బకాసురులు తవ్వేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికోడుతున్నారు. గ్రామాలలో అధికారుల నిఘా కరవు అవడంతో కొందరు మట్టి స్మగ్లర్లు చెలరేగిపోతూ అమాయక ప్రజల నుండి అందిన కాడికి దోచుకుంటున్నారు. గ్రామంలో సుమారు పది ట్రాక్టర్ల ద్వారా జెసిబి ల సహాయంతో గ్రామానికి ఆనుకుని ఉన్న కొండను తవ్వుతూ ఒక్కోటి ట్రిప్పుకు ఆరు నుండి ఎనిమిది వందల రూపాయలు చొప్పున అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.

ఈ విషయమై మట్టి దందా చేస్తున్న వ్యక్తులు మా గ్రామంలోని మట్టి మేమే తీసుకుంటామని వీటిపై మా గ్రామస్తులకే హక్కులు ఉంటాయని మా మట్టిని మేమే తవ్వుకుంటామని దురుసుగా సమాధానం ఇచ్చారు. మేమే కాకుండా మరికొందరు జెసిపి యాజమానులు పట్టపగలే మానేరు వాగు నుండి ఇసుకను అక్రమ రవాణా చేస్తే ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదంటూ మట్టి స్మగ్లర్లే ప్రశ్నించడం కోసం మెరుపు.ఇలాంటి భూ బకాసూరులు ప్రకృతి సంపదను దోచుకుంటున్న రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి వారిపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై 'చార్ పత్తా' సినిమా మొదలైంది

## నిర్మాత, దర్శకత్వం కాంగ్రెస్ పార్టీదే

- బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు ప్రసక్తే లేదు.
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ముమ్మాటికీ దేశద్రోహమే...
- భారతసైన్యం ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి.
- 14 పంటలకు ఎమ్మెస్పీ పెంపు హర్షణీయం.
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.




**కరీంనగర్ బ్యూరో, మే 31 (జనంసాక్షి) :** కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై, కాంగ్రెస్ దర్శకత్వంలో కల్వకుంట్ల కవిత ప్రధాన పాత్రలో 'చార్ పత్తా' అనే నాటకం నడుస్తోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. ఈ డ్రామాలతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని, ఆరు గ్యారంటీలను అమలు చేయడం లో విఫలమైన కాంగ్రెస్, ప్రజల ఆగ్రహాన్ని చల్లార్చేందుకు ఇటువంటి కుట్రలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. శనివారం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర, బోయినపల్లి మండలాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్ సునీల్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ, గతంలో కరీంనగర్‌లోని ప్రశాంతనగర్ వడ్డెర బస్తీలో జరిగిన అగ్నిప్రమాదంలో 13 గుడిసెలు పూర్తిగా, 12 గుడిసెలు పాక్షికంగా దగ్ధమైన సంఘటనను గుర్తు చేశారు. ఆ సమయంలో బాధితులకు తాత్కాలిక ఆశ్రయం, నిత్యావసర వస్తువులు, ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. శనివారం బాధితుల జీవనోపాధి కోసం ఎంపీ లాడ్స్ నిధులతో 13 డ్రిల్లింగ్ మిషన్లను కొనుగోలు చేసి పంపిణీ చేశారు. గంగాధర మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.2.63 కోట్లతో 23 గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, రూ.30 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం ప్రారంభించారు. అలాగే, రాజన్న సిరిసిల్ల జిల్లా వెంకట్రావుపల్లెలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రూ.2.33 కోట్లతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని, అయినప్పటికీ ప్రజలు బీజేపీకి అవకాశం ఇవ్వాలని నిర్ణయించుకున్నారని ఆయన అన్నారు.

బీఆర్ఎస్ ఒక అవినీతి, కుటుంబ పార్టీ అని, బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి పార్టీలతో పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. 'చార్ పత్తా' డ్రామా ద్వారా ప్రజల దృష్టిని మళ్లించే కాంగ్రెస్ ప్రయత్నాలు విఫలమవుతాయని, బీజేపీ అభివృద్ధి పనులతో ప్రజల మనసు గెలుస్తుందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.







## మందుబాబులకు అడ్డాగా మారిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణం

**బొంరాస్ పేట, మే 31( జనం సాక్షి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆఫీస్ ఆవరణం మందుబాబులకు అడ్డాగా మారింది. ఆఫీస్ ఆవరణంలో గుర్తు తెలియని వ్యక్తులు బీరు బాటిల్స్ సిగరెట్ ప్యాకెట్స్ ఇతర చెత్త పదార్థాలు వేయడం జరిగిందని శనివారం కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ ఘటనపై గ్రామ పెద్దలు, యువకులు, పోలీసు అధికారులు చొరవ తీసుకొని ఇలాంటివి మళ్లీ జరగకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

## అనారోగ్య బాధితుడికి మంత్రి శ్రీధర్ బాబు భరోసా

### లక్ష 25 వేల ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**మహాముత్తారం మే 31 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం లోని మహా ముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన జంగపల్లి రాజయ్య కు రూ 1,25,000 ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. శనివారం మంథని నియోజకవర్గం మహా ముత్తారం మండలం బోర్లగూడెం గ్రామానికి చెందిన జంగపల్లి రాజయ్య అనారోగ్య వైద్య చికిత్సకు సంబందించిన (1,25,000లక్ష) నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలుపగా వెనువెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వారికి 1 లక్ష 25 వెల ఎల్ ఓ సి తక్షణమే మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగిందని మంత్రి సహాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.లక్ష 25 వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు గారికి.వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## డ్రగ్స్, గంజాయిలపై ఉక్కుపాదం మోపాలి

- -ఇందూరు ప్రజల భయాందోళనను పోగొట్టండి
- -పోలీస్ అధికారుల సమీక్షాసమావేశంలో ఎమ్మెల్యే



**నిజామాబాద్ జిల్లా బ్యూరో మే 31 (జనం సాక్షి) :** నిజామాబాద్ పట్టణంలో డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల సరఫరాపై కఠిన చర్యలు తీసుకోవాలని, అల్లరి మూకలను ఉపేక్షించొద్దని, స్కూళ్లు, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. శనివారం నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్యతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ సూచనలు చేశారు.ఇటీవల నగరంలో గ్యాంగ్ వార్‌ల వల్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, అల్లరి మూకలపై కఠినంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సీపీకి సూచించారు. ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు, సిగ్నల్ పాయింట్లు, వన్‌వే రోడ్లు, పార్కింగ్ సమస్యలను కఠినంగా పరిష్కరించి ట్రాఫిక్ సమస్యలను అదుపు చేయాలని కోరారు. నిజామాబాద్ రాష్ట్రంలోని ప్రముఖ నగరాల్లో ఒకటని, దాని అభివృద్ధి, సౌందర్యీకరణ కోసం సమష్టి కృషి అవసరమని ఆయన పేర్కొన్నారు. అర్ధరాత్రి వరకు దుకాణాలు నడిపే వారిపై చర్యలు తీసుకుని, నిర్ణీత సమయంలో మూసివేయడంలో పోలీస్ శాఖ సాధించిన విజయాన్ని ఎమ్మెల్యే అభినందించారు. సమావేశంలో ఏసీపీ రాజావెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో అభ్యాస జూనియర్ కాలేజీ ప్రారంభం



**అల్వాల్, (జనంసాక్షి):** పేద,సింగిల్ పేరెంట్ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించా లనే లక్ష్యంతో అభ్యాస జూనియర్ కాలేజీని అల్వాల్ రాజీవ్ సర్కిల్‌లోని సిండికేట్ రైతు సేవ పరపతి సంఘం భవనంలో ప్రారంభించారు. మచ్చబొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్‌నాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని కళాశాలని ప్రారంభిం చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు, సింగిల్ పేరెంట్ విద్యార్థులకు ఫీజులో 40 శాతం రాయితీ అందించను న్నట్లు యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో విశాల్, మహేందర్ గౌడ్, తోట గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి చెంచు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై క్షేత్రస్థాయిలో పరిశీలన
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా బ్యూరో మే 31 (జనం సాక్షి):** పేద కుటుంబానికి స్వంత ఇంటి ఆకాంక్షను నెరవేర్చే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులతో జిల్లా కలెక్టర్ జూమ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారు లనుద్దేశించి కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనులను అధికారులు ఎప్పటికప్పు డు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించాలన్నారు. మొదటి విడతలో మంజూరు అయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందిన 45 రోజుల్లోపు గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని ఆయన తెలిపారు. ఇంటి నిర్మాణం 600 చదరపు గజాల లోపు ఉండాలనే విషయాన్ని లబ్ధిదారులకు సూచిస్తూ అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మిగిలిపోయిన మరమత్తు పనులను త్వరలో పూర్తి అయ్యేలా ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా జిల్లాలో గుర్తించిన 331 పాఠశాలల్లో మరమ్మతు పనులను పాఠశాల ల పునఃప్రారంభం కంటే ముందుగానే పూర్తి చేయాలని అధికార సూచించారు.

ప్రతి చెంచు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని 583 చెంచు కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ఇంటి స్థలం లేనప్పటికీ చెంచు కుటుంబాలకు ఇల్లు మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు.సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, హౌసింగ్ పిడి కృష్ణయ్య, డిపిఒ జయసుధ, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.





# రాజన్నా.. నీ కోడెలకు దిక్కెవరు?

## ప్రతిరోజు మరణిస్తున్న కోడేలు.. మరో 5 కోడెలు మృతి

- భక్తుల ఆగ్రహం, అధికారుల నిర్లక్ష్యం

*వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు సమర్పించిన నిజ కోడెలు తిప్పాపూర్ గోశాలలో సరైన సంరక్షణ లేక మృత్యువాత పడుతున్నాయి. గత నాలుగు రోజుల్లో 22 కోడెలు మరణించగా, గోశాలలో సిబ్బంది కొరత, అపరిశుభ్రత, దాణా లేమి, వర్షపు నీరు నిల్వ ఉండటం వంటి కారణాలు ఈ సమస్యకు దారితీస్తున్నాయి. 450 కోడెల సామర్థ్యం ఉన్న గోశాలలో ప్రస్తుతం 1200 కోడెలు ఉండటంతో పరిస్థితి మరింత దిగజారింది. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అడిషనల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు గోశాలను పరిశీలించి, సిబ్బంది నియామకం, శానిటేషన్ మెరుగుదల, పశుపోషణ మందుల కొనుగోలు వంటి చర్యలు చేపట్టాలని ఆలయ అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ, ఆలయ అధికారుల నిర్లక్ష్యంపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.*

**రాజన్నసిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 31 (జనంసాక్షి) :** రాజన్న నీకు భక్తులు సమర్పించే నిజ కోడెలకు దిక్కెవరు. భక్తులు సమర్పిం చిన నిజ కోడెలను ఆలయ అధికారులు తిప్పాపురం గోశాలకు తరలిస్తారు. అక్కడ వాటిని సంరక్షించేందుకు సరైన సిబ్బంది లేక పోవడంతో కోడెలు ప్రతి రోజు మరణిస్తున్నాయి.మొన్న 9,నిన్న 8, శనివారం మరో 5 కోడెలు మృతి చెందాయి.గోశాలలో 450 కోడెలు ఉండేందుకు షెడ్లను నిర్మాణం చేయగా సుమారు 1200 కోడెలు గోశాలలో ఉన్నాయి.వీటిని సంరక్షణకు సుమారు 10 మంది అవుట్సోర్సింగ్ సిబ్బంది పని చేస్తున్నారు. గోశాలలో సిబ్బంది కొరత, వాటికి సరిపడే దాన లేకపోవడం కూడ ఒక కారణం. కోడెలు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఆరు బయట ఉంటున్నాయి. రాజన్న ఆలయానికి కోడె మొక్కుబడి ద్వారా సింహభాగం ఆదాయం వస్తున్న ఆలయ అధికారులు కోడెలపై దృష్టి సారించక పోవడంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గోశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి చెందిన తిప్పాపూర్ గోశాలను శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. గోశాలను ఆయన పరిశీలించి కోడెలకు ఎలా ంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆలయ అధికారులను, పశు వైద్య సిబ్బంది ఆదేశించారు. గోశాలలో గత 4 రోజులుగా 22 కోడెలు మృత్యువాత పడ్డాయి. పడడంతో కలెక్టర్ గోశాలలో వర్షపు నీరు నిలవకుండా మొరం పోయించాలని, బక్క చిక్కిన కోడేలు ఇతర వాటిని వేరుచేసి ఉంచాలన్నారు. త్వరలోనే రైతులకు కోడెల పంపిణీ చేస్తామన్నారు. పశువైద్యాధికారి వివరిస్తూ గోశాలలో 450 కోడెల సామర్థ్యం ఉంటుందని, ప్రస్తుతం 1200 కోడెలు ఉన్నాయన్నారు. వర్షపు నీరు నిల్వ ఉండడం, వారం రోజులుగా కోడెలకు పచ్చిగడ్డి సరఫరా వాటికి సరిపడే అంత అందకపోవడం, భక్తులు సంవత్సరం లోపు కోడెలు బక్క చిక్కినవి అనారోగ్యంతో ఉన్న వాటిని తెచ్చి అప్పజెప్పి వెళుతుండటం వల్ల కోడెలు మృత్యువాత పడుతున్నాయని చెప్పారు. ప్రస్తుతానికి కోడెలను వేరుచేసి ఉంచడంతో,పాటు శానిటేషన్‌పై దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు.



### పరిమితికి మించి కోడేలు ఉండడమే నష్టం జరుగుతుంది

**దేవాదాయ శాఖ అడిషనల్ డిప్యూటీ కమిషనర్**

వేములవాడ రాజన్న గోశాలలో కోడెల మృత్యువాతపై వస్తున్న వరుస కథనాలకు అన్ని శాఖల అధికారులు స్పందిస్తున్నారు. శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు అడిషనల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు తన బృందంతో తిప్పాపురం గోశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోశాలలో పరిమితికి మించి కోడెలు ఉండడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా గోశాలలో సరిపడ సిబ్బంది లేరని, వెంటనే ఔట్సోర్సింగ్ ద్వారా 15 మందిని నియమించాలని ఆలయ అధికారులను ఆయన ఆదేశించారు.గోశాలలో సరైన వసతులు కల్పించడంలో విఫలమైన ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.గోశాలలో పశు పోషణకు సంబంధించిన మందులు లేవని వాటిని కూడా కొనుగోలు చేయాలన్నారు.ముఖ్యంగా కోడెలను వయసులో వారీగా విభజించి సౌకర్యాలు కల్పించాలని ఆదేశిస్తూ, గోశాలకు సంబంధించిన సమగ్ర నివేదికను కమిషనర్‌కు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

## జలమండలి కార్యాలయం ఎదుట ఎంపీ ఈటల ధర్నా





**హయత్ నగర్, మే 31 (జనంసాక్షి):** విశ్వ నగరంలో కనీస మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జలమండలి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, హయత్ నగర్ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, బీజేపీ కార్పొరేటర్ లు ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కారం కోసం ఎక్కడికైనా వెళ్లడానికి సిద్ధమని వారు తెలిపారు. సంవత్సరంనర కాలంగా కార్పొరేటర్లు ఎన్ని రిప్రజెంటేషన్లు ఇచ్చిన 5 పైసలు కూడా మంజూరు చెయ్యలేదని, మంచినీటి సరఫరా కోసం కొత్త విస్తరణ పనులు లేవని, కొత్త డ్రైనేజీ లేదు. మీరే పైపులు తెచ్చుకోండి అని చెప్తున్నారని వారు అన్నారు. ఒక వైపు విశ్వ నగరం అంటారు.. ఆ స్థాయిలో పన్నులు వసూలు చేస్తున్నారు, కానీ సదుపాయాలు మాత్రం కల్పించడం లేదు. మురుగు నీరు ట్రీట్మెంట్ చేసిన పాపానపోలేదు, మురుగునీరు రోడ్డు మీద పారుతున్నది. ఇప్పుడే ఇలా ఉంటే భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి ఏంటి ? వెంటనే మురికి కాలువలు, పైపులోని పూడికలు క్లియర్ చెయ్యాలి, లో తట్టు ప్రాంతాలు మునిగిపోకుండా చర్యలు తీసుకోవాలి, నీళ్లు నిలవకుండా ఏర్పాట్లు చేయాలనీ ఎండీకి వారు సూచించారు.మిషన్ భగీరథ కోసం 50 వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసిన తరువాత కూడా నగర వాసులు మంచి నీళ్ళ కోసం ఇబ్బంది పడుతున్నారు. 4, 5 రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయి. కొత్త కాలనీలు, అపార్ట్మెంట్ లకు కనెక్షన్ ఇవ్వడం లేదు. డబుల్ బెడ్ రూమ్ లకు అయితే అతిగతీ లేదు. ట్యాంకర్ కొనుక్కుంటూ కూలి చేసుకుంటే వచ్చిన డబ్బులు ఖర్చు పెట్టుకుంటున్నారు. ఇప్పటికిప్పుడు పరిష్కారం లేకపోయినా శివారు ప్రాంతానికి మంచినీటిని వెంటనే అందించాలని వారు కొరారు.

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ నగర శివారులో ఉండడం వల్ల మౌలిక వసతుల కొరత చాలా ఉందని, డివిజన్లోని చాలా కాలనీలో భూగర్భ డ్రైనేజీ, మంచినీటి పైప్ లైన్ సదుపాయం లేకపోవడం తో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. వీలైనంత త్వరగా వివిధ కాలనీలో భూగర్భ డ్రైనేజీ, మంచినీటి పైప్ లైన్ సదుపాయం ఏర్పాటు చేయాలని జల మండలి మేనేజింగ్ డైరెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. జలమండలి ఎండీతో సమావేశమైన ఎంపీ ఈటల రాజేందర్, కార్పొరేటర్లు. రెండు నెలల్లోగా శివారు ప్రాంతాల్లో మంచినీరు సరఫరా అందించక పోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మన్సూరాబాద్ కొప్పుల నర్సింహా రెడ్డి, నాగోల్ అరుణ సురేందర్ యాదవ్, కొత్తపేట పవన్, చంపాపేట్ వంగ మధుసూదన్ రెడ్డి, గడ్డి అన్నారం ప్రేమాశ్వర్ రెడ్డి, సరూర్ నగర్ ఆకుల శ్రీవాణి, బిన్‌రెడ్డి నగర్ మొద్దు లచ్చిరెడ్డి, చైతన్యపురి నర్సింహా గుప్త, మల్కాజ్గిరి శ్రవణ్, రామంతాపూర్ శ్రీవాణి, హబ్సిగూడ చేతన హరీష్, జీడిమెట్ల తార చంద్ర రెడ్డి, గాజులరామారం శేషగిరి, మూసాపేట్ - మహేందర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్వాలిఫయర్-2 రద్దయితే?

## ఏ జట్టు ఫైనల్‌కు చేరుతుంది?

ఐపీఎల్ 2025 క్వాలిఫయర్-2 మ్యాచ్ జూన్ 1న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య జరగనుంది. శుక్రవారం రాత్రి ముంబై ఇండియన్స్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టును 20 పరుగుల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్ ముల్లన్‌పూర్‌లో జరిగింది. ఇప్పుడు క్వాలిఫయర్-2లో గెలిచిన జట్టు ఫైనల్‌లో ఆర్సీబీని ఎదుర్కొంటుంది. అదే సమయంలో పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య జరిగే క్వాలిఫయర్-2 రద్దు చేయబడితే ఏ జట్టు ఫైనల్‌లో స్థానాన్ని దక్కించుకుంటుందనేది పెద్ద ప్రశ్న. ఐపీఎల్ 2025లో వర్షం కారణంగా చాలా మ్యాచ్‌లు రద్దు చేయబడ్డాయి. అటువంటి పరిస్థితిలో వర్షం లేదా ఏదైనా కారణం వల్ల క్వాలిఫయర్-2 రద్దు చేయబడితే ఏ జట్టుకు లాభం చేకూరుతుందనే ప్రశ్న ఇప్పుడు అభిమానుల మనస్సుల్లో తలెత్తుతోంది. క్వాలిఫయర్-2 మ్యాచ్ కోసం రిజర్వ్ డే ఉంది. అయితే రిజర్వ్ డే రోజున కూడా మ్యాచ్ రద్దు చేయబడితే.. పాయింట్ల పట్టికలో మంచి ర్యాంకింగ్‌లో ఉన్న జట్టు ఫైనల్‌లో చోటు దక్కించుకుంటుంది. అంటే మ్యాచ్ రద్దు చేయబడితే పంజాబ్ కింగ్స్ దాని నుంచి నేరుగా ప్రయోజనం పొందుతుంది. ఎందుకంటే లీగ్ మ్యాచ్‌లు ముగిసిన తర్వాత పంజాబ్ కింగ్స్ అత్యధికంగా 19 పాయింట్లతో టాప్-1లో నిలిచింది. అలా జరిగితే ఆ తర్వాత జూన్ 3న జరిగే ఐపీఎల్ 2025 ఫైనల్‌లో ఆర్సీబీతో తలపడుతుంది. అయితే క్వాలిఫయర్-1లో పంజాబ్ కింగ్స్ జట్టును ఓడించి ఆర్సీబీ ఫైనల్‌కు చేరుకుంది. అయితే క్వాలిఫయర్-2 మ్యాచ్ రద్దయ్యే అవకాశం లేదు. నివేదికల ప్రకారం క్వాలిఫయర్-2 మ్యాచ్‌కు వర్షం ముప్పేమీ లేదు. మ్యాచ్ మధ్యలో వర్షం కురిసినా మ్యాచ్ ఆపివేయబడి.. మళ్లీ అక్కడి నుంచే ప్రారంభించబడుతుంది. గుజరాత్ టైటాన్స్ జట్టుతో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 228 పరుగులు చేసింది. రోహిత్ శర్మ 81 పరుగులు, జానీ బెయిర్‌స్టో 22 బంతుల్లో 47 పరుగులు, సూర్యకుమార్ యాదవ్ 20 బంతుల్లో 33 పరుగులు, తిలక్ వర్మ 11 బంతుల్లో 25 పరుగులు, హార్దిక్ పాండ్యా 9 బంతుల్లో 22 పరుగులు చేశారు. తర్వాత లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 208 పరుగులు మాత్రమే చేసి 20 పరుగుల తేడాతో ఓడిపోయింది.





# బుమ్రా జట్టుకు అత్యంత విలువైన బౌలర్

- ప్రతీసారి పక్కా ఏదో ఒక అద్భుతం చేస్తాడు
- ముంబయి కెప్టెన్ పాండ్య కీలక వ్యాఖ్యల

2025 ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ క్వాలిఫయర్- 2కు దూసుకెళ్లింది. శుక్రవారం గుజరాత్ టైటాన్స్‌తో హోరాహోరీగా సాగిన ఈ హై స్కోరింగ్ మ్యాచ్‌లో ముంబయిదే పైచేయి అయ్యింది. ఈ మ్యాచ్‌లో ముంబయి 20 పరుగుల తేడాతో నెగ్గి, క్వాలిఫయర్ 2కు అర్హత సాధించింది. అయితే స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఈ విజయంలో కీలక పాత్ర పోషించాడు. చేజారిపోతున్న మ్యాచ్‌ను ముంబయివైపు తిప్పాడు. దీనిపై మ్యాచ్ అనంతరం కెప్టెన్ పాండ్య మాట్లాడాడు. బుమ్రా తమ జట్టుకు అత్యంత విలువైన బౌలర్ అని ప్రశంసించాడు. 228 పరుగులు చేసినప్పటికీ మ్యాచ్‌లో బుమ్రాను ఎలా ఉపయోగించుకోవాలి. ఎప్పుడెప్పుడు బౌలింగ్ చేయించాలని ఎలా ప్లాన్ చేశావంటూ పాండ్యను మ్యాచ్ తర్వాత హర్ష భోగ్లే అడిగాడు. 'బుమ్రాతో ఏయే ఓవర్ బౌలింగ్ చేయించాలని ఎలా డిసైడ్ అయ్యావ్'అని హార్దిక్‌ను భోగ్లే అడిగాడు. దానికి పాండ్య చిన్న చిరునవ్వుతో సింపుల్‌గా సమాధానం ఇచ్చాడు. అది చాలా సింపుల్. ఎప్పుడైతే మ్యాచ్ మా చేతుల్లోంచి చేజారిపోతుందని అనిపిస్తుందో, వెంటనే బుమ్రాను దింపుతా. అతడు మాకు అత్యంత విలువైన ఆటగాడు. ఆటలో పరిస్థితులు కఠినంగా మారుతున్నాయంటే చాలు, అతడికి బంతినిచ్చేస్తా. అలా ఇచ్చిన ప్రతీసారి బుమ్రా పక్కా ఏదో ఒక అద్భుతం చేస్తాడు' అని బుమ్రాను మెచ్చుకున్నాడు. అలాగే బుమ్రాను ముంబయిలో ఇళ్ల (ఖరీదైన ఆటగాడు అనే అర్థంలో) ధరలతో పోల్చాడు. అయితే భారీ లక్ష్య ఛేదనలో గుజరాత్ విజయం వైపునకు సాగిపోతున్న దశలో జస్ప్రీత్ బుమ్రా ముంబయికి బ్రేక్ ఇచ్చాడు. 13 ఓవర్లు పూర్తైయ్యే సరికి గుజరాత్ 148-2 తో పటిష్ఠ స్థితిలో నిలిచింది. అప్పటికి గుజరాత్ విజయానికి 42 బంతుల్లో 81 పరుగులు కావాలి. సాయి సుదర్శన్ (77), వాషింగ్టన్ సుందర్ (47) క్రీజులో ఉండడంతో ఈజీగా గెలుస్తుందనిపించింది. కానీ, ఆ తర్వాత 14వ ఓవర్ వేయడానికి బుమ్రాకు పాండ్య బంతినిచ్చాడు. ఆ ఓవర్‌లోనే మ్యాచ్ మలుపు తిరిగింది. నాలుగో బంతికి సూపర్ యార్కర్‌తో వాషింగ్టన్ సుందర్‌ను క్లీన్ బౌల్డ్ చేసి, ముంబయి శిబిరంలో జోష్ నింపాడు. అంతేకాకుండా ఆ ఓవర్‌లో కేవలం నాలుగు పరుగులే ఇచ్చి ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాడు. ఇక కీలకమైన 18వ ఓవర్‌లో 9 పరుగులు మాత్రమే ఇచ్చి గుజరాత్‌ను మరిన్ని కష్టాల్లోకి నెట్టాడు. ఓవరాల్‌గా బుమ్రా ఈ మ్యాచ్‌లో 4 ఓవర్లకు 6.8 ఎకనమీతో 27 పరుగులిచ్చి 1 వికెట్ పడగొట్టాడు.

# విరాట్ కోహ్లీ స్లెడ్జింగ్‌తో వివాదం

భారత క్రికెట్ చరిత్రలో స్టార్ బ్యాటర్‌గా పేరు సంపాదించిన విరాట్ కోహ్లీ మైదానంలో అతిశయమైన సంబరాలతో తరచూ వార్తల్లో నిలుస్తాడు. అయితే, ఆటలో అతని అసాధారణ ప్రతిభతో పాటు, కొన్నిసార్లు అతని ప్రవర్తన వివాదాలకు కారణమవుతోంది. తాజాగా ఐపీఎల్ 2025 తొలి క్వాలిఫయర్‌లో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ స్లెడ్జింగ్ వివాదానికి దారితీసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌ను 8 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించి, ఫైనల్‌కు దూసుకెళ్లింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శనతో ఆర్‌సీబీ ఐపీఎల్ ట్రోఫీకి ఒక అడుగు దగ్గరలో నిలిచింది.

అప్పుడు స్లిప్‌లో ఫీల్డింగ్ చేస్తున్న కోహ్లీ, ముషీర్‌ను ఉద్దేశించి 'యే తో పానీ పిలతా హై' అంటూ నీళ్లు అందించే వాడిలా వ్యాఖ్యానించాడు. హావభావాలతో నీళ్లు తాగే సైగలు చేస్తూ యువ ఆటగాడిని చులకన చేశాడు. ఈ ఘటన లైవ్‌లో రికార్డై, క్లిప్‌లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సీనియర్ క్రికెటర్‌గా, గొప్ప కెప్టెన్‌గా పేరు తెచ్చుకున్న కోహ్లీ ఇలాంటి ప్రవర్తన సరికాదని నెటిజన్లు విమర్శిస్తున్నారు. అతని ఓవరాక్షన్‌ను తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. కొందరు అభిమానులు ఈ ఓవరాక్షన్ వల్లే ఆర్‌సీబీ ఇప్పటివరకు ఐపీఎల్ ట్రోఫీ గెలవలేదని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ స్లెడ్జింగ్ వివాదం కోహ్లీ గొప్పతనానికి మచ్చ తెచ్చిందని, యువ ఆటగాళ్లను ప్రోత్సహించాల్సిన సీనియర్ ఇలాంటి చర్యలకు పాల్పడటం దారుణమని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# "ఐపీఎల్ కప్‌పై చర్చోపచర్చలు

ఐపీఎల్ ఫైనల్‌కు చాన్నాళ్ల తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చేరింది. ఎప్పుడూ లేని విధంగా ఈ జట్టు కప్పు గెలవాలా లేదా అన్నదానిపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. సోషల్ మీడియాలో భిన్నమైన మీమ్స్ వస్తున్నాయి. ఐపీఎల్ ప్రారంభమైన తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చాలా సార్లు బ్యాడ్ లక్ పరిస్థితిని ఎదుర్కొంది. బెంగళూరు మొదటి నుంచి ఫేవరేట్ టీమే కానీ లక్ కలసి రాలేదు. కోహ్లీ లాంటి వజ్రం ఆ టీములో ఉన్నా .. స్టార్ ఆటగాళ్లు ఉన్నా.. ఎప్పటికప్పుడు ఆశలు రేపడం.. తర్వాత ఓడిపోవడం కామన్ అయిపోయింది. చివరిగా 9 ఏళ్ల కిందట ఫైనల్ చేరారు. ఇప్పుడు మరోసారి అలాంటి అవకాశం ఉంది. క్వాలిఫయర్‌లో ఏకపక్షంగా గెలిచి ఫైనల్ చేరుకున్నారు. ఇంకొక్క అడుగు వేస్తే టైటిల్ అందుకుంటారు. అయితే హ్యూమనిటీ పేరుతో బెంగళూరును ట్రోల్ చేయడం మాత్రం నెటిజన్లు కొనసాగిస్తున్నారు. కాని ఐపీఎల్ లో ఆర్సీబీకి ఇప్పటి వరకూ ఎదురవుతున్న దురదృష్టాన్ని చూసి.. చాలా మంది భయపడుతున్నారు. ఆర్సీబీపై వ్యతిరేక ప్రచారాన్నీ ఖండిస్తున్నారు. అయితే విరాట్ కోహ్లీ ఫ్యాన్స్ మాత్రం ఈ సాలా కప్ నమదే అనే కన్నడ నినాదాన్ని మాత్రం గట్టిగానే వినిపిస్తున్నారు.



# "మీరు నమ్మగలరా? ఆర్సీబీ ఐపీఎల్ గెలిచింది

### మాజీ స్టార్ క్రికెటర్ డేల్ స్టెయిన్ జోస్యం

దక్షిణాఫ్రికా మాజీ ఫాస్ట్ బౌలర్ డేల్ స్టెయిన్ ఐపీఎల్ 2025 గురించి షాకింగ్ అంచనా వేశాడు. డేల్ స్టెయిన్ తన ఎక్స్ ఖాతాలో ఇలా రాసుకొచ్చాడు. "మీరు నమ్మగలరా? ఆర్సీబీ ఐపీఎల్ గెలిచింది" అని రాసుకొచ్చాడు. డేల్ స్టెయిన్ అంచనా తర్వాత ఆర్సీబీ అభిమానులు చాలా సంతోషంగా ఉన్నారు. ఎందుకంటే ఆర్సీబీ ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఐపీఎల్ టైటిల్ గెలవలేదు. అయితే కొంత మంది డేల్ స్టెయిన్ అంచనా తప్పు అంటూ కామెంట్లు చేశారు. వాస్తవానికి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ సీజన్‌లో గొప్ప పునరాగమనం చేసింది. లీగ్ దశను రెండో స్థానంలో ముగించింది. ఆర్సీబీ జట్టు 14 మ్యాచ్‌లలో 9 గెలిచి 9 ఏళ్ల తర్వాత టాప్-2లోకి ప్రవేశించింది. ఆర్సీబీ ఫైనల్‌కు చేరుకున్న తర్వాత దక్షిణాఫ్రికా మాజీ లెజెండ్ డేల్ స్టెయిన్ ఈ కీలక అంచనా వేశాడు. "మీరు నమ్మగలరా? ఆర్సీబీ ఐపీఎల్ గెలిచింది!" అని డేల్ స్టెయిన్ అంచనా వేయడంతో ఆర్సీబీ అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. క్వాలిఫయర్-1లో పంజాబ్ కింగ్స్ జట్టును ఓడించడం ద్వారా ఆర్సీబీ ఫైనల్‌కు చేరుకున్న సమయంలో డేల్ స్టెయిన్ నుంచి ఈ కీలక ప్రకటన వచ్చింది. ఆర్సీబీ అభిమానులు చాలా కాలంగా తమ జట్టు తొలి ఐపీఎల్ టైటిల్ కోసం ఎదురుచూస్తున్నారు. డేల్ స్టెయిన్ ఈ అంచనా వారి ఆశలను మరింత పెంచింది. డేల్ స్టెయిన్ ఈ అంచనా నిజమవుతుందా లేదా ఈ సారి కూడా ఆర్సీబీ తన తొలి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకుంటుందా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ విషయం ఫైనల్ మ్యాచ్ ద్వారా తెలియనుంది. ఇదిలా ఉండగా.. దీనికి ముందు డేల్ స్టెయిన్ చాలా అంచనాలు వేశాడనే సంగతి తెలిసిందే. చివరిసారి డేల్ స్టెయిన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ గురించి ఐపీఎల్‌లో 300 పరుగులు సాధిస్తుందని పేర్కొన్నాడు. కానీ అది తప్పు అని తేలింది. ఇప్పుడు ఆర్సీబీ అభిమానులు తమ జట్టు ఈ ఐపీఎల్ ట్రోఫీని ఎత్తే ఫైనల్ కోసం ఎదురుచూస్తున్నారు.

# రోహిత్ శర్మ దెబ్బకు రషీద్ ఖాతాలో చెత్త రికార్డ్

2025 ఐపీఎల్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్‌పై ముంబయి ఇండియన్స్ సూపర్ విక్టరీ కొట్టింది. ఈ విజయంతో ముంబయి క్వాలిఫయర్- 2కు దూసుకెళ్లింది. స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ (81 పరుగులు: 9×4, 4×6) ఈ మ్యాచ్‌లో సూపర్ ఇన్నింగ్స్‌తో రఫ్ఫాడించాడు. గుజరాత్ బౌలర్లను ఒక్కొక్కరిగా లక్ష్యంగా చేసుకొని బౌండరీలు బాదాడు. ఈ నేపథ్యంలో స్పిన్నర్ రషీద్ ఖాన్ ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చెత్త రికార్డ్ మూట గట్టుకున్నాడు. అదేంటంటేఈ మ్యాచ్‌లో రషీద్ ఖాన్ తన నాలుగు ఓవర్ల స్పెల్‌లో వికెట్ లేకుండా 7.80 ఎకనమీతో 31 పరుగులు ఇచ్చుకున్నాడు. ఇందులో 9, 15వ ఓవర్లలో రషీద్ బౌలింగ్‌లో రోహిత్ శర్మ రెండు చక్కటి సిక్స్‌లు బాదాడు. 9వ ఓవర్లో స్వీప్ షాట్‌తో బంతిని స్టాండ్స్?లోకి పంపిన రోహిత్, 15వ ఓవర్లో డీప్ మిడ్ వికెట్ మీదుగా సిక్సర్ బాదాడు. దీంతో ఈ మ్యాచ్‌లో రషీద్ రెండు సిక్స్‌లు సమర్పించుకున్నాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్‌లో సింగిల్ సీజన్‌లో అత్యధిత సిక్స్‌లు ఇచ్చిన బౌలర్‌గా రషీద్ చెత్త రికార్డ్ మూటగట్టుకున్నాడు. ఇదివరకు ఈ రికార్డ్ పేసర్ మహ్మద్ సిరాజ్‌పై ఉండేది. 2022 ఎడిషన్‌లో సిరాజ్ 31 సిక్స్‌లు ఇచ్చాడు. తాజా సీజన్‌లో రషీద్ 33 సిక్స్‌లతో సిరాజ్‌ను అధిగమించాడు. దీంతో ఐపీఎల్‌లో ఒక సీజన్‌లో అత్యధిక సిక్స్‌లు సమర్పించిన బౌలర్‌గా రషీద్ నిలిచాడు.

# సూర్యకుమార్ ఒంటి కాలుతో కూడా ఆడగలడు

### సూర్యకుమార్ గాయంపై కోచ్ జయవర్ధనే

ఐపీఎల్ 2025 ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై ముంబై ఇండియన్స్ ఉత్కంఠభరితంగా 20 పరుగుల తేడాతో విజయం సాధించిన నేపథ్యంలో, స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ గాయం గురించిన ఊహాగానాలు జోరుగా చక్కర్లు కొడుతున్నాయి. అయితే, ఈ విషయంపై ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేల జయవర్ధనే స్పష్టత ఇచ్చారు. మ్యాచ్ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, జయవర్ధనే సూర్యకుమార్ ఫిట్‌నెస్ విషయంలో అభిమానులకు భరోసానిచ్చారు. "ఇవి చిన్న గాయాలే, కొంచెం బ్యాండేజ్ వేస్తాము, కొంచెం విశ్రాంతి తీసుకుంటాము. కానీ ఈ అబ్బాయిలు ఒక కాలుతో కూడా ఆడగలిగే వారే" అంటూ ఆయన హాస్యంగా సమాధానమిచ్చారు. ఈ వ్యాఖ్యలు సూర్యకుమార్ గాయం విషయంలో ఎలాంటి తీవ్రమైన ఆందోళనలు అవసరం లేదన్న సంకేతాన్ని స్పష్టంగా ఇచ్చాయి.

# జాడలేని మృగరాజులు

## మూగజీవులపై మెరుపు దాడి



- భయాందోళనలో చౌడాపూర్ మండల ప్రజలు
- పులులను గుర్తించడంలో ఫారెస్ట్ అధికారులు విఫలం

**వికారాబాద్ జిల్లా బ్యూరో మే 31 (జనం సాక్షి) :** ఇదిగో పులి అదుగో పులి.. అంటూ జిల్లాలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఫారెస్ట్ అధికారుల పరుగులు మినహా. పులుల జాడ కనిపెట్టడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారు. ఫలితంగా మూగజీవుల బలి. అదును చూసి జిల్లాలోని వివిధ మండలాలలో పులి పంజా విసురుతుంది. పొలాల గట్ల దగ్గర ఉన్న పశువులపై మెరుపు దాడి చేసి ఆకలికి తీర్చుకుంటున్నాయి. కానీ వాటి అడుగుజాడలను గుర్తించడం మినహా పులుల ఆచూకీ తెలుసుకొని వాటిని పట్టుకున్న దాఖలాలు లేవు. అడపదడప జిల్లాలో పులులు హల్‌చల్ చేసి ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. పచ్చిక బయలల్లో చిన్నచితక అడవి జంతువులు సంచరించడం మినహా క్రూరమైన అడవి జంతువులు సంచరించిన దాఖలాలు లేవు. కానీ ఇటీవల వికారాబాద్ జిల్లాలో పులులు కలియ తిరుగుతూ హల్ చల్ చేస్తున్నాయి. రాత్రి వేళ పొలాల దగ్గర ఉన్న పశువులు మేకలపై దాడి చేసి చంపి ఆకలి తీర్చుకుంటున్నాయి. వికారాబాద్ పరిగి కుల్కచర్ల దోమ చౌడపూర్ ధరూర్ పెద్దేముల్ బషీరాబాద్ యాలాల మండలాలలోని దట్టమైన అటవీ ప్రాంతంలో పులులు సంచరిస్తున్నట్లు ప్రాథమికంగా అటవీ శాఖ అధికారులు ధ్రువీకరించారు. ఈ మండలాలలోని వివిధ గ్రామాల్లో రాత్రి వేళ పులులు సంచరించి మూగజీవులపై దాడి చేసి చంపి ఆకలి తీర్చుకుంటున్నాయి. పులి దాడి సంఘటన వెలుగులోకి రాగానే అటవీశాఖ అధికారులు హల్ చల్ చేస్తున్నారు. సంఘటన స్థలానికి వెళ్లి పంచనామ నిర్వహించి పులి అడుగుజాడలను గుర్తించి చుట్టుపక్కల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. వికారాబాద్ జిల్లాలో పులుల సంచరిస్తున్నట్లు స్పష్టమైన ఆధారాలు లభించిన వాటిని కనుగొనడంలో అటవీశాఖ పూర్తిగా విఫలమైంది. సంఘటన జరిగినప్పుడు బోన్ లను ఏర్పాటు చేసి కొన్ని రోజుల తర్వాత వాటిని తీసి వేస్తున్నారు. కానీ మూగ జీవులను చంపి తన్న పులులను ఇప్పటివరకు ఒక్క దానిని కూడా పట్టుకోలేదు. జిల్లాలో పులులు సంచరిస్తున్నట్లు స్పష్టమైన ఆధారాలున్న వాటిని బంధించి జూలోకి పంపాలని ఫారెస్ట్ అధికారులు యోచించడం లేదు. సంఘటన జరిగినప్పుడు మినహా మిగతా సమయంలో పులుల సంచారం పై అటవీశాఖ సీరియస్ గా పరిగణించడం లేదు. దీంతో పొలాల దగ్గర ఉన్న మూగజీవులు బలి అవుతున్నాయి. గత 15 రోజులుగా చౌడపూర్ మండలంలో పులుల సంచారం జరిగింది. రెండు గ్రామాల్లో పశువుల పై దాడి చేసి చంపి తినేశాడు. ఈ విషయమై గ్రామస్తులు బాధిత రైతులు అటవీ శాఖ అధికారులకు సమాచారాన్ని అందించిన ప్రయోజనం లేకపోయింది. వికారాబాద్ జిల్లాలో పెద్దగా రిజర్వ్ ఫారెస్ట్ లేదు. బషీరాబాద్ యాలాల పెద్దేముల్ దోమ కుల్కచర్ల వికారాబాద్ మండలాలలో కొంత మేరకు దట్టమైన ఫారెస్ట్ ఉంది. జిల్లాకు కర్ణాటక సరిహద్దులు ఆనుకొని ఉన్నాయి. కానీ చిన్న జిల్లాలోకి పెద్దగా ఫారెస్ట్ లేని ప్రాంతంలోకి పులులు ఎక్కడి నుంచి వస్తున్నాయి అనే విషయాన్ని ఫారెస్ట్ అధికారులు ఇప్పటివరకు గుర్తించలేక పోయారు. పులులు ఏ ప్రాంతం నుంచి వస్తున్నాయో గుర్తిస్తే ఆ ప్రాంతమంతా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే పులులు వికారాబాద్ జిల్లాలోని అడవిలోకి చొరబడే అవకాశాలు లేవు. చిన్న జిల్లా అయినా కొంతమేరకు అడవి ఉండి అధిక జనవాసాలు ఉన్న గ్రామాలు ఉన్నాయి. పులులు జనావాసాల మధ్య వస్తే ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. ఇప్పటికే పులల దాడికి మూగజీవులు బలి అయ్యాయి. ఫారెస్ట్ అభివృద్ధి కోసం ఇప్పటికే అటవీ శాఖ అటవీ ప్రాంతం చుట్టూ కందకాలు తవ్వి ఇనుపకంచెను వేసింది. పులులు తిరుగుతూ నేరుగా అడవిలోకి వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. వచ్చిన పులి తప్పించుకొని పోయే అవకాశాలు కూడా తక్కువగానే ఉన్నాయి. కానీ తరచు సంఘటనలు జరుగుతున్న ఫారెస్ట్ అధికారులు వాటిని నియంత్రించడంలో చర్యలు తీసుకోవడం లేదు. సంఘటన జరిగినప్పుడు తూతూ మంత్రంగా చర్యలు మినహా గట్టి నిర్ణయాలు తీసుకున్న దాఖలాలు లేవు. వానకాలం పదిహేను రోజులు ముందుగానే ప్రారంభమైంది. జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. పంట పొలాల తో పాటు అటవీ ప్రాంతమంతా పచ్చదనంతో నిండిపోతుంది. ఒకవేళ పులులు ఈ ప్రాంతంలోకి వస్తే వాటిని గుర్తించడం కష్టతరమవుతుంది. అందుకని ఫారెస్ట్ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని పులులు వచ్చే ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి బోన్లను బిగించి వాటిని బంధించే ప్రయత్నం చేయాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లాలో తరచు పులుల సంచారమున్న కారణంగా పశువుల కాపరులు ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. సంఘటన జరగగానే ఒంటరి గా పొలాలకు అడవిలోకి వెళ్లడానికి ప్రజలు పశువుల కాపరులు భయపడుతున్నారు. పొలాల్లో విత్తనాలు వేస్తే తప్పనిసరిగా ప్రజలు అడవి ప్రాంతం గుండా వెళ్ళవలసిస్తున్నందున అప్పటిలోగా పరిస్థితి అధికారులు చర్యలు తీసుకొని పులులను గుర్తించే ప్రయత్నం చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. పులులకు మరో మూగ జీవి బలికాకుండా అధికారులు చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

# వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను జయప్రదం చేయాలి

### బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ శైలజ పిలుపు

**బోడుప్పల్-జనంసాక్షి :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న వందరోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయాలని బోడుప్పల్ మున్సిపల్ కమీషనర్ శైలజ పిలుపునిచ్చారు. శనివారం ఆమె బోడుప్పల్లోని ఆర్ కన్వెన్షన్ హాలులో వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక బృందాలు. కాలనీ సంఘాల ప్రతినిధులతో వందరోజుల ప్రణాళికపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ శైలజ మాట్లాడుతూ.. ప్రభుత్వం సూచించిన వివరాల ప్రకారం జూన్ నెల 2 తేదీ నుంచి సెప్టెంబర్ నెల 10 తేదీ వరకు వందరోజుల కార్యాచరణ ప్రణాళికను అందరి సహకారంతో విజయవంతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో చెత్త నిర్వహణ. తాగునీటి సమస్య. ఆస్తిపన్ను సమస్యలు. డ్రైనేజీ. వనమహోత్సవాలు, వీధి దీపాలు, దోమల నివారణ వంటి సమస్యలపై వందరోజుల ప్రణాళికను రూపొందిస్తామన్నారు. డివిజన్ల వారీగా అందిన వివరాల ప్రకారం ప్రాధాన్యతాంశాలను బట్టి సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి తమవంతు కృషి చేస్తామని వెల్లడించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను తెలుసుకుని వాటిని పరిష్కరించడమే వందరోజులప్రణాళిక ముఖ్యధ్యేయమన్నారు. వందరోజుల కార్యాచరణ ప్రణాలిక కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు మున్సిపల్ పిబ్బంది. కాలనీ సంఘాల ప్రతినిధులు, స్వయం సహాయక బృందాలు తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. అన్నిశాఖల సిబ్బంది పరస్పరం సమన్వయం చేసుకుని ప్రభుత్వం అమలుచే యనున్న వందరోజుల ప్రణాళికకార్యక్రమాన్ని డివిజన్ల వారీగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమములో అసి స్టెంట్ మునిసిపల్ కమీషనర్ శ్యామసుందర్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవి. అసి స్టెంట్ ఇంజనీర్ రాకేష్, రెవెన్యూ ఆఫీసర్ వెంకటె శ్వర్లు, రెవిన్యూ ఇన్ స్పెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి. సంగీత సానిటరీ ఇన్ స్పెక్టర్ బి.నారాయణ రెడ్డి. అకౌంట్స్ ఆఫీసర్ లక్ష్మి, మెప్మా అధికారి భార్గవి. 28 వార్డుల వార్డ్ ఆఫీసర్లు, వార్డ్ సూపర్ వైజర్లలతో పాటు సుమారు 100 కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు, స్వయం సహాయక సభ్యులు. మునిసిపల్ అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.




# ఎంబీబిఎస్, బిఎఎంఎస్ మిళితం విపత్తుకు మార్గం

### తీవ్రంగా ఖండించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా

**కరీంనగర్ బ్యూరో, మే 31 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం ఎంబీబీఎస్, బీఎఎంఎస్‌ను కలిపి ఇంటిగ్రేటివ్ కోర్సును పాండిచ్చేరిలోని జిఐపిఎంఈఆర్‌లో ప్రారంభించే ప్రణాళికను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) కరీంనగర్ శాఖ తీవ్రంగా ఖండించింది. ఈ అశాస్త్రీయ నిర్ణయం వైద్య వ్యవస్థలను కలపడం ద్వారా విపత్తుకు దారితీస్తుందని ఐఎంఎ అధ్యక్షులు డా. ఎనమల్ల నరేష్, సెక్రటరీ డా. సిరిపురం నవీన్ కుమార్, కోశాధికారి డా. సిహెచ్. విజయకుమార్ హెచ్చరించారు.



భారతీయుల ఆయుర్దాయం 1947లో 32 సంవత్సరాల నుంచి 2025 నాటికి 70.8 సంవత్సరాలకు పెరగడానికి ఆధునిక వైద్యం, టీకాలు, యాంటీబయాటిక్స్, క్యాన్సర్ చికిత్సలో పురోగతి, డయాబెటిస్, హైపర్‌టెన్షన్, గుండె జబ్బుల నిర్వహణలో ఆధునిక ఔషధాలు కీలక పాత్ర పోషించాయని వారు తెలిపారు. చైనా సాంప్రదాయ వైద్యాన్ని ఆధునిక వైద్యంతో కలపడంలో విఫలమై, తమ సాంప్రదాయ వైద్యాన్ని నాశనం చేసుకున్న ఉదాహరణను ప్రస్తావిస్తూ, భారతదేశం ఇలాంటి తప్పిదం చేయరాదని హెచ్చరించారు.

భారతదేశంలో 779 వైద్య కళాశాలలు, సంవత్సరానికి 1,36,325 ఎంబీబీఎస్ వైద్యులతో వైద్య రంగంలో అగ్రస్థానంలో ఉందని, దక్షిణాది రాష్ట్రాల్లో డాక్టర్-జనాభా నిష్పత్తి 1:500 కంటే తక్కువగా ఉందని వారు వివరించారు. ఈ నేపథ్యంలో, వైద్య వ్యవస్థలను కలపడం ఆరోగ్య సంరక్షణను శతాబ్దం వెనక్కి నెట్టివేస్తుందని, ఆయుర్వేద వ్యవస్థకూ హాని కలిగిస్తుందని ఐఎంఎ ఆందోళన వ్యక్తం చేసింది.

రోగులకు తమ వైద్య వ్యవస్థను ఎంచుకునే హక్కును కల్పించాలని, మిక్సోపతి ఈ హక్కును హరిస్తుందని ఐఎంఎ పేర్కొంది. అన్ని వైద్య వ్యవస్థలు తమ స్వచ్ఛతను కాపాడుకోవాలని, నకిలీ వైద్యులను సృష్టించే ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఐఎంఎ కరీంనగర్ డిమాండ్ చేసింది. ప్రజలు, ఆయుర్వేద వైద్యులు ఈ విచక్షణారహిత నిర్ణయాన్ని ప్రతిఘటించాలని ఐఎంఎ విజ్ఞప్తి చేసింది.

# 15 టీఎంసీల నీరు హైదరాబాద్‌కు తరలిస్తాం

- అర్హులైన పేదలకు రెండు పడకల గదులు అందిస్తాం
- భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు
- 300 గజాలు విస్తీర్ణం గల ఇంటిలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి
- సీజనల్ వ్యాధుల ప్రజల అప్రమత్తంగా ఉండాలి
- జిల్లాలోని 169 బస్తీ దావఖానాల్లో అందుబాటులో మందులు
- సన్న బియ్యం పంపిణీతో సంతోషం వ్యక్తం చేస్తున్న పేదలు
- నూతన రేషన్ కార్డులకు సర్వే చేపట్టాం
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, మే 31 (జనంసాక్షి) : హైదరాబాద్ నగరవాసుల తాగునీటి సమస్య పరిష్కారం కోసం కృష్ణ గోదావరి నుండి 15 టిఎంసిల నీరు అందించినందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం జిహెచ్ఎంసి కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి సమీక్షా సమావేశం మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలపై చర్చించారు. రాజీ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, సివిల్ సప్లై, వైద్య ఆరోగ్యం, ఎలక్ట్రిసిటీ, విద్య తదితర అంశాలపై చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి కేటగిరీల వారీగా రుణాలు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ జిల్లాలో 41,726 మంది నిరుద్యోగ యువతకు రుణాలు అందించాలని లక్ష్యం కాగా 1,25, 595 మంది నిరుద్యోగ యువకులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో రాజీవ్ యువశక్తి పథకానికి రూ. 6230.52 కోట్లు కేటాయించిందని అన్నారు. హైదరాబాద్ మహానగరంలో జన సాంద్రత పెరుగుతున్న నేపథ్యంలో అన్ని నియోజక వర్గాల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు అలాగే నీటి నిల్వలు, ప్రజల అవసరాల మేరకు మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సన్న బియ్యం పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉగాది పండుగ రోజున సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని హైదరాబాద్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున ఏప్రిల్ మాసంలో అందించలేకపోయామని మే మాసం నుండి 653 రేషన్ షాపుల ద్వారా ప్రతి నెల 14500 మెట్రిక్ టన్నుల బియ్యం అందిస్తున్నామని అన్నారు. వర్షాకాలం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో మూడు నెలల కు గాను 42,619 మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని కేటాయించడం జరిగిందని అందులోనుండి ఇప్పటివరకు 8440 మెట్రిక్ టన్నుల బియ్యన్ని రేషన్ షాపులకు అందించడం జరిగిందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. రేషన్ కార్డుల సర్వే ప్రక్రియ చేపట్టామని త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులో అందిస్తామని తెలిపారు. నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని అన్నారు. హైదరాబాద్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు చొప్పున అందించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ స్థలాలు తక్కువగా ఉన్నందున ఇల్లు కట్టించేందుకు కొంత ఇబ్బంది ఉన్నప్పటికీ ప్రత్యేక ప్రణాళికతో అర్హులైన పేదలకు ఇండ్ల నిర్మాణాలు చేపట్టి అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇప్పటికే కట్టిన 62500 పైగా ఉన్న రెండు పడకల గదుల ఇండ్లను ప్రభుత్వంతో చర్చించి మిగిలిపోయిన ఇళ్లను ఈనెల 15 వరకు పేదలకు పంపిణీ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అదేవిధంగా స్థలాలు ఉన్న పేదలకు అత్యంత ప్రాధాన్యతతో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వటం జరుగుతుందని అన్నారు. జూన్ 12 వరకు స్కూల్ యూనిఫామ్ లతోపాటు పాఠ్యపుస్తకాలు, టెస్ట్ బుక్స్ అందించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. వర్షాకాలం నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాను వర్షపు నీటి ద్వారా భూగర్భ జలాలు పెంచే దిశగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని ఆ దిశలో భాగంగా ప్రతి 300 గజాల ఇంటి స్థలం ఉన్నవారు ఇంకుడు గుంతలు చేపట్టే విధంగా జిహెచ్ఎంసి అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో భాగంగా పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు శాసనమండలి సభ్యులు లేవనెత్తిన అనేక అంశాలపై అంశాల వారీగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరించనున్నట్లు మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. వర్షాకాలం సందర్భంగా మొక్కలు నాటే వన మహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టనున్నట్లు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, ఏఐఎంఐఎం శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, హెచ్ఎండిఏ కమిషనర్ అశోక్ రెడ్డి,హైడ్రా కమిషనర్ రంగనాథ్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అఖిల్ వివాహానికి రేవంత్‌కు నాగార్జున ఆహ్వానం

హైదరాబాద్, మే31 (జనంసాక్షి) : జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సినీ నటుడు నాగార్జున దంపతులు కలిశారు. తమ కుమారుడు అఖిల్ వివాహ వేడుకకు రావాలని ఆహ్వానాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ వారిని అభినందించారు. ఎన్ కన్వెన్షన్ కూల్చివేత తరవాత నటుడునాగార్జున సిఎం రేవంత్‌ను కలవడం ఇదే మొదటిసారి.

## ట్రంప్ వ్యాఖ్యలపై మోడీ స్పందించరా: జైరామ్

న్యూఢిల్లీ, మే31 (జనంసాక్షి) : పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్‌ల మధ్య తలెత్తిన ఉద్రిక్తతలను తానే తగ్గించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రకటించుకోవడంపై కాంగ్రెస్ పార్టీ అసహనం వ్యక్తం చేసింది. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలను తానే తగ్గించానని ట్రంప్ పదేపదే చెబుతున్నారు. గడిచిన 21 రోజుల్లో 11 సార్లు ఆ మాట చెప్పారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ చెప్పారు. రెండు అణ్వస్త్ర దేశాల మధ్య ఘర్షణలు తగ్గించడానికి తాము జోక్యం చేసుకున్నామని, వాణిజ్యాన్ని ఒక సాధనంగా వాడామని ట్రంప్ చెప్పుకుంటున్నారని తెలిపారు. చివరికి కోర్టులోనూ అదే వాదన చేశారని, అయినా ట్రంప్ వ్యాఖ్యలపై నరేంద్రమోడీ పూర్తిగా మౌనం వహిస్తున్నారని విమర్శించారు. ట్రంప్ వ్యాఖ్యలపై మోడీ ఎందుకు నోరుమెదపడం లేదని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.



## వేములవాడ గోశాలలో 8 కోడెలు మృత్యువాత

- కలెక్టర్‌కు అధికారుల వివరణ
- తగు రక్షణచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశం

హైదరాబాద్, మే 31 (జనంసాక్షి) : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలలోని కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడాతు అకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో 8 కోడెలు మృతి చెందాయని తెలిపారు. మిగతా ఏ కోడెలు మృతి చెందలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అనవసరపు అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. పశు వైద్యాధికారులు అంజిరెడ్డి, రాహుల్, అభిలాష్, సాహితి, దీప్తి ఆధ్వర్యంలో కోడెలకు నిరంతరం వైద్యం అందిస్తున్నామని తెలిపారు. కోడెల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. నిత్యం వాటికి అందించే దాణా, మేత విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. నిత్యం పచ్చి గడ్డి పెట్టాలని, గోశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. త్వరలో కోడెల పంపిణీకి తగు ఏర్పాట్లు- చేయాలని అధికారులకు సూచించారు. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బిజెపిలో ఎప్పటికీ బిఆర్ఎస్ కలవదు

- విలీనం వార్తలు అన్నీ అసత్య ప్రచారాలే
- మాజీ స్పీకర్ మధుసూదనాచారి వెల్లడి



హైదరాబాద్, మే 31 (జనంసాక్షి) : బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో కలవబోతుందని కొంతమంది వ్యక్తులు, కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో మధుసూదనాచారి మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ వ్యతిరేకంగా టీడీపీ ఆవిర్భావం జరిగింది. ప్రతికూల పరిస్థితుల్లో కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించారు. తెలంగాణ అంటే నక్సలైట్లు అన్న సందర్భంలో కేసీఆర్ పార్టీని పెట్టారు. కాంగ్రెస్, టీడీపీలకు ధీటుగా టీఆర్ఎస్ ఆవిర్భావం జరిగింది. ఇద్దరు బలమైన నాయకులు చంద్రబాబు, వైఎస్ఆర్‌ను కేసీఆర్ ఎదుర్కొన్నారు. తెలంగాణ సాధించి కేసీఆర్ సీఎం అయ్యి అభివృద్ధి చేశారు. బీఆర్ఎస్ పార్టీని బలహీనపర్చాలని కుట్ర పూరితంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణ ప్రయోజ నాలను కాపాడవని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ సీఎంగా లేనందుకు ప్రజలు బాధపడు తున్నారు. కేసీఆర్ పాలన చర్చకు వస్తే కాంగ్రెస్, బీజేపీల రాజకీయ పునాదులు కదులుతాయి. పరిపాలనలో కాంగ్రెస్, బీజేపీ ప్రజల మెప్పు పొందాలి. కేంద్రమంత్రుల భాష, వారి పాలన ప్రజలు అసహ్యించుకునే విధంగా ఉంది. కేసీఆర్ నాయకత్వం పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారు. జూన్ 2వ తేదీన తెలంగాణ భవన్‌లో ఆవిర్భావ వేడుకలు జరుగుతాయి. కేసీఆర్ ఆలోచనలు నాకు తెలుసు. తెలంగాణ ప్రయోజనాలకు ఎట్టి పరిస్థితుల్లో భంగం కలగదు. తెలంగాణ ప్రజలు ఉన్నంతవరకు బీఆర్ఎస్ ఉంటుంది. పార్టీలో ఏ నిర్ణయం అయినా కేసీఆర్ తీసుకుంటారన్నారు.

## కెసిఆర్ మోడల్ అభివృద్దే కావాలి

- కాంగ్రెస్ అభివృద్ధిని గమనించండి
- కాంగ్రెస్, బిజెపిల తీరుతో వెనకబాబు: వేముల



నిజామాబాద్, మే31 (జనంసాక్షి) : కెసిఆర్ నమూనాలోనే తెలంగాణ అభివృద్ధి వేగంగా సాగిందని మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం వంటివన్నీ అటకెక్కడంతో మళ్లీ పాత తెలంగాణ ముందుకు వచ్చిందని అన్నారు. తెలంగాణ అవతరణ ఉత్సవాలకు వెళుతున్న వేళ పథకాలను సమీక్షించి సాగాలని అన్నారు. నిజామాబాద్ లాంటి పట్టణంలో ఐటి సెంటర్‌తో పాటు, పరిశ్రమలకు అవకాశం ఏర్పడింది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లనే అని మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. భారీ పరిశ్రమలొచ్చి లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చాయని, పల్లె, పట్టణాలు ప్రగతి సాధించాయని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఏం సాధించిందనే వారికి అభివృద్ధితో సమాధానం చెబుతామని అన్నారు. తమను విమర్శిస్తున్న వారు తాముచేసిన అభివృద్ధిని కూడా ప్రస్తావించాలని అన్నారు. దండుగన్న వ్యవసాయం పండుగైందని నిరూపించామని వివరించారు. తెలంగాణలో ధాన్యం దిగుబడులు పెరగడానికి కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణమని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. తాము చేసిన అభివృద్ధిని కొనసాగిస్తే సమస్యలు రావని అననారు. బిజెపి పాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పథకం చూపాలన్నారు. సంపద పెంచడం, పేదలకు పంచడం కేసీఆర్‌కు మాత్రమే చేసి చూపారని అన్నారు. దేశాన్ని అధోగతి పాలు చేస్తున్న మోదీకి అభివృద్ధి గురించి ఏం తెలుసని అన్నారు. సొమ్ము రాష్ట్రాలది, సోకు మోదీది అన్నట్లుగా మారిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రైతులకు 24 గంటల ఉచిత కరెంటొచ్చిందని, ఇంటింటికీ నల్లాల ద్వారా మిషన్ భగీరథ నీళ్లొచ్చాయని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు బాగుపడ్డాయని, ఆ చెరువుల్లో చేపలు పెరుగుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగొచ్చిందని, గొర్రెల సంపదతో గొల్లకురుమల వాకిళ్లు కళకళలాడాయని వివరించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా పేదింటి ఆడపిల్లల పెండ్లిళ్లు జరిగాయని తెలిపారు. ఎంపీ అర్వింద్ జిల్లాకు పట్టిన చీడ అని, కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోకుండా విమర్శలు చేయడం పనిగా పెట్టుకున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చకు తాము సిద్ధమని అన్నారు.

## కాళేశ్వరంపై అబద్దాలు కట్టిపెట్టండి

- రంగనాయక సాగర్‌కు నీళ్లు ఎక్కడివి
- మంత్రి ఉత్తమ్ తదితరులపై హరీష్ రావు మండిపాటు



సిద్దిపేట, మే31 (జనంసాక్షి) : కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తమ్‌కి జ్ఞానం ఉందో లేదో తెలియదని విమర్శించారు. కాళేశ్వరంతో ఒక ఎకరం పారలేదని కాంగ్రెస్ నేతలు అంటున్నారని.. ఈ ప్రాజెక్ట్‌లో భాగమైన రంగనాయక సాగర్ నుంచి ఇక్కడ పొలాలకు నీళ్లు వచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. శనివారం సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలోని గంగమ్మ దేవాలయ అమ్మవారి వార్షికోత్సవంలో హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాజెక్ట్‌తో ఎలాంటి ఉపయోగం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని... మరి రాఘవాపూర్ చెరువులో నీళ్లు ఎక్కడివని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి అన్ని విషయాలు ప్రజలకు తెలుసునని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌తో ఉపయోగం లేదని అన్నోళ్లకి ఈ ఏడాది పండిన పంట తెలియదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం జలాలతో చెరువులు మత్తళ్లు పారుతున్నాయని తెలిపారు. గతంలో అన్నదాతలు ఒకరిని చూసి మరొకరు మిత్తికి పైసలు తెచ్చి పంటలు సాగు చేసేవారని చెప్పుకొచ్చారు. రేవంత్ ప్రభుత్వ తప్పిదాలతో రైతులు ఏడాదంతా ఇబ్బంది పడుతున్నారని హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ కాకతీయతో చెరువులు బాగు చేసుకుని, కాళేశ్వరం ప్రాజెక్టుతో అనుసంధానం చేసుకున్నాం. కాలమైనా, కాకపోయినా కాళేశ్వరం నీళ్లతో రెండు పంటలు పండించుకుంటున్నాం. కొంతమంది మూర్ఖులు హైదరాబాద్‌లో కూర్చుని ఏం తెలియకుండా మాట్లాడుతున్నారు. మాజీ సీఎం కేసీఆర్ బతుకుదెరువు చూపించారు. రేవంత్ ప్రభుత్వం బతుకుదెరువును ఆగం చేసింది. ఈ రోజు కేసీఆర్ లేని లోటు-ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే కాలంలో బీఆర్ఎస్ రావాలని, మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటు-న్నారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలకు ఏమైనా ప్రయోజనం ఉందా అని హరీష్‌రావు ప్రశ్నించారు.

## చార్‌ధామ్ యాత్రకు భారీగా భక్తుల రాక

- గత 30 రోజుల్లో 16 లక్షల మంది భక్తుల సందర్శన



డెహ్రాడూన్, మే31 (జనంసాక్షి) : ఉత్తరాఖండ్ ఛార్‌ధామ్ యాత్రకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. చార్‌ధామ్, దేశవ్యాప్తంగానే కాకుండా విదేశీ భక్తులు ఏటా ఎంతో ఆసక్తిగా తరలివస్తుంటారు. ఈ యాత్రను హిందువులు ఎంతో ముఖ్యమైనదిగా భావిస్తుంటారు. జీవితంలో ఒక్కసారైనా చార్‌ధామ్ యాత్ర చేయాలనుకుంటారు. ఈ సీజన్‌లో చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి గత 30 రోజుల్లో 16 లక్షల మంది భక్తులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఈ ఏడాది కేదార్‌నాథ్ యాత్రకు రద్దీ పెరిగింది. మే 2న ఆలయ తలుపులు తెరుచుకున్నప్పటి నుంచి ఇంతవరకూ 6.5 లక్షల మంది కేదార్‌నాథ్‌ను దర్శించారు. గంగోత్రి, యమునోత్రి ధామ్‌లు అక్షయ తృతీయ పవిత్రదినాన తెరుకుకోవడంతో చార్‌ధామ్ యాత్ర అధికారికంగా ఏప్రిల్ 30న ప్రారంభమైంది. కేదార్‌నాథ్ ధామ్ మే 2న, బద్రీనాథ్ ధామ్ మే 4న తెరుచుకున్నాయి. ఈ ఆలయాలు ప్రతి సంవత్సరం ఆరు నెలలే తెరిచి ఉంటాయి. శీతాకాలం అక్టోబర్-నవంబర్‌లో మూతపడి ఏప్రిల్, మేలో తెరుస్తుంటారు. హిందువులు అత్యంత పవిత్రమైన యాత్రల్లో ఒకటిగా చార్‌ధామ్ యాత్రను హిందువులు భావిస్తుంటారు. యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌ను చుట్టిరావడాన్ని చార్‌ధామ్ యాత్ర అంటారు. క్లాక్‌వైజ్‌లో యాత్ర సాగిస్తుంటారు. యమునోత్రితో మొదలై ఆ తర్వాత గంగోత్రి, కేదార్‌నాథ్ మీదుగా సాగుతూ బద్రీనాథ్‌తో యాత్ర ముగుస్తుంది. ఏప్రిల్-మే, అక్టోబర్-నవంబర్ మధ్య భక్తులు ఈ యాత్రలను చేపడుతుంటారు.

## ఆపరేషన్ సిందూర్‌పై కువ్యాఖ్యలు

- లా విద్యార్థి అరెస్ట్



పుణె, మే 31 (జనంసాక్షి) : పహల్గామ్ ఉగ్రదాడి తరవాత ఆర్మీ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలను భారత ఆర్మీ ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయారు. భారత ఆర్మీ చేపట్టిన ' ఆపరేషన్ సిందూర్'పై దేశ ప్రజలు ప్రశంసల వర్షం కురిపించారు. అయితే, కొంతమంది మాత్రం అనవసరంగా నోరు పారేసుకున్నారు. ఆపరేషన్ సిందూర్ గురించి తప్పుగా మాట్లాడారు. పుణెకు చెందిన శర్మిష్ట పనోలి అనే లా స్టూడెంట్ కూడా ఆపరేషన్ సిందూర్ గురించి తప్పుగా మాట్లాడింది. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో కొన్ని రోజుల క్రితం ఓ పోస్టు పెట్టింది. ఓ మతాన్ని టార్గెట్ చేస్తూ కామెంట్లు చేసింది. ఆ వీడియో కాస్తా వైరల్‌గా మారింది. దీంతో తీవ్ర దుమారం చెలరేగింది. నెటిజన్లు ఆమెపై ఫైర్ అయ్యారు. తాను తప్పు చేశానని గుర్తించిన శర్మిష్ట వీడియోను వెంటనే డిలీట్ చేసింది. తన ఎక్స్ ఖాతాలో ఓ క్షమాపణ పోస్టు పెట్టింది. ' నాకు ఎవర్నీ బాధ పెట్టాలన్న ఉద్దేశ్యం లేదని పేర్కొంది. అయితే ఈ వ్యాఖ్యలపై విమర్శల నేపథ్యంలో ఆమెను అరెస్ట్ చేశారు.

## ఏలూరు కలెక్టరేట్‌లో నలుగురికి కరోనా

- హోం ఐసోలేషన్‌కు ఉద్యోగులు

ఏలూరు, మే 31 (జనంసాక్షి) : దేశవ్యాప్తంగా మరోసారి కరోనా పంజా విప్పుతోంది.. తెలుగు రాష్ట్రాల్లోన్రూ వరుసగా కేసుల సంఖ్య పెరుగుతూ వచ్చింది.. ఏపీలో పలు జిల్లాల్లో కరోనా పాజిటివ్ కేసులు వెలుగు చూశాయి.. తాజాగా, ఏలూరు కలెక్టరేట్‌లో కరోనా మహమ్మారి కలకలం సృష్టించింది.. కలెక్టరేట్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక సిబ్బందిలో నలుగురికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది అందరికీ వైద్య బృందం కరోనా టెస్టులు నిర్వహిస్తున్నారు.. పాజిటివ్ వచ్చిన ఉద్యోగులు ప్రస్తుతం హోమ్ ఐసోలేషన్ లో ఉన్నారు. నాలుగురోజుల క్రితం శాంతినగర్ లో ఉండే ఇద్దరు వృద్ధులకు పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. వారిద్దరు గుంటూరు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు.. ఇప్పుడు మరో నాలుగు కేసులు వెలుగు చూసినట్టు- అయ్యింది.. కాగా, రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కోవిడ్ కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి.. అయితే, కరోనా మహమ్మారి బారిన పడకుండా.. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్య నిపుణులు..

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370